స్థాపితము 1926 రిజిస్టర్ నెం.ఎ.92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

నంపుటి 15 సంచిక 157 *** హైదరాబాద్ ఆదివారం 17-6-1962 *** 8 పేజీలు 10 నయా పైసలు

శాసనమండలికి శ్రీ హన్మంతరెడ్డి ఎన్నిక!

నిజామాబాద్, జూన్ 16

నిజామాబాద్ జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి ఎం.ఎల్.సి స్థానానికి నేడు ఇక్కడ పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మొత్తం 188 ఓట్లు పోల్ కాగా చౌట్‌పల్లి హన్మంతరెడ్డి (కాం) 182 వచ్చాయి. శ్రీ పతిరావు (ఇం) 15 వచ్చాయి నాల్గు ఓట్లు చెల్లలేదు.

ఆకర్షణీయమైన రూపమునకు... దీర్ఘకాల మన్నికకు...
పాటిల్ డ్రెసెస్
ఉన్నతమైన దుస్తులు, సరసమైన ధరలు
తయారు చేయువారు: పాటిల్ బ్రదర్స్, సుల్తాన్ బజార్, హైద్రాబాద్.
ఫోన్:- 4052

101708

21 గురు సభ్యులతో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ

నూతన కార్యదర్శులుగా జగన్నాథరావుచంద్రికి, కె. కె. షా నియామకం: ఎస్. కె. పాటిల్‌కు కోశాధికారి పదవి

న్యూఢిల్లీ, జూన్ 16

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నూతన కార్యదర్శులుగా శ్రీ కె.కె. షా, శ్రీ జగన్నాథరావు చంద్రికి నియమింపబడ్డారని; కోశాధికారిగా శ్రీ ఎస్. కె. పాటిల్ నియామకం జరిగిందని నేడిచట ఏ. ఐ. సి. సి. ఒక పత్రికా ప్రకటన చేసింది.

శ్రీయుతులు డి సంజీవయ్య (అధ్యక్షుడు), యు. ఎన్ ఢేబర్, ఎన్ సంజీవరెడ్డి, డా: బి. సి. రాయ్, మొరార్జీ దేశాయి, లాల్ బహదూర్ శాస్త్రి, జగజీవన్ రాం, ఎస్. కె. పాటిల్, హఫీజ్ మహమ్మద్ ఇబ్రాహీం, కె. కామరాజ్ నాడార్, మోహన్‌లాల్ సుఖాడియా, సి. కె. గోవిందన్ నాయర్, కె. కె. షా (కార్యదర్శి), జగన్నాథరావుచంద్రికి (కార్యదర్శి) వర్కింగ్‌కమిటీ శ్రుయులు.

వర్కింగ్ కమిటీ సభ్యత్వానికి శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ కె. బి. చవన్, డా: హరేకృష్ణ మెహతాబ్, సర్దార్ దర్బారా సింగ్, డా: రామ్ సుభాగ్ సింగ్, శ్రీ సాదిక్ అలి, శ్రీ జి. రాజగోపాలన్ ఎన్నుకోబడినవారు.

వర్కింగ్ కమిటీ సమావేశాలకు సదా యీ దిగువవారు హాజరవుతారు. శ్రీయుతులు జవహర్‌లాల్ నెహ్రూ, గుల్జారీలాల్ నందా, వి. కె. కృష్ణమీనన్, సి. సుబ్రహ్మణ్యం, సి. బి. గుప్త, విమల్ ప్రసాద్ ఛాలియా.

శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షతనయున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో రెండు మార్పులుచేసి సంజీవయ్య నూతన వర్కింగ్ కమిటీని ప్రకటించాడు. గత కమిటీలో ఖాళీయున్న స్థానాన్ని డా: బి. సి. రాయ్‌తో నూతన కమిటీలో భర్తీచేయుట జరిగింది.

శ్రీ పాటిల్ ఎల్. జి. రాజగోపాలన్ స్థానాల్లో కార్యదర్శులుగా నియమింపబడ్డ కె. కె. షా, జగన్నాథరావు చంద్రికి రాజ్యసభ, లోకసభ సభ్యులు. షా గుజరాత్ నుండి రాజ్యసభకు, జగన్నాథరావు మైసూరు నుండి లోకసభకు యెన్నుకోబడినవారు. పాటిల్ ఎల్. జి. రాజగోపాలన్ నూతనవర్కింగ్ కమిటీలో యెన్నికైన సభ్యులుగా నుంటారు.

మైసూరు ముఖ్యమంత్రి పదవి స్వీకరించనున్న శ్రీ నిజలింగప్పకు ప్రస్తుత బెంగాల్ మంత్రిణి కుమారి అభా మైతికి నూతన కమిటీలో స్థానంలేదు. అభా మైతి మాజీ కార్యదర్శిని.

పైవారితో 19 గురు సభ్యులను అన్నమాట. వామపేట్ చేయడం కొరకు యెన్నికలు జరుగువరకు 7 గురు యెన్నుకోబడిన సభ్యులు కమిటీలో యుంటారు.

పాకిస్తాన్‌కు ఇండియా తీవ్ర ఆక్షేపణ

మార్దాకు వస్తున్న శాంతికులపై కాల్పులు జరిపినందుకు

న్యూఢిల్లీ, జూన్ 16

తూర్పుపాకిస్తాన్‌లోని రాజ్ షాహి సరిహద్దులో సంథాల్ శాంతికులపై పాక్ సైనికులు కాల్పుల జరిపినందుకు పాకిస్తానుకు భారతప్రభుత్వం ఆక్షేపణను తెలిపింది.

జానన్ వెల్లు కార్యదర్శి వై. డి గుండేవియ ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషనర్ ఆగా హిలాలీని విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖకు పిలిపించి ఆక్షేపణ పత్రాన్ని అందించారు. హిలాలీ తమకు ఈ సంగతి సంబంధించి సమాచారం తెలియదని తన ప్రభుత్వంనుండి వివరాలు తెలుసుకుంటామని చెప్పారు.

నేడు లోకసభలోగూడా పశ్చిమ బెంగాల్ కాల్పుల సంఘటనపై తమ ఆందోళనను వ్యక్తంచేశారు.

తూర్పు పాకిస్తాన్‌కు పశ్చిమబెంగాల్ ఆక్షేపణ

కలకత్తా, జూన్ 16

పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా కు సమీపముగల రాజషాహి సరిహద్దు వద్ద పాక్ సైనికులు భారత దేశంలో ప్రవేశిస్తున్న శాంతికులపై కాల్పులు జరుపడంపట్ల పశ్చిమ బెంగాల్ ప్రభుత్వము తూర్పుపాకిస్తాన్‌కు తీవ్ర ఆక్షేపణను తెలిపింది. ఇకముందు ఇట్టి సంఘటనలు జరుగకుండా చూడాలని కోరింది. ఇప్పటివరకు ఆరువందల శాంతికులు మార్దాకు వచ్చారు.

బ్రిటిష్ గయానా ఆంతరంగిక వ్యవహారాలమంత్రి పదవీభ్రష్టత

జార్జిటౌన్, జూన్ 16

బ్రిటిష్ గయానా ఆంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ బాలరాం సింగ్ రాయ్‌ను కొలగించి ఆ స్థానానికి నిగ్రోజాతికి చెందిన బ్రాడీస్టియన్‌ను గవర్నర్ సర్ రాల్ఫ్ గ్రే నియమించాడు.

ఈమధ్య బ్రిటిష్‌గయానా ప్రధాని డా: చెడ్డీ జగన్ మరి బాలరాంసింగు రాయ్ విమర్శించాడు. అట్టివిమర్శను ఉపసంహరించుకోవాల్సిందిగా కోరగా ఆయన వినలేదు. అందువల్ల మంత్రిత్వము నుండి తొలగింపబడ్డాడు.

విత్తులు, యెరువులు చల్లుటకు కొత్తరకం గొర్రు

రాజమండ్రి, జూన్ 16

రాజమండ్రి కేంద్రీ పొగాకు పరిశోధన సంస్థ కీటక శాస్త్రవేత్త డా: డి. పి. పార్థే ఆయన భార్య కలిసి రెండు విధాలుగా ఉపయోగపడు ఒక గొర్రును రూపొందించారు. దీనిద్వారా విత్తులను యెరువును ఒక పర్యాయము పొలములో చల్లవచ్చు.

దీనిద్వారా లాగబడు యీ గొర్రు మూడు చాళ్లలో విత్తులను చల్లుతుంది. ఎరువును గూడ మూడు చాళ్ళలో వేస్తుంది. విత్తులను, యెరువును రెండు అంగుళాల లోతులో వేయవచ్చు. యెట్టి విత్తనాల చల్లుటకైనా యిది ఉపయోగపడుతుంది. ముఖ్యముగా మిశ్రమ విత్తనాలకు యిది ఉపయోగపడును. చాళ్ళ మధ్య దూరాన్ని గూడా అవసరమున్నట్లు మార్చవచ్చు. ఇనుముతో యీ నూతనరకం తయారుచేయుటకు రెండున్నర సంవత్సరాలు పట్టింది. దీని ఖర్చు అయింది. గొర్రును రామము లేవైనా నిరే గ్రామాలలో రైతులే చేసుకొనుటకు మిక్కిలి అనువుగా యీ గొర్రు రూపొందింపబడింది.

శ్రీ మీనన్ జెనీవా ప్రయాణం

నేడే న్యూయార్కు చేరుతారట

న్యూఢిల్లీ జూన్ 16

కాశ్మీరు పై భద్రతా మండలిలో జరుగు చర్చలో పాల్గొనేందుకు రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ గత రాత్రి జెనీవాకు బయలుదేరారు. జెనీవాలో ఆతర్వాత లండన్‌లో కొంత విశ్రాంతి తీసుకొని ఆయన ఆదివారం న్యూయార్కు చేరుతారు.

శ్రీ మీనన్ సమావేశంలో పాల్గొనే ప్రశ్నలకు జవాబిస్తూ కాశ్మీర్ విషయంలో భారత విధానమేమీ మారలేదని, పాకిస్తాన్ దురాక్రమణ ప్రాంతంనుండి తొలగిస్తేనే వస్తుందేమో తెలియదని చెప్పారు.

రాష్ట్రీయ అసెంబ్లీ దాపుల్లో ఊరేగింపుల నిషేధం

పోలీసు కమీషనర్ ప్రకటన

హైదరాబాదు, జూన్ 16

హైదరాబాదు పబ్లిక్ గార్డెన్సులోని రాష్ట్రీయ శాసనసభ భవనం ఆవరణకు చుట్టు పక్కల అరమైలు దూరంలో నీరుగాని ఆతకు మించిగాని గుమికూడరాదని ఊరేగింపులు జరుపరాదని ఆంక్షలు విధిస్తూ ఒక నగర పోలీసు కమీషనర్ నిషేధాజ్ఞలను జారీచేశారు. ఈ నిషేధాజ్ఞలు యీనెల 18 వ తేదీ ఉదయం 5 గంటల నుంచి 28 వ తేదీ అర్ధరాత్రి వరకు అమలులో వుంటాయి. ఈ ఆదేశాలు పోలీసు కమీషనర్ అనుమతి పొందిన (మత సమయిత) ఊరేగింపులకు పోలీసు పెండ్లి ఊరేగింపులకు అంతిమ యాత్రల ఊరేగింపులకు పోలీసు మిలటరీ సిబ్బంది ఉత్సవాలకు ప్రభుత్వ ఉత్సవాలకు వర్తించవు.

దక్షిణ రొడీషియాపై తీర్మానం

ఆఫ్రేషియా ప్రతినిధులమధ్య అంగీకారం

న్యూయార్కు, జూన్ 16

దక్షిణ రొడీషియాకు ఒక నూతన రాజ్యాంగ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఒక ముసాయిదా తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి సర్వసత్వ సమావేశంలో ప్రవేశపెట్టుటకు ఆఫ్రేషియా ప్రతినిధులు గతరాత్రి ఒక అంగీకారానికి వచ్చారు.

ఆ అంగీకార వివరాలు మాత్రం ప్రకటితం కాలేదు కాని నూతన రాజ్యాంగ చర్చలకు దక్షిణ రొడీషియాలోని అన్ని పార్టీలకు ప్రాతినిధ్యముండాలనునది తీర్మానములో ముఖ్యాంశమని తెలియుచున్నది.

రాష్ట్ర ప్రభుత్వ ప్రెస్ సిబ్బంది సంఘం

హైదరాబాదు, జూన్ 16

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ప్రెస్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గముద్వారా డాక్టర్ రాజబహద్దూర్ అధ్యక్షతన సమావేశము యీ నెల 18 వ తారీఖున 1962-63 కొరకు ఎన్నికలు జరుపడానికి ఈప్రాంతంనుండి పంపిన వ్యక్తులతో గూడిన ఒక "ఎన్నికల సంఘం" నియమించడమైనది. శ్రీ ఎస్. కె. వి. గుప్త, శ్రీ కె. వీరాస్వామి, శ్రీ మహమ్మద్ మహబూబ్ పై సంఘ ఎన్నికలు జూన్ 23 వ తేదీ సాయంత్రం 5-30 గం॥ లకు జరుగును. ఈ సమస్యను వర్కింగ్ కమిటీ ఏకగ్రీవముగా ఆమోదించినది.

ప్రజలకు ఇతోధికసౌకర్యాలకల్పనకై పన్నులు తప్పనిసరి

ఆరోగ్య బీమా స్కీమును అందరికి విస్తరింప చేయాలని ముఖ్యమంత్రి అభిప్రాయం

హైదరాబాదు, జూన్ 16

ప్రజల పరిస్థితుల అభివృద్ధిపరచే స్కీముల అమలుకు సంక్షేమ రాజ్యములో పన్నుల విధింపు తప్పనిసరి అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సంజీవరెడ్డి నేడు వివరించారు.

ఎర్రగడ్డలో 150 పడకల ఉద్యోగుల ఆరోగ్య బీమా ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తూ ముఖ్యమంత్రి పనివారలకు ఆరోగ్యబీమా స్కీము ఉండటము చాలా మంచిదని అన్నారు.

ఉద్యోగుల ఆరోగ్య బీమా కార్పొరేషన్ నిర్మించే ఆరు ఆస్పత్రులలో ఇది మొదటిది. మిగతా ఐదు ఆస్పత్రులు విశాఖపట్టణము (నూరు పడకలు), విజయవాడ (60 పడకలు) కర్నూల్ (50 పడకలు), వరంగల్ (50 పడకలు), ఆదోని (20 పడకలు) లలో నిర్మింపబడుతవి. హైదరాబాదు సికింద్రాబాదు నగరాలలో సేవ్ ఇన్సూరెన్సుస్కీము పరిధిలోగలవారు 25 వేల మంది ఉన్నారు.

ఇ.ఎస్.ఐ. కార్పొరేషను డైరెక్టర్ జనరల్ టి.ఎన్ రాజన్ ముఖ్యమంత్రిని ఆస్పత్రికి శంకుస్థాపన చేయవలసిందిగా ఆహ్వానించారు.

ఈ స్కీములయి మూడవ ప్రణాళికలో రు. 29 కోట్లు కేటాయింపబడినవి తమకు ఇంకనూ తెలియదని కార్మికులకు అట్టి సౌకర్యం లభించడము ఇతరులకు లేకపోవడము వీరి మధ్య శక్తి పల్లి కలుగుతున్న ప్రయోజనమని శ్రీ సంజీవరెడ్డి వివరించారు. అట్టి సౌకర్యాన్ని పాధారణ ప్రజలకు విస్తరింప చేయడము మంచిదన్నారు. ప్రజలకు ఎక్కువ సౌకర్యాలు కలిగించడమంటే ఎక్కువ పన్నులు తప్పనిసరి అని మూడవ ప్రణాళికలో అభివృద్ధి పథకాలకయి రు 5) కోట్లు కావాలని ఈ మొత్తాన్ని సాధించడానికయి ఆర్థిక వనరుల ప్రభుత్వము వెదకుతున్నదని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రభుత్వం ఎక్కువ సౌకర్యాలు కలిగిస్తున్నప్పుడు పన్నుల చెల్లించడానికి వెనుకాడరాదని కోరారు.

ప్రజలకు పన్నుచెల్లించే శక్తిపెరుగుతున్నదంటే వారి జీవన పరిస్థితులు అభివృద్ధిలో ఉన్నాయన్న మాట అని భారతదేశము గడచిన 15 సంవత్సరాలలో వివిధ రంగాలలో అభివృద్ధిని పొందుకుంటున్నదని వీరు వివరించారు.

రాష్ట్రములో వైద్య సౌకర్యాల పరిస్థితిని ప్రస్తావిస్తూ సాముదాయక ముగా, జాతీయ ఉన్నాయని అదిలాబాదు జిల్లాలో నడపబడు ఆస్పత్రులు తాలూకా స్థానములలోనయితే మంచిది లేదని ఉన్నచో శాసనీయ స్థితిలో ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు.

ఆరోగ్య మంత్రి శ్రీ శివరామప్రసాద్ తమ ఆధ్యక్ష ప్రసంగములో ఒక పరిశ్రమను స్థాపించాలన్న లేక పరిశ్రమను అభివృద్ధి స్థితిలో ఉంచాలన్న దాని కార్మికులు ఆరోగ్యముగా ఉండటము అవసరము అని చెప్పారు. ఇ.ఎస్.ఐ యొక్క ఈ స్కీము అభివృద్ధిపరచవలసి వున్నదని అన్నారు.

ఈ కార్యక్రమములో పాల్గొన్న కార్మిక మంత్రి శ్రీ వి. వి. గిరి మూర్తి కార్మికుల ఆరోగ్య పరిరక్షణ అవసరమని వీరు కుటుంబాలకు గూడ ఈ స్కీము విస్తరించవలసిన అవసరం సాహసమని అన్నారు. ఇ.ఎస్.ఐ. స్కీము విస్తరించడము కొరకు రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టరు కె.ఎస్. రావు పలికారు.

కాంగ్రెస్ అధ్యక్షునికి పౌర సన్మాన పత్రం

హైదరాబాద్ జూన్ 16

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవయ్యకు హైదరాబాద్ ముచ్చిపల్ కార్పొరేషన్ 17 వ తేదీ సాయంత్రం 5 గంటలకు జూబ్లీహాలులో పౌర సన్మాన పత్రాన్ని సమర్పిస్తుంది.

కెనడానుండి మహదేవ్ సింగ్ రాక

హైదరాబాద్, జూన్ 16

హిందీ పంజాబ్ సభానాయకుడు శ్రీ బి.ఎస్. మహదేవ్ సింగ్ నేడు ఉదయము కెనడానుండి యిచటికి తిరిగి వచ్చారు. డ్యూక్ ఆఫ్ ఎడింబరో రెండవ కామన్వెల్తు సమ్మేళనంలో ఆయన పాల్గొన్నాడు. మే 18 నుండి జూన్ 6 వరకు సమ్మేళనం జరిగింది.

నాగా ప్రాంతంలో ఫిజోపై ఆసక్తి

సన్నగిల్లిందని నాగాప్రాంత ముఖ్య పాలకుని వెల్లడి

న్యూఢిల్లీ జూన్ 16

నాగా ప్రాంత ముఖ్య పాలకుడు శ్రీ షిలువో మొన్న యిచటికి వచ్చి నిన్న ఉదయం ప్రధాని శ్రీ నెహ్రూతో ఒకగంటపాటు చర్చించాడు.

ఫిజో ప్రిటన్ పౌరసత్వం స్వీకరించినందున నాగాప్రాంతంలో అతన్ని గూర్చి చర్చించుట చాలావరకు తగ్గిపోయిందని, ప్రజలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని నెహ్రూకు ఆయన తెలియజేశాడట.

ఫిజో జాతీయతను కోల్పోయినందున నాగాప్రాంతాన్ని గూర్చి చర్చించుట హక్కు అతనికి లేదని. బ్రిటన్ పౌరుడు గనుక అచటే యెన్నికలలో పాల్గొని పార్లమెంటులో ప్రవేశించాలని షిలువో విలేఖరులతో అన్నాడు.

నాగులు యింకా హింసాత్మక చర్యలను మానవందున కొంత ఆందోళనగానే యుండని అట్టివారు 2000 మంది యుండవచ్చని. ఫిబ్రవరి నుండి మాత్రం కొంత ప్రశాంత వాతావరణముందని ఆయన తెలిపాడు.

నర్సుల శిక్షణకు స్వల్పవ్యవధి కోర్సు

న్యూఢిల్లీ, జూన్ 16

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అనుకున్న రీతిపూర్తిగా నెరవేర్చినట్లయితే 40 వేల మందినర్సులు అవసరముంటారని నేడు లోకసభలో ఆరోగ్య ఉపమంత్రి డా: డి.ఎస్. రాజు చెప్పారు.

దేశంలో నర్సుల కొరతను తీర్చుటకుస్వల్పవ్యవధిశిక్షణ కార్యక్రమంచుటకు ప్రభుత్వం ఒకపథకాన్ని ఉద్దేశించిందని మంత్రి ఒక సభ్యునకు చెప్పాడు.

రామకృష్ణ మఠాధిపతి మృతి

కలకత్తా, జూన్ 16

రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామీ విశుద్ధానంద్‌జీ మహారాజ్ నేడు ఉదయము స్థానిక నర్సింగ్ హోమ్‌లో మరణించారు. రెండురోజుల క్రితంవీరికి శస్త్రచికిత్స జరిగియుండెను. గత రెండు సంవత్సరాల నుండి స్వామీజీ అస్వస్థులుగానే యుండిరి. మరణకాలానికి వీరి వయస్సు 80 సంవత్సరాలు. అంత్యక్రియలు మధ్యాహ్నం బేలూరు మఠంలో జరుపబడినవి.

రామకృష్ణమఠము మరియు మిషనుకు గతమార్చి 6 వ తేదీన స్వామీజీ అధ్యక్షులయ్యారు. అంతకుముందు శ్రీ శంకరానంద్‌జీ మహారాజ్ యీ పదవిలో ఉండేవారు. శంకరానంద్‌జీ మహారాజ్ గత జనవరిలో మరణించారు. 1947 నుండి సంస్థకు ఉపాధ్యక్షులలో నొకడుగా విశుద్ధానంద్‌జీ పని చేశారు.

బొంబాయి బస్సునిబ్బందికి ప్రయాణీకులకు ఘర్షణ

12 గురికి గాయాలు, రెండుబస్సులకు నష్టం

బొంబాయి, జూన్ 16

నిన్న మధ్యాహ్నం సెంట్రల్ బొంబాయిలో బస్సుసిబ్బందికి, ఉద్రేకపూరితజన సమూహానికి జరిగిన మర్షణఘటన గా ముగిసింది. 12 గురు గాయపడ్డారు. ఈ సందర్భంగా పోలీసు 75 గురిని అరెస్టుచేసింది. ఒక ప్రయాణీకుడు నలుగురు కండక్టర్‌కు వివాదమేర్పడి కండక్టరు కొట్టబడ్డాడని, యిదిచూచి డ్రయివరు త్వరితగతిని బస్సును నిలిపడపోకు తీసుకు వెళ్ళాడని, అక్కడ కొందరు కండక్టర్లు తమ సహచరుని సహాయానికి రాగా ప్రయాణీకులకు గూడ కొందరు దారితప్పిపోయే వారు సహాయమొచ్చారని, సమీపహోటల్ నుండి బస్సుపోవైపోసోడాబుడ్డు రాళ్లు రువ్వడం మొదలుపెట్టారని తత్ఫలితముగా 12గురు గాయపడ్డారని పోలీసు తెలిపింది.

యువరాజత్రయ ఒడంబడికకు నేషనల్ అసెంబ్లీ ఆమోదం

వియంటియేన్, జూన్ 16

లావోస్‌లో మిశ్రమప్రభుత్వాన్ని యేర్పాటుచేయుటకు యువరాజత్రయం కుదుర్చుకున్న ఒడంబడికను లావోస్ నేషనల్ అసెంబ్లీ నిన్న ఆమోదించింది.

తజిక్ డాక్టర్లలో సగం మంది మహిళలు

దుషాంబే జూన్ 13

ఒకప్పుడు వెనుకబడిన ప్రజలుపెట్టుబడి దారీవిధానం గడపనందానేహాయ్యి వాద వ్యవస్థలు రావడానికి సంబంధించిన విషయాలను చర్చిస్తున్న అఖిలయూనియన్ శాస్త్రీయ సభలో ప్రసంగిస్తూ తజిక్ శాస్త్రజ్ఞులు లేబోరేటరీలు, తజికిస్తాన్‌లోని డాక్టర్లలో సగంమంది మహిళలున్నారని చెప్పేరు.

సోవియటు ప్రభుత్వం మొట్ట మొదట చేసిన కార్యాలు. సోవియట్ పూర్వప్రాంతాల స్త్రీలను సాంఘిక పీడనమునుండి విముక్తిచేసి పురుషులతో సమానహక్కులిచ్చాయి.

తజికిస్తాన్‌లో విద్యారంగములో 7000 మంది ఉపాధ్యాయినులు పని చేస్తున్నారు. 100 మందికిపైగా మహిళలు సోవియట్ దేశ పార్లమెంటుకూ రిపబ్లిక్ శాసన సభకూ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

యుద్ధనిధికి పౌర సన్మాన పత్రం

హైదరాబాద్ జూన్ 16

కాంగ్రెస్ అధ్యక్షులకు పౌర సన్మాన పత్రం

హైదరాబాద్ జూన్ 16

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవయ్యకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 17 వ తేదీ సాయంత్రం 5 గంటలకు జూబ్లీహాలులో పౌర సన్మాన పత్రాన్ని సమర్పిస్తుంది.

కెనడానుండిమహదేవ్ సింగ్ రాక

హైదరాబాద్, జూన్ 16

హిందీ పంజాబ్ సభానాయకుడు శ్రీ బి.ఎస్. మహదేవ్ సింగ్ నేడుఉదయము కెనడానుండి యిచటికి తిరిగి వచ్చారు. డ్యూక్ ఆఫ్ ఎడింబరో రెండవ కామన్వెల్తు సమ్మేళనంలో ఆయన పాల్గొన్నాడు. మే 18 నుండి జూన్ 6 వరకు సమ్మేళనం జరిగింది.

విదర్భలో ఒక రోజు బస్సులు బంద్

నాగపూర్, జూన్ 16

మహారాష్ట్ర రాష్ట్రంలోని విదర్భ ప్రాంతపు 8 జిల్లాలలో పనిచేసే 250 స్టేట్ ట్రాన్స్‌పోర్టు సర్వీస్ బస్సులు గత మధ్య రాత్రి నుండి నేడు పనిచేయలేదు. ఈ సర్వీస్ పని వారలు తమ కోర్కెల సాధనకై ఒక రోజుచిహ్నపూర్వక సమ్మెనుజరిపారు

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీస్

డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్. (1) 1-4-1962 నుండి 31-3-1963 మరియు (2) 1-4-1962 నుండి 31-3-1964 వార్షిక సెక్షనల్ కంట్రాక్టులకొరకు 3-7-1962 సా॥ 18-0 గం॥ అయినట్లు సీల్డు టెండర్లు కోరుచున్నారు.

(ఎ) ప్రతిది రు: 50,000/- వరకు రిపేర్లు, మెయింటెనెన్స్ మరియు నూతన పనులు.

(బి) దిగువ తోనులకు ఒకేరకాయం మంజూరైన రు. 500/- మించకుండా వుండే ఖరీదుగల రిపేరు పనులకు కొద్దిమొత్తములలో వస్తువుల సప్లయి.

క్రమ సంఖ్య	జోనల్ ప్రాంతం	ఒకటిన్నర సంవత్సరమునకు నమూనా బిల్లు	రిపేరు పైన	సంవత్సరమునకు యిచ్చేటట్లయిన బిల్లు	రిపేరు పైన
	వెస్టరన్ జోన్				
(1)	సికింద్రాబాద్ నుండి వాడి (సికింద్రాబాద్, హైద్రాబాద్ మధ్య భవనములు మరియు వాడి మినహా)	రు. 1,00,000	రు. 2,500	రు. 15,000	రు 400
(2)	సికింద్రాబాద్ నుండి దోర్నాచలం (సికింద్రాబాద్-కాచిగూడమధ్య భవనముల మినహా)	1,25,000	3,200	15,000	400

ఇతర వివరములు, టెండరు ఫారములను ప్రతిదానికి రు. 2/- (రెండు రూపాయలు) చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్, వెస్టరన్ డివిజన్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ నుండి 2-7-1962 మధ్యాహ్నం 18-0 గంటలలోపు పొందవచ్చును.

22-6-62 న గొప్ప విడుదల

కావ్యమైన సంగీతం, సాంఘిక నృత్యములుగల చిత్రం

వినోద్ ఫిల్మ్స్

నాగ్ దేవత

వాగ్వరం విని ఆనందించండి

దర్శకత్వం: శాంతిలాల్ సంగీతం: ఎస్. ఎస్. త్రిపాఠి

తా: అంజలీదేవి, మహిపాల్, శశికళ, బి. ఎమ్ వ్యాస్, నిరంజనశర్మ, లీలావిట్నీస్.

నారంగ్ (పూర్తి ఏర్‌కండిషన్డ్) హైదరాబాద్

—ఉమా ఫిల్మ్స్ విడుదల.

సెంట్రల్ రైల్వే

సికింద్రాబాద్ కాజీపేట (వి. జి.) ప్యాచ్ డబ్లింగ్

టెండర్ నోటీస్

చీఫ్ ఇంజనీయర్ (కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే, బొంబాయి వారు దిగువ నుదాహరించిన పనికి 10-7-1962 సా॥ 15-00 గం॥ వరకు ప్రత్యేక సీలు టెండర్లు కోరుచున్నారు.

క్రమ సంఖ్య	పనియొక్క వివరం	అంచనా పరిమాణం బారోపిట్ — కటింగ్		టెండర్ ఫీజు	టెండర్ ఫారం
	ఏర్పాటుకు ప్రవ్యకం పని				
(1)	మౌలాలి (124/1 మైళ్ళు) నుండి ఘట్‌కేశ్వర్‌కు 138/3.	16 లక్షల ఘనపు అడుగులు	18.54 లక్షల ఘనపు అడుగులు	రు. 5 8.0/-	రు. 2/-
(2)	ఘట్‌కేశ్వర్ (138/3) నుండి వీనగర్‌కు 14 1/5 మైళ్ళు	6.5 లక్షల ఘ. అ.	18 6 లక్షల ఘ. అ.	6.500/-	2/-
(3)	భువనగిరి (146/10) నుండి వంగపల్లి వరకు 158/19 మైళ్ళు	16 లక్షల ఘ. అ.	17 4 లక్షల ఘ. అ.	7,000/-	2/-
(4)	వంగపల్లి (158/19) నుండి పెంబర్తి 168/12 మైళ్ళు వరకు.	80 లక్షల ఘ. అ.	15.4 లక్షల ఘ. అ.	6,000/-	2/-
(5)	పెండ్యాల (198/18) నుండి కాజీపేట 2 0/18 మైళ్ళు వరకు	5 59 లక్షల ఘ. అ.	6 4 లక్షల ఘ. అ.	2 500/-	2/-

టెండర్లు 10-7-62 సా॥ 15-15 గం॥ తెరువబడును. టెండరు ఫారములు 9-7-62 సా॥ 16-00 గం॥ లోపు మనియార్డరు పంపుచు చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే మ్యూ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ బిల్డింగ్, దాదాభాయ్ నౌరోజీరోడ్ బొంబాయి-1 కార్యాలయము నుండి పొందవచ్చును.

నిలుకడలేని మనస్సు వెర్రితనము

★ దుస్తులలోను, అభ్యాసములలోను విపరీతత్వము.
★ శూన్యవీక్షణములు.
★ విచారము & మనోవ్యాకులత.
★ మతిమరపు.
★ అస్పష్టమైన వివేకము.
★ శాంతి, మతిమరుపులు.

వెర్రితనము యొక్క లక్షణములు, వీటి నన్నిటిని అంకురావస్థలోనే అణచండి.

సంప్రదించండి:

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి వి

NAVARATNA KALPA
Pharmacy,
Jullundur City (India)

అలహాబాద్ బ్యాంక్ లిమిటెడ్

స్థాపితం: 1865

భారత్ బ్యాంకుకు అనుబంధించబడినది.

రిజిస్టర్డు కార్యాలయము
14, ఇండియా ఎక్స్ఛేంజి ప్లేస్
కలకత్తా-1.

అధికారము పొందిన మూలధనము
రు. 1,00,00,000
చందా మూలధనము
రు. 60,00,000
చెల్లించబడిన మూలధనము
రు. 45,50,000
రిజర్వుఫండ్-
రు. 1,08,00,000

హైదరాబాద్ ఆఫీసు:-
జవహర్ లాల్ నెహ్రూరోడ్.

విదేశీ వ్యాపారములు నిర్వహించబడును.

ఎం. జె. మ్యాక్‌లారెన్
జనరల్ మేనేజర్.

SABA

నేడు
ఉ॥ 10-30 గం॥
ప్రత్యేక ఆటలు:
బలే రాముడు
(తెలుగు)
కా॥ వాగేశ్వరరావు, సావిత్రి
లేలంగి మొ॥
సుభాష్ టాకీస్
ముషీరాబాద్

నేడే చూడండి:
రాష్ట్రకమల్ కళామందిర్ వారి
శ్రీ
(టెక్నికలర్)
కా॥ శాంతారామ్, సంధ్య,
రాజశ్రీవందన, భగవాన్.
జియా టాకీస్
మల్లేపల్లి.
ఆటలు: 8-30, 6-30, 9-30 గం॥
(Bahar)

నేడు 2-30, 6-00, 9-30 గంటలకు చూడండి.
జవహా పిక్చర్స్ వారి:
పరివర్తన
(తెలుగు)
కా॥ వాగేశ్వరరావు,
యన్. టి. రామారావు,
సావిత్రి, రమణారెడ్డి,
బాలసరస్వతి.
సాగర్
హైదరాబాద్
[Bahar]

శుభకృత్ సం॥ జ్యేష్ఠ శు॥ చతుర్దశి
ఉ 8-16 జ్యేష్ఠ రా 2-6
ఉ వ 7-8 మొ॥ 9-18 వరకు
(శాలివాహన శకము: 27-8-1884)
17-6-1962 ఆదివారము

శుభకృత్ సం॥ జ్యేష్ఠ శు॥ పూర్ణిమ
ఉ 7 62 మూల రా 1-46
ఉ వ 9-59 మొ॥ 11.24 వరకు
రా వ 12-11 మొ॥ 1-46 వరకు
(శాలివాహన శకము: 28-8-1884
18-6-1962 సోమవారము

"చంపఁగఁ జూచియు లోభము
పెంపునఁ గ్రోధమునఁ గామ పీడను మది
శంకింపక దుష్టులు గీడొనరింపఁగఁ
జూడమె కలంక రేఁగు నహింసన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్. నెం. 35280

17 జూన్ 1962
ఆది వారము

కుష్ఠు వ్యాధి చికిత్సా కేంద్రము

హైదరాబాద్ పురపాలక సంఘము అధ్వర్యమున జంటనగరాలలోని వీధులలో తిరిగే కుష్ఠువ్యాధి పీడితులైన భిక్షుకుల రోగనివారణకు, ఉపశమనానికి లాలాపేటలోని కుష్ఠు చికిత్సా గృహములో వసతి కల్పించుటకు నిర్ణయము జరుగుట సంతోషకరమైన సంగతి. ఈ నిర్ణయము సవ్యముగా అమలు జరిగినచో యిక రాజధాని నగర వీధులలో కుష్ఠురోగపు బిచ్చగాళ్ళు కనుపించరని ఆశించవచ్చును. నగర ప్రజల ఆరోగ్యము దృష్ట్యా కుష్ఠురోగపు బిచ్చగాళ్ళను వీధుల నుండి తొలగించవలయుననే ఉద్దేశ్యముతోనే పురపాలక సంఘము యిట్టి నిర్ణయమును చేసినది. లాలాపేటలోని యీ చికిత్సాగృహమును పురపాలక సంఘము నిర్వహించి నప్పటికిని సగము ఖర్చును రాష్ట్ర ప్రభుత్వము భరించగలదని తెలియుచున్నది. ఇప్పటి అంచనాల ప్రకారము యీ కుష్ఠు చికిత్సా గృహము నిర్వహణకొరకు సంవత్సరానికి లక్ష రూపాయల వ్యయము కాగలదు. కుష్ఠు వ్యాధి తీవ్రతను, ప్రాబల్యాన్ని, ప్రమాదాన్ని గుర్తించినచో యీవ్యాధిని అరికట్టుటకు, కనీసము కుష్ఠురోగులైన భిక్షుకులకు వసతి కల్పించుటకైనను లక్షరూపాయలు సరిపోవని యిది చాలా చిన్నమొత్తమని చెప్పవలసియుండును.

లాలాపేటలోని చికిత్సా గృహములో మూడు నూర్ల రోగులకు మాత్రమే వసతి కల్పించుటకు వీలగును. మూడు నూర్ల పడకలు యేమూలకు సరిపోగలవు? ఒక్కసారి హైదరాబాద్ నగర వీధులలో నికృష్టంగా సంచరించే లెక్కలేని కుష్ఠురోగపుబిచ్చగాళ్ళ హృదయ విదారకపు దృశ్యాలను తిలకించినచో పరిస్థితి యెంత దుర్భరముగా నున్నదో స్పష్టము కాగలదు. ఇదివరకు రెండు మూడుసార్లు మేము రాజధాని నగరంలోని కుష్ఠురోగపు భిక్షుకుల సమస్యను గురించి వివరంగా వ్రాయడము జరిగినది. రాష్ట్రప్రభుత్వము, హైదరాబాద్ పురపాలక సంఘముల దృష్టిలోనికి యీ తీవ్రమైన పరిస్థితిని తీసుకొని వచ్చుటకు మేము ప్రయత్నించి యుంటిమి. నగరంలోని ప్రతివీధిలో, ప్రతి రోడ్డుమీద, సినిమాల దగ్గర, హోటళ్ళవద్ద, దుకాణాల యెదుట, పబ్లిక్ స్థలం ప్రతివొక దగ్గర యీ కుష్ఠురోగపు బిచ్చగాళ్ళు మనకు కనుపించగలరు. వారి బాధను చూసి మనము జాలిపడినా వారి ఆరోగ్యం దృష్ట్యా యీరోగులు యీ విధంగా వీధులలో తిరుగుతూ పొట్టపోసుకొనుటకు ప్రయత్నించుట యెంతో బాధాకరమైన నది. ఈరోగిష్ఠి భిక్షుకులకు చికిత్సాసౌకర్యాలు కల్పించి వసతి యేర్పరచడము ప్రభుత్వము విధి. లేకపోయినచో మన శ్రేయోరాజ్య లక్ష్యమే, అవహేళన పాలుకాగలదు.

ఆలస్యంగానైనను పురపాలక సంఘము రాష్ట్రప్రభుత్వ సహకారముతో కుష్ఠు వ్యాధి భిక్షుకులకు చికిత్సాగృహమును యేర్పాటుచేయుట అభినందనీయము. అయితే యీసమస్యా పరిష్కారానికి యిది ప్రారంభము మాత్రమే. ఈ చికిత్సా గృహములో వసతి సౌకర్యమును అభివృద్ధి చేసియైనను లేక కొత్త చికిత్సాగృహాలను యేర్పాటు చేసియైనను నగరములోని వీధులనుండి కుష్ఠు రోగపు భిక్షుకులను పూర్తిగా తొలగించుటకు కృషి జరుగవలెను. లేనిచో యీ వ్యాధి ఉద్ధృతముగా వ్యాపించుటతో పాటు రాజధానీనగరము వీధుల అనారోగ్య దృశ్యాలతో కళావిహీనము కాగలవు. పరిస్థితి చేయి జారిపోకముందే నగరపాలక సంఘము, రాష్ట్ర ప్రభుత్వము తగిన చర్యలను గైకొనగలవని విశ్వసించుచున్నాము

.....

పంచాయతీ అధ్యక్షుల తొలగింపు

హైదరాబాదు, జూన్ 16

శ్రీ శాకుళంజిల్లా. ఇచ్ఛాపురము తాలూకాలోని కానిటి పంచాయతీ అధ్యక్షులు శ్రీ కొండాలం దశరథ రామమూర్తిని 1962 జూన్ 21వ తేదీ నుంచి ఆ పదవినుండి తొలగించాలని కానిపాడ పంచాయతీ రాజ్యడిప్యూటి కమీషనరు ఆదేశించారు తప్పనిసరిగా ఏలిజిల్లా పోలవరం తాలూకాలోని పరిపుడి పంచాయితీ సభ్యులు శ్రీ బి కె దుర్గారావును 1962 జూన్ 21వ తేదీనుండి సభ్యత్వంనుంచి తొలగించాలని కూడా ఆయన ఆదేశించారు.

విశాఖపట్నంజిల్లా, విజయనగరము తాలూకాలోని గజపతి నగరం పంచాయతీఅధ్యక్షులు శ్రీ యస్ వి గజపతి రాజును 1962 జూన్ 21వ తేదీనుంచి అధ్యక్ష పదవినుండి తొలగించాలని కానిపాడ పంచాయతీ రాజ్యడిప్యూటి కమీషనరు ఆదేశించారు.

విశాఖపట్నం జిల్లా, తోడవరము తాలూకాలోని అంకుపాలెం పంచాయతీ అధ్యక్షులు శ్రీ వాగులపల్లి అప్పలనాయుడ్ని, 1962 జూన్ 21వ తేదీనుంచి పదవినుండి తొలగించాలని కూడా ఆయన ఆదేశించారు-

—....

తూర్పుపాకిస్తాన్‌కు 14 కోట్ల మిగులు బడ్జెటు

ఢక్కా, జూన్ 16

1962-63 సంవత్సరానికి 14 కోట్ల మిగులు బడ్జెట్‌ను నిన్న యిచట ప్రాంతీయ శాసనసభలో తూర్పు పాకిస్థాన్ ఆర్థికమంత్రి శ్రీ హాఫీజ్ హుసేన్ ప్రవేశపెట్టారు.

నూతన రాజ్యాంగంక్రింద మొదట ప్రవేశపెట్టబడిన బడ్జెట్ ఇదే. బడ్జెట్ అంచనాల ప్రకారం 1962-63 ఆదాయము రు. 64.97 కోట్లు ఖర్చు రు. 50.58 కోట్లుపుంది. కంపెనీలు, సంఘాలు సంస్థలు వ్యవసాయదాయపన్నులపై చెల్లించు సూపర్ టాక్స్ 26 శాతంనుండి 2 శాతానికి పెంచుట జరిగింది. ఇందువల్ల రు. 16 కోట్ల ఆదనపు ఆదాయం లభిస్తుంది. ఇంతకన్నా యితర పన్నులేవీ అదనముగా విధించలేదు.

ఎగువ సభకు 13 మంది పోటీ

హైదరాబాద్, జూన్ 16

రాష్ట్ర అసెంబ్లీ నుంచి ఎగువ సభకు పోటీచేయుటకు నామినేషన్ దాఖల్ చేసిన శ్రీ అబ్బాయి నాయుడు తన నామినేషన్‌ను నిన్న ఉపసంహరించుకొన్నారు.

ఈ ఉపసంహరణతో అసెంబ్లీ నుంచి కౌన్సిల్‌లోని 10 స్థానాలకు పోటీ చేయు అభ్యర్థుల సంఖ్య 18. ఈ అభ్యర్థుల పేర్లు యివి: రాష్ట్ర శాంతిగ్రామ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, రాష్ట్ర పశుసంవర్ధక శాఖమంత్రి శ్రీ మల్లిపూడి పల్నంరాజు శ్రీ కె. మధాకర్, శ్రీ బెడికూర్మన్న, శ్రీ కె వెంకటశెట్టి, శ్రీ పి. వెంకట నారాయణ, శ్రీ అబూ యూసుఫ్, శ్రీ జాళోజి నారాయణరావు, శ్రీ యం.వి. గౌతం, శ్రీ పాగా పుల్లారెడ్డి, శ్రీ నీలం రామచంద్రయ్య, శ్రీ డి. గోవిందరాజులు, శ్రీ మాల్కొండారెడ్డి; ఈ 18 మందిలో శ్రీయుతులు గొట్టిపాటి బ్రహ్మయ్య, అబూ యూసుఫ్, బెడి కూర్మన్న, పి. వెంకట నారాయణ ప్రభృతులు యిప్పుడు శాసనమండలి సభ్యులుగా వున్నారు.

ఈ యెన్నికలు యీనెల 25 న జరుగుతాయి.

రావుల్ సలాన్‌కు మరణశిక్ష

నూతన అభియోగాల విచారణ ఫలితంగా విధింపబడవచ్చునట

పారిస్, జూన్ 16

జన్మశిక్ష విధింపబడ్డ ఓ. ఏ ఎస్ నాయకుడు మాజీ జనరల్ రావుల్ సలాన్ నూతన అభియోగాలపై విచారింపబడిన తర్వాత మరణశిక్షకు గురికాగలడని న్యాయమంత్రిత్వం గత రాత్రి యిచట వెల్లడించింది.

ఉన్నత సైనిక న్యాయస్థానం పరిశీలించిన అంశాల తర్వాత జరిగిన సంఘటనలపై విచారణజరిగితే మరణశిక్ష విధించాల్సివస్తుందని మంత్రిత్వం ప్రకటించింది.

.....

సంవత్సరానికి ఒక అణువిద్యుచ్ఛక్తి కేంద్రం

1970 తర్వాత బ్రిటన్‌కు అవసరం కావచ్చునట

లండన్, జూన్ 16

1970 తరువాత బ్రిటన్‌కు అవసరమయ్యే విద్యుచ్ఛక్తి అంతా సప్లయ్ చెయ్యాలంటే సంవత్సరానికి ఒకటి చొప్పున కొత్త అణు విద్యుచ్ఛక్తి కేంద్రాలను నెలకొల్పడం అవసరమని బ్రిటన్ అణుశక్తి సంస్థ అధ్యక్షుడు సర్ రాగర్ మాక్స్ అన్నారు

లండన్‌లోని అణుశక్తి సంఘం సమావేశంలో సర్ రాగర్ ఇట్లా చెప్పారు: ఏటేటా 18,00,000 టన్నుల బొగ్గుతో తయారయ్యేవిద్యుచ్ఛక్తి అవసరమవుతుంది బ్రిటన్‌కు. అంటే బొగ్గు పరిశ్రమలో తయారు చెయ్యాలనుకొంటున్న బొగ్గు అంతా కావలసి వస్తుంది భారీఎత్తున నూనెను దిగుమతి చేసుకోవాలి: లేదా కొత్త అణువిద్యుచ్ఛక్తి కేంద్రాలను నెలకొల్పుకోవాలి. 1970 నాటికి యీ అఖరు పద్ధతే లాభకరంగా ఉంటుంది"

గోవా లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయంలో 2 బాంబులు

ఒక అల్మైరానుండి పోలీసు వశపరచుకున్నదట

పాంజిమ్, జూన్ 16

ఒక అల్మైరాలో దాచబడిన రెండు బాంబులను గోవా లెఫ్టినెంటు గవర్నర్ ప్రధాన కార్యాలయమున్న భవనంనుండి గత సాయంత్రం పోలీసు వశపరచుకున్నదని అధికార రీత్యా ప్రకటించబడింది.

పోర్చుగీసులు సైనికచర్య సందర్భముగా దాచిన పెక్కు బాంబులు యీ భవనం నుండి వెలికి తీయబడినవి అప్పటిలో దృష్టికితగలని పైరెండు బాంబులు అలాగేయుండిపోయినవని భావించబడుతున్నది.

....—

త్వరలో ఢేబర్ అమెరికా ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 16

నిరస్త్రీకరణ సమ్మేళనంలో పాల్గొనుటకు శ్రీ యు.ఎన్ ఢేబర్ ఎ.పి. త్వరలో యిచటనుండి అమెరికాకు బయలుదేరనున్నారు, సమ్మేళనంలో గాంధీ శాంతి సంస్థాధ్యక్షుడుగా ఆయన పాల్గొంటారు.

—...

రు. 500 నగల అపహరణ

హైదరాబాదు, జూన్ 16

నిన్న బేగంబజారులో ఒక నగల కొట్టువద్ద జేరంచేస్తూ ఒక వ్యక్తి సైకిలును బయట ఉంచగా దానికి అగిలించిన ప్లాస్టిక్ సంచిని ఎవరో అపహరించారు. దానిలో రు. 500 విలువగల నగలు ఉన్నాయని తెలుస్తున్నది.

సిద్దిపేట కుష్ఠురోగ నివారణ కేంద్రం చేసిన కృషి

సిద్దిపేట, జూన్ 16

సిద్దిపేటలోని కుష్ఠురోగ నివారణ సహాయతా కేంద్రములో యిన్‌చార్జి వైద్యాధికారిగావున్న డా॥ వి. కృష్ణయ్య, మెడికో సోషల్ వర్కర్ శ్రీ ఫకీర్ హుసేన్ ఫరూకీ యిక్కడ జరుగుతున్న కుష్ఠురోగనివారణకార్యక్రమానికి ఆధ్వర్యం వహిస్తున్నారు. సాంఘిక సేవకులు శ్రీయుతులు హనుమాన్ సింగు, అన్వర్ షరీఫ్ అంటువ్యాధిగా పరిణమించిన కుష్ఠురోగ నివారణకయి యెక్కువ శ్రద్ధాసక్తులతో కృషిచేస్తున్నారు.

నర్సాపూర్‌లో కార్ కోపరేటివ్ స్కీం

ఈ విధంగా నిర్వహించబడ్డ కార్యక్రమంలో 80 వేల మందికి కుష్ఠు సోకకుండా జాగ్రత్తా చర్యలు తీసుకోబడినవి. గజ్వేల్ తాలూకాలోని పామల్ పర్తి, అందోలు తాలూకాలోని శంకరంపేట, నారాయణ ఖేడ్ గ్రామాలు కుష్ఠువ్యాధికినిలయాలై వున్నవి. అయినప్పటికీ కేంద్ర అధికారులు శాయశక్తుల యీ వ్యాధిని అదుపులోకి తేవడానికి తగుచర్యలు తీసుకొంటున్నారు.

నర్సాపూర్‌లో కార్ కోపరేటివ్ స్కీంకు అమెరికా రాయబారి ప్రొఫెసర్ జాన్ బేకర్ ఈ నెల 14న ప్రారంభోత్సవం చేశారు- జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ గోపాల కృష్ణరావు యిటీవల జరిపిన ఒక పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో కార్ ప్రోగ్రాం వివరించుటకయి యీనెల 7, 8 తేదీలలో సంగారెడ్డిలో స్కూళ్ళ డిప్యూటీ యిన్సుపెక్టర్లు విస్తరణాధికారుల సమావేశాన్ని తాము జరిపినట్లు తెలియజేశారు.

ఈ సమావేశంలో ఫీల్డు జర్నలిస్టు శ్రీ ప్రసాద్‌రావు ప్రసంగించారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమము అమలువల్ల 6-11 యేండ్ల మధ్యవయస్సుగల బాల బాలికలకు ప్రయోజనం చేకూర కలదని మెదక్ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ గోపాలకృష్ణరావు వివరించారు- జిల్లాలోని ప్రతి సమితి బ్లాకుకు చెందిన గ్రామాలలో నివసించే 75 మంది పిల్లలకు ఈ కార్యక్రమం ద్వారా పాలు విడిబడుల్ అయిల్ సరఫరా చేయబడతాయని ఆయన చెప్పారు.

క్రీనీడలు నెరిగిన

వేతనాల బిల్లులో పదిశాతం తగ్గింపు?

*

ప్రతివార్తలో ఏదో ఒక విశేషం, పొగిడాస్యం ఉంటుంది. ఈరోజుల్లో వగిడిది వార్తే. ఐతే యిందులో కొన్ని మరీ ఆకర్షకంగానో, అందోళన కరంగానో. ఉన్న రహస్యాన్ని బట్టబయలు చేసేవిగానో ఉంటాయి ఈమధ్య మహారాష్ట్ర శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయమందు ముఖ్యమంత్రి శ్రీ చ్యవన్ నుండి బహుచక్కని సమాచారాన్ని లాగారు సభ్యులు. అదేమంటే పూర్వ సంయుక్త బొంబాయి రాష్ట్రంలో ఉన్న మంత్రులసంఖ్య కన్నా ఒక్కమహారాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రుల సంఖ్యే అధికంగా ఉన్నదట. సంయుక్త బొంబాయి రాష్ట్రంనుండి చీలగొట్టబడ్డ గుజరాత్‌లోని మంత్రుల సంఖ్యను కలుపుకుంటే ఈ మంత్రుల సంఖ్య పలల్ కాకపోయినా దబుల్ ఉంటుందనడంలో సందేహం లేదు.

అదేవిధంగా సంయుక్త బొంబాయి రాష్ట్ర మంత్రివర్గం ఖర్చును తీసుకుంటే అది ఇప్పటి మహారాష్ట్ర మంత్రివర్గంపై జరిగేవ్యయంకన్నా రు. 8.5 లక్షలు తక్కువగా ఉన్నదట పూర్వ బొంబాయి మంత్రివర్గంపై జరిగేవ్యయంకన్నా ఒక్క మహారాష్ట్ర మంత్రివర్గం ఖర్చు రు. 8 లక్షలకన్నా అధికంగా ఉన్నప్పుడు గుజరాత్ రాష్ట్రాన్ని కలిపితే ఇంకా అధికంగా ఉంటుంది. ఈవిధంగా మన దేశంలోని అన్ని రాష్ట్రాల మంత్రివర్గాలు కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులవేతనాలు పర్యటన ఇతర వ్యయముల లెక్కవేస్తే కొన్ని కోట్ల రూపాయలలో ఉంటుంది. కనీసం ఒక పంచవర్ష ప్రణాళికకయినా సరిపోతుంది. ఈ మంత్రివర్గాలపై ఖర్చు ఒక ఏటికన్నా ఒక ఏడు మన అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థలోనిఇతర వ్యయములకు వలెనే పెరిగిపోతున్నది. మరి ఈ మూడవ జనరల్ ఎన్నికల తర్వాత మంత్రులు డిప్యూటిమంత్రులు స్టేట్ మంత్రులు పార్లమెంటరీ సెక్రెటరీల సంఖ్య బహుజన కుటుంబాలలా పెరిగిందనడం సమంజసం అతిశయోక్తి కాబోదు.

ఒకవైపు మంత్రివర్గ కుటుంబాలు ఈ విధంగా పెరిగితే వారిబాంధవులగు సెక్రెటేరియట్ మరియు ప్రభుత్వ శాఖలలోని గజిటెడ్ ఉద్యోగుల సంఖ్యగూడా పెరిగింది. అసిస్టెంట్ డిప్యూటీ, జాయింట్, సబ్ జాయింట్, సబ్‌డిప్యూటీజాయింట్ సెక్రెటరీలనే హోదాలు సృష్టింపబడుతున్నవి. మరిఒకవైపు జిల్లా పరిషత్తులు, సమితులు, గ్రామపంచాయత్‌లు మున్సిపల్ బాడీలు లాంటి పెక్కు సంస్థలు సృష్టింపబడినవి. ఇన్ని రకాలుగా ప్రజాస్వామ్యం విస్తరిస్తుండటంతోవ్యయం పెరిగి వివిధ పన్నుల రూపములో ఆకారాన్నంతా ప్రజాసామాన్యం భరింపవలసివచ్చి స్వాతంత్ర్యము ఫలితాలను అధిక పన్నులు అధిక ధరలు అధిక నిరుద్యోగంరూపంలో అనుభవించవలసి వస్తున్నది. సంక్షేమంగగనకు సుడుమవుతున్నది.

పరిపాలనా యంత్రాంగం పైజరిగే వ్యయంతో పాటు ప్రజాస్వామిక సంస్థలపై వ్యయం పెరుగుటమేకాక ఈరెంటి ద్వంద్వపరిపాలనలో రెడ్ టేపిజం సప్తస్వరాలతో కొనసాగుతున్నది రాజకీయ సాగరమథనంలో రుసవ్వలు, పైరవీలు, సిఫారిస్‌లు పెరిగిపోయి ప్రజలు నలిగిపోతున్నారు. అప్పుడప్పుడు ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించాలని సమర్థతను పెంచాలనివేదికలు ఎన్నో కమిటీలు తొలగించేశల్లా ఎన్ జి ఓలను చప్పాసిలవే ఉరుముఉరిమి మంగలంమీద పడ్డట్టు మరికొందరు చిన్న జీతగాళ్ళతగ్గించడంచూస్తే కాకుల్ని కొట్టి గద్దలకు వేస్తున్న తందంగా ఉన్నది

ఈమధ్య మనరాష్ట్రపు వివిధ శాఖాధిపతుల కోఆర్డినేషన్ సమావేశంలో పరిపాలనా యంత్రాంగపు వేతనాల బిల్లులో పదిశాతం వ్యయము తగ్గించాలని ప్రతిపాదింపబడి అనిర్ణయాన్ని అమలు జరుపడానికి పద్ధతులు అన్వేషింపబడుతున్నాయట. వేతనాల బిల్లులో తగ్గింపంటేమరో మాటలో కొందరు ఉద్యోగుల రిక్రూటింపబడుతున్నమాట. 1956లో ఏర్పరచబడిన ఎకానమీ కమిటీవల్ల కొందరు ఉద్యోగులు రిక్రూటింపచేయబడినారు. ఇప్పుడు మరికొందరు చేయబడుతారేమో! నని కనీసము పెంపరరీ స్టాఫ్ అయినా తయారవడటం సహజం. వేతనాలబిల్లు తగ్గింపు కన్నా పరిపాలనా వ్యవస్థపైజరిగే ఇతర అనవసరపు వ్యయాన్ని (పర్నీచర్‌లు, విందులు, టూర్లు) తగ్గిస్తే కాస్తుందని నా అభిప్రాయం. లేక కొందరు గజిటెడ్ ఉద్యోగుల తగ్గించివేస్తే పరిపాలనా భారం చాలా తగ్గుతుంది.

గజిటెడ్ ఉద్యోగులు మంత్రులు వెల్లివసగులవంటివారు. ఈవైట్ ఎలిఫెంట్లపై వేతనాల రూపములోటి. ఎ. రూపంలో కనీసం ఒకొక్కరిపై కొన్ని వేల రూపాయలఖర్చు నెలకు జరుగుతుంది. ఉదాహరణకు ఒక గజిటెడ్ ఉద్యోగి లేక మంత్రి వేతనం రు. 15 వందలు నెలవ ఉంటుందని లెక్కవేస్తే ఒక్కరిని తొలగిస్తే నూరురూపాయల వేతనం గల ఒక పదిహేను మంది ఎన్. జి. ఓ ల ప్రతిపాదించవచ్చు. పదిహేను మంది కొద్దిజీతగాళ్ళంచే పదిహేను కుటుంబాలు కనీసం వంద మంది మనుష్యులు బ్రతుకుతారన్నమాట: పంచవర్ష ప్రణాళికల అమలుకు వివిధ అభివృద్ధి పథకాల ఆచరణకు నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి కావలసింది. ఉన్న ఉద్యోగులగ్గింపు కాదు పదిమంది మంత్రులను వంద మంది గజిటెడ్ ఆఫీసర్‌లను తగ్గించి వేయడమే ఉత్తమమయిన పద్ధతి. కాని అధికారపు గద్దెపైకూర్చొని రంగస్థలంలో చూచేవారికి ఈ నగ్న సత్యాలు కాన్పిస్తాయా? అని నా సందేహం.

[సిహెచ్]

హైదరాబాద్ కో-ఆపరేటివ్ ఎపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ హైదరాబాద్

(స్థాపితం: 1915)

(ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతమునకు ఎపెక్స్ బ్యాంక్)

ఫోన్ నెం. 4610

శ్రీ కె. అచ్యుతరెడ్డి బి. ఎ. ఎల్ ఎల్. బి. అధ్యక్షుడు
శ్రీ బి. నరసింహారెడ్డి ఉపాధ్యక్షుడు

చెల్లించిన మూలధనం	రు.	66.48 లక్షలు
రిజర్వుఫండ్ & ఇతర రిజర్వులు	,,	14.29 లక్షలు
అమలులోవున్న నిల్వ ధనం	,,	60.00 లక్షలు

సేవింగ్స్ & స్పెషల్ సేవింగ్స్ డిపాజిట్ అకౌంట్స్ సంవత్సరానికి 8% వడ్డీ కలిగియున్నవి.

పైకం తీసుకొనుటకు అత్యధిక సౌకర్యములు గలవు.

స్పెషల్ సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ల విషయంలో చెక్కు ద్వారా డబ్బు తీసుకోవచ్చును.

4½% నుండి 5½% రేట్ల శ్రేణిలో
ఒక సంవత్సరం నుండి 5 సంవత్సరముల కాలమునకు
ఫిక్స్‌డ్ డిపాజిట్లు అంగీకరించబడును. వడ్డీ అర్ధ సంవత్సరమునకు చెల్లించబడును

సంవత్సరమునకంటే తక్కువ కాలమునకు
టరమ్ డిపాజిట్లు సరసమైన రేట్లకు అంగీకరించబడును.

బ్యాంక్ యొక్క ప్రియయిక్ బ్యాంక్ సర్టిఫికెట్లు
4½% చక్రవడ్డీ కలిగియున్నవి.

సరసమైన ధరలకు సేఫ్ కస్టడీ లాకర్లు లభించును.

అన్ని విధములైన బ్యాంక్ వ్యాపారములు నిర్వహించబడును.

తదితర వివరములకు బ్యాంకుతో సంప్రదించండి లేక వ్రాయండి.

కె. సుందరరామయ్య, బి. ఎ. సి. ఎ. ఐ. ఐ. బి.
మేనేజింగ్ డైరెక్టర్.

జగత్ప్రభ్యాతినందిన
శతమూలికాదిలేహ్యము
లోహాభ్రకసిందూరము 40 రోజులకు, రు/20-

★ మేహపొడ, సుఖవ్యాధులచే కలుగు బగ్గె మచ్చలు మాన్పి రక్తము శుభ్రపరచి బలము, నరములపటుత్వము, పుష్టి కలిగించును. స్త్రీలఋతుబాధలు, నెప్పి నష్టసంతానము మాన్పి సంతానము కలిగించును.

శాస్త్రీయమైన ఆయుర్వేదౌషధములు లభించును

శ్రీ భుజంగరాయ్ వైద్యశాల
తాళ్లరేవు (ప్రోప్పు) తూర్పుగోదావరి జిల్లా.

భావి ఉక్కు కర్మాగారాల ఉత్పత్తిశక్తి

మాస్కో, జూన్ 16

లోహ పరిశ్రమకు సంబంధించిన సోవియటు ప్రభుత్వ సంఘాధ్యక్షుడు సెవొలోడ్ బోయ్‌కో సోవియటు లోహ పారిశ్రామికసాంకేతిక ప్రగతిని గురించి "ప్రవ్దా"లో ఒక వ్యాసము వ్రాస్తూ యిలా తెలియజేశారు.

లోహఉత్పత్తి దళసన్నటి యాంత్రికీకరణ, వ్యయం చలినీకరణ ప్రాంతాలపై సాలుకు 10-12 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయగల భావి ఇనుము ఉక్కు కర్మాగారాలకు అనేకప్రామాణిక డిజైన్‌లమతయారు చేయడం అవసరం. బ్లూమింగ్, స్లాబింగ్ మిల్లులు లేకుండా బాడ్లింగు సాధనాల వినియోగంతో పనిచేసే మూడు పెద్ద కర్మాగారాలకు డిజైన్లు తయారు చేయడానికి ప్రయత్నము జరుగుతూంది.

16 వ సంయుక్త వారం

అన్నకూతురు క్షేమంకోసం
అందురాలున్ను
వివాహమాడిన వేణువు

బాబూమూవీస్ వారి...
మంచి మనసులు లో చూడండి!

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
శ్రీనివాస్ వరంగల్ — అశోక్ నిజామాబాదు
శ్రీ ఫిల్మ్స్ విడుదల.

జూన్ 18, 19, 20, 21 తేదీలు
సా॥ 2-30 గం.
మ్యాట్నీలు.
ఉత్తమ ఇల్లాలు
(తెలుగు)
కా॥ సావిత్రి, జెమినీగణేశన్
కమల్ టాకీస్
చాదర్‌ఘాట్
ఫోన్ నెం: 5886.

నేడే చూడండి:
అన్నపూర్ణ పిక్చర్
"ఇద్దరు మిత్రులు"
(తెలుగు)
కా॥ వాగేశ్వరరావు-ఇ.వి సరోజ
వాగేశ్వరరావు-రాజసులోచన
గుమ్మడి.
జగత్ టాకీస్
హైదరాబాద్, ఫోన్ 4520
ఆటలు: 2-30, 6-00, 9-30 గం



హైదరాబాదు 17—6—1962 ఆదివారము

యునెస్కో గోష్ఠి:

పఠనీయ గ్రంథాల అభివృద్ధి-సంస్థల కృషి

శ్రీ పోతుకూచి సాంబశివరావు

పఠనీయ గ్రంథాల అభివృద్ధివరచే విషయంలో కృషిచేసే వృత్తి సంఘాలలో సహకారం పెంపొందించే యత్నం ప్రాతిపదికగా మద్రాసులోని వుడ్‌లాండ్సు హోటల్‌లో మే నెల పందొమ్మిది నుంచి ఇరువై ఎనిమిదవ తారీఖువరకు ఒక చర్చా గోష్ఠి యూనెస్కో ఏర్పాటుచేసింది. ఈ గోష్ఠి మద్రాస్‌లోని దక్షిణ భాషా పుస్తక సంస్థ నిర్వహించింది. దక్షిణ దేశంలోని నాలుగు రాష్ట్రాల నుంచి నుమారు నలభై వృత్తి సంఘాల ప్రతినిధులు ఈ గోష్ఠిలో పాల్గొన్నారు. ప్రచురణకర్తలు, పుస్తక విక్రయదారులు, ముద్రాపకులు, రచయితలు, దక్షిణభాషా పుస్తక సంస్థ, దక్షిణ దేశంలోని పరిశ్రమ కౌన్సిల్, విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, ప్రభుత్వ ప్రతినిధులు, ఈ గోష్ఠిలో పాల్గొన్నారు. ఒక పుస్తకనిర్మాణానికి, పుస్తకం చదవగోరలతో ప్రతిపాదకుడికీ, ఆకర్షణీయంగా అందడానికి ఆయా తరగతుల సంఘాలన్నీ సమిష్టిగా కృషి చేసినప్పుడే అటువంటి ప్రయత్నం జయప్రదం కాగలదు.

భారతదేశంలోని దక్షిణభాగంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు ఆకళించుకొని, ఎటువంటి పరిస్థితులు అభివృద్ధి పరిస్తే ఉత్తమ పుస్తకాలు చదవకగ అందరికీ అందజేయగలమనే ముఖ్యమైన ఆధారంగా చాలా పరిపుష్టమైన చర్చలు ఆ వారం రోజులు కొనసాగాయి.

ఈ గోష్ఠిని భారత సంస్కృతీ వ్యవహారాలమంత్రి శ్రీహుమాయూన్ కబీర్ ప్రారంభించారు. భారతదేశంలోని వివిధ ప్రాంతీయ సాహిత్యాల్లో నమ్మేళనంపొంది అనువాదాలద్వారా తదనంతరం ఒక విశ్వజనీన సాహిత్య సృష్టి జరగాలన్నారు. పుస్తకాలు తగినంత తక్కువ ధరలకు విక్రయిస్తే బహుళ ఎక్కువ సంఖ్య అమ్ముడయి, ప్రజలలో చదవశక్తి పెంపొందించగలదని ఉద్ఘాటించారు. రచయితల మధ్య సాంస్కృతిక జాతీయ విస్తృతి పెంపొందించుటకు భారతదేశమున వివిధ రచయితలను ఒకేచోట సమావేశపరచే పథకాలు ప్రభుత్వం ఆలోచనలో యున్నాయన్నారు.

దక్షిణభాషా పుస్తకల సంస్థ అధ్యక్షులు శ్రీ గోవిందరాజుల నాయుడు తమ సంస్థ కార్యక్రమాలు వివరించి, అని పఠనీయగ్రంథ బహుళ వ్యాప్తికి ఏవిధంగ దోహదం చేస్తున్నాయో విశదీకరించారు.

ఈ గోష్ఠికి సాంకేతిక పర్యవేక్షకులుగా దక్షిణదేశ పుస్తక పరిశ్రమ కౌన్సిలు అధ్యక్షులైన శ్రీ సి. కె.మాని పనిచేశారు. ఆయన అధ్యక్షతనే వివిధ చర్చలు జరిగాయి. ప్రచురణ కర్తల సమస్యల గురించి శ్రీ వి. ఆర్. గుప్త (విశాఖపట్నం) పుస్తక విక్రయదారుల సమస్యల గురించి శ్రీ యం. యస్. రావు (ఎ. పి. బి. డి. మద్రాసు) కళాశాలల సంఘాల గురించి శ్రీ హెచ్. వి. రామగోపాల్ (మద్రాస్) ముద్రాపకుల సంఘాల గురించి శ్రీ ఆర్. వెంకటేశ్వరన్, ప్రధాన కార్యదర్శియు ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ మాస్టర్ ప్రింటర్స్, మద్రాస్ గ్రంథాలయ సంఘాల గురించి శ్రీ టి. పురుషోత్తం చెంగల్పట్టు; లోకల్ లైబ్రరీ అధారిటీ అధ్యక్షులు వివిధ వ్యాసాలు చదివారు- సైతిక నియమావళి గురించి ఆ గోష్ఠికి విచ్చేసిన ప్రత్యేక యూనెస్కో సలహాదారుడు మిస్టర్ ఆర్థర్ ఈజెక్ బర్గు ఒక వ్యాసంచదివి విదేశాలలోయున్న నియమావళిని పరిశీలిస్తూ వ్యాఖ్యానించారు- కేరళ దేశంలో ప్రఖ్యాతిచెందిన సాహిత్య ప్రవర్తక సహకార సంస్థ కార్యదర్శి శ్రీ కరూల్ నీలకంఠం పిళ్ళై ఆసంస్థయొక్క పుట్టుపూర్వోత్తరాలు వర్ణిస్తూ పరిస్థితులు, అది పనిచేయు విధానం, సాకల్యంగ వివరించారు- పుస్తక పరిశ్రమకు సంబంధించిన అన్ని వర్గాలు కలిపి దక్షిణభారతంలో ఒకే సమైక్య విధానంలో నడిపించాలనుకుంటున్న బుక్ ఇండస్ట్రీ కౌన్సిలు యొక్క పరిపాలన పద్ధతి, ఆశయాలు శ్రీ సి. యస్. యస్. శాస్త్రాచారి విపులీకరించారు- దక్షిణభాషా పుస్తక సంస్థ జనరల్ మేనేజరు వి. యస్. నాయుడు ఆ సంస్థ కార్యక్రమాలు, వివరించారు. గ్రంథకర్తల సమస్యలు ముద్రాపకులు తమిళ రచయితల సంఘ ఉపాధ్యక్షులు అబ్దుల్ వహాబ్ నుదీన్ వివరించారు. ఈ వివిధ చర్చలతోపాటు, నిర్వాహకుల సహకారంతో గోష్ఠికివచ్చిన ప్రతినిధులు హైగ్రీంబాదమ్సు కార్యాలయం హిందూ ఆఫీస్ దక్షిణ పుస్తక సంస్థ కార్యాలయం, ప్రసాద్ ప్రెస్, మున్నగునవిగూడ చూశారు- ఈ వివిధ సమస్యల చర్చలు పూర్తయినాక, ఆయా సమస్యలతో ప్రత్యక్ష సంబంధమున్న ప్రతినిధులు వర్గాలుగ ఏర్పడి, సదస్సు విర్ణయించవలసిన, తీర్మానాల విధానాలు, సమీక్షించి తమ నివేదికలు సమర్పించారు- ఈ వివిధ చర్చావర్గాలకు వివిధ సమావేశకర్తలు నిర్ణయించబడినారు. ఈ సమావేశకర్తలు, సాంకేతిక పర్యవేక్షకుడు, యూనెస్కో ప్రత్యేక సలహాదారుగలిసి ఈ చర్చాగోష్ఠి యొక్క స్టీరింగ్ కమిటీగా నిర్ణయించబడింది.

చర్చాగోష్ఠి వర్గాలలో రచయితల, వర్గానికి శ్రీ ఎ. శ్రీనివాసరాఘవన్. ప్రచురణకర్తల వర్గానికి శ్రీ ఎ. [illegible]యన్. స్కూల్టర్జ్, పుస్తక విక్రయదారుల వర్గానికి శ్రీ సి. యస్. యస్. శాస్త్రాచారి, కళాశాలల వర్గానికి శ్రీ హెచ్. వి. రాంగోపాల్ సాహిత్య సహకార సంస్థల వర్గానికి శ్రీ పోతుకూచి సాంబశివరావు ముద్రాపకుల వర్గానికి శ్రీ గోవిందరాజ్ కె. ఆర్. గ్రంథాలయ సమస్యలు చర్చించే వర్గానికి శ్రీ కె. యం. గోపాల్ నాయక్, సైతిక నియమావళి చర్చావర్గానికి శ్రీ శంకర్ నారాయణన్, దక్షిణ భాషా పుస్తకసంస్థ కార్యక్రమాల చర్చించే వర్గానికి శ్రీ యం. యంభట్ సమావేశకర్తలుగ వ్యవహరించారు.

ఈ దక్షిణదేశపు సదస్సు ద్వారా ప్రతినిధుల చర్చలలో వివిధప్రాంతాలు గూర్చి సమాచారం తెలియడమేగాక చాల ముఖ్య విషయాలలో ఒక విధమైన ఏకగ్రీవ అభిప్రాయాలువెల్లడయినాయి.

దక్షిణదేశంలో చలు ప్రాంతాలలో ప్రచురణకర్తలు, పుస్తక విక్రేతలు సాధారణంగా ఒకటేకావటం మనం గమనిస్తున్నాం- ఇద్దరు కలిసి ఒకే సంఘంగ ఏర్పడి, తమ హక్కులు రక్షించుకోవాలా లేదా విడివిడిగా సంఘాలుగ ఏర్పడాలా, అన్నవిషయం పలుసార్లు చర్చకు గురిఅయింది- చివరకు ఈ విషయంలో ప్రాంతీయ పరిస్థితుల అనుకూలత, అవసరాన్నిబట్టి ఆవిధంగ సంఘాలు ఏర్పడటం మంచిదని ఒక నిర్ణయానికి వచ్చారు-అయితే ఈవిధంగా విడివిడిగా ఏర్పడిన ప్రచురణకర్తలు, పుస్తక విక్రేతల సంఘాలు ప్రాంతీయంగ కేంద్ర సంస్థలుగ ఏర్పడినా, తిరిగి దక్షిణప్రాంత ఇండస్ట్రీ కౌన్సిల్లో సభ్యులు కావాలని, అక్కడ కలసి కట్టుగ తమ ముఖ్య సమస్యలు, విభేదాలు సమన్వయ పరచుకోవాలని చాలమంది అభిప్రాయం వెలిబుచ్చారు- ఇతర రాష్ట్రాలలో ప్రచురణకర్తలు కొంచెం బలంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశంలో ప్రచురణ కర్తల సంఘం దేశవ్యాప్తంగా లేనిలోపం సూచించబడింది. ఈ లోపం సరిదిద్దడానికి అచ్చటకు వచ్చిన ప్రతినిధులు శ్రీ గద్దె లింగయ్య శ్రీ అద్దేపల్లి నాగేశ్వరరావు, శ్రీయం యస్, రావు, ప్రభృతులు ఆంధ్రదేశ ప్రచురణకర్తల సంఘస్థాపనకు త్వరలో పూనుకొంటున్నట్లు తెలియ వచ్చింది. ప్రచురణ కర్తలు రచయితలకు మధ్య సంబంధ బాంధవ్యాలు కొంత విచిత్ర పోకడల్లో చర్చించబడ్డాయి. మూల వ్యాసం చదివిన శ్రీగుప్త రచయితలు ప్రచురణ కర్తలపై నేడు దోపిడీ విధానం అవలంబిస్తున్నారనే ఆరోపణ చేశారు. తీవ్ర వివాదానికు గురిఅయింది. అయితే రచయితల విషయంలో ప్రచురణ కర్తలు ఒక నైతిక నియమావళి అవలంబించవలసిన అవశ్యకత గుర్తించబడింది. రచయితల విజ్ఞాన సమపార్జనకు సమైక్య సమస్య పరిష్కారానికి తరచు సభలు సమావేశాలు జరుపుకోవాలని ఆమోదించబడింది. ముఖ్యంగా ప్రచురణకర్త, పుస్తక విక్రేత, గ్రంథకర్త, ఒకటే అయినపుడు ఏర్పడే పరిస్థితిని సంఘాలలో ఏవిధంగా ఎదుర్కోవాలన్న విషయం చర్చించబడినా ప్రస్తుత పరిస్థితుల్లో దానికొక పరిష్కారం ఎక్కువగా కనిపించలేదు- రచయితలు సమిష్టిగా, పుస్తక విక్రేతలు ప్రచురణ కర్తలుగా తమ సహకార సంస్థ రూపంలో కనిపిస్తున్నారు-అటువంటి సహకార సంస్థలుదక్షిణదేశ పుస్తకపరిశ్రమ కౌన్సిల్‌లో సభ్యులకడమే కాకుండా తమ ప్రాంతీయ పుస్తక విక్రేత ప్రచురణ కర్తల సంఘాలలో సభ్యులు కావడం కూడా సమంజసమని వాదించ బడింది. గ్రంథాలయాల గురించి జరిపిన ప్రసంగంలో ప్రతినిధులందరు ఏకగ్రీవంగా చాలావరకు ఒక విషయంపై ఒప్పుకున్నారు. కమీషన్ ఆడగకుండా గ్రంథాలయాల పుస్తకాలు కొనాలని శ్రీ పురుషోత్తం ఈ విషయాన్ని తమ అనుభవంతో నొక్కి వక్కాణించారు- ముద్రాపకులకు ప్రచురణ కర్తలకు ఎక్కువ సొమ్ము చెల్లించడం ఉండాలని, అలా ఉన్నప్పుడే పుస్తకం ఉత్తమంగా తయారవ గలదని ఉద్ఘాటించబడింది- అయితే కళాశాలలకు, ప్రూఫ్‌రీడర్సుకు, కంపోజిలర్సుకూడా తగిన సాంకేతిక శిక్షణ ఆలిండియా మాస్టర్ ప్రింటర్సు ఫెడరేషన్ వారు యిచ్చేలా ఏర్పాటు జరిగితే బాగుంటుందనే సలహా ఆమోదించబడింది- పుస్తక విక్రయం విషయములో ఇంటింటా గ్రంథాలయ వర్తకులు, వార్తాపత్రికల ద్వారా దక్షిణభాషా పుస్తక సంస్థ అనులు జరుపుతున్న పుస్తక బట్వాడా విధానం హర్షించ బడ్డాయి- పుస్తకాలు చవకగా, ఉత్తమంగా యివ్వడానికి ప్రయత్నించే బట్వాడు జాతిని సంగహ రూపాలుగా యివ్వడం సమంజసం కాదేమో అనే అభిప్రాయాలు వచ్చాయి- కేరళ సాహిత్య సహకారసంస్థ చేస్తున్న పని ముఖ్యంగా సేమనల్ బుక్ స్టాల్ ద్వారా తమ పుస్తకాలు అమ్మించే విధానం అందరి సదభిప్రాయం పొందాయి- అయితే రచయితలు తమ పుస్తకాల అమ్మకానికి వచ్చినప్పుడు సహకారసంస్థ 40శాతం కమీషన్‌గా తీసుకోవడం కాదోవ వాదాలకు గురి అయింది. ఆంధ్రలో పాఠ్యపుస్తకాలు ప్రతి పుస్తక విక్రేతసంస్థనూనూలుగా 33 1/3 శాతం కమీషను మాత్రమే తీసుకొంటుంది - అటువంటప్పుడు సాహిత్య ప్రవర్తక సంస్థ 40 శాతం తీసుకోవడం సబబుకాదన్న వాదం కొందరు వర్షించినా పుస్తక విక్రయ వ్యాపారానికి నన్నిహీతులైనవారు దాన్ని ప్రతిఘటించారు- దక్షిణ భారతంలో "ఆంధ్రయ్యా"లోని సాహిత్య ప్రవర్తక సహకారసంస్థ తప్పు మరేమీ లేదని, ఉన్నా సరిగా పనిచేయటం లేదని తెలిసిపోయింది-ఏర్పాటులంలో స్థాపించబడిన మరొక రచయితలసంస్థ నష్టంమీద నడుస్తోంది- పుస్తకాలు అమ్మకం కావటం లేదు- మద్రాసులో స్థాపించబడిన సహకార సంస్థ కూడా ఒక పటిష్ఠ స్వరూపం పొందలేదని తెలిసింది- అయితే దక్షిణభారతంలో వివిధ ప్రాంతాలలో రచయితల సహకార సంస్థలు స్థాపించబడాలనీ అటువంటి సంస్థలలో 1/3 వంతు మించకుండా రచయితలు కాని ఇతరులను వాటాదారులుగా చేర్చుకోవచ్చని, అన్ని రకాల గ్రంథకర్తలు అందులో సభ్యులుగాచేరి వివిధ విషయాలపై గ్రంథాలు ప్రచురించవచ్చని వర్గసమావేశంలో నిర్ణయాలుజరిగాయి- అయితే వివిధ ప్రాంతాల ప్రభుత్వాలు ముఖ్యముగా యీ సహకార సంస్థలు ప్రచురించిన గ్రంథాల అమ్మకానికి ఎక్కువ దోహదం యివ్వాలనికూడా సూచించబడింది- పై విషయాలన్నీ ముఖ్యంగా వివిధ చర్చల్లో తేలినఅంశాలు- ఈ అంశాలు, వర్గసమావేశాల నివేదికలు ఆధారంగా కొన్ని ప్రాథమిక సర్వజనామోద సూత్రాలు ప్రాతిపదికగా కొన్ని తీర్మానాలు జరిగాయి- ఇవన్నీ ఒక నివేదిక రూపములో త్వరలో వెలువడకలవు-

ఆధునిక యుగంలోపుస్తక, సంఘ శ్రేయస్సుకు, దాని పటిష్ఠ నిర్మాణానికి జీవం లాంటిది- అటువంటి పుస్తకము నిర్మాణం చవకనమన్నగు వాటికి సంబంధించిన వివిధ వర్గాలు ఒక పదికప్పై కలుసుకొని చర్చించడడానికి యునెస్కో వారు అవకాశంకల్పించడము ముదావహం. యునెస్కో, ఏషియాలో అనేకమయిన విస్తృత ప్రణాళికలు పుస్తక పరిశ్రమాభివృద్ధి విషయంలో అమలు జరుపుతోంది- ఈ కృషి ఉత్కృష్టంగా ప్రచంచమంతా విజయం కాగలదని ప్రతి పాఠకుడు ఆశించి సహకరించాలి.



కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్యతో మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుండి లోకసభకు ఎన్నికైన శ్రీ ముత్యాలరావు, మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎస్. చంద్రయ్య.

కాన్సర్ వ్యాధికి కొత్త చికిత్స

కొత్తగా అనుసరింపబడుతున్న "పెర్ ఫ్యూషన్" పద్ధతి మూలంగా పుట్టకురుపు చికిత్సలో డాక్టర్లు ఖచ్చితంగా అవసరమైన చోట్ల మందులను బాగా వినియోగింప వీలవుతుంది.

పుట్టకురుపును కూకటి వేళ్లతో సహా నిర్మూలించటానికి అమెరికాలో తీవ్ర ప్రయత్నం జరుగుతున్నది.నిమోనియా వ్యాధిని పెన్సిలిన్ ఎంత త్వరగా నయం చేయగలదో, అదే విధంగా కాన్సర్‌ను కూడా నయం చేసే ఔషధాన్ని కనిపెట్టాలని ప్రయత్నిస్తున్నారు.

కాన్సర్ (పుట్టకురుపు)ను నిర్మూలించే మాత్రిగానీ లేదా ఇంజెక్షనుగానీ తయారు చేసేటందుకు 1,00,000 ఔషధులకు పైగా అప్పుడే పరీక్షించటం జరిగింది, వీటిలో కొన్ని డజన్లు మాత్రమే మానవులమీద - జంతువుల కంటే-ఉపయోగించి చూడదగినవిగా తేలింది. అయితే మొత్తం మీద ఇవి అంత పటుత్వంగా పని చేయలేదు.

పుట్టకురుపును కచ్చితంగా నిర్మూలించాలనే దృష్టితో పరిశోధనలు జరుపుతున్నవారు ఒక సందిగ్ధంలో పడ్డారు. కొత్తగా కనిపెట్టబడిన ఈ మందుల్లో చాల భాగం విషపూరితంగా ఉన్నవి. ఈ మందులను చాల తక్కువ మోతాదుల్లో వాడితే పుట్టకురుపు మీద అవి పని చేయలేనట్లు జంతువుల మీద చేసిన ప్రయోగాల మూలంగా తేలింది. పోనీ పెద్ద మోతాదుల్లో ఇస్తే మామూలుగా శరీరంలో ఉండే జీవ కణాలకు దెబ్బ తగులు తున్నది.

ఇతరత్రా చెడుగుణాలు కలిగించకుండా ఔషధాలను పెద్ద మోతాదుల్లో ఉపయోగించే కొత్త పద్ధతిని నూ ఆర్లియన్సులో ఉన్నట్యులేన్ యూనివర్సిటీ మెడికల్ స్కూల్ సర్జన్లు కనిపెట్టినట్లున్నదని అమెరికన్ మెడికల్ అసోసియేషన్ ప్రచురించే "టుడేస్ హెల్తు" పత్రిక వ్రాసింది. పెర్ ఫ్యూషన్ టెక్నిక్ (సూటిగా పుట్టకురుపుకు మందు పంపే పద్ధతి నిటులేన్ లో సర్జరీ డిపార్టుమెంట్ చైర్మన్ డాక్టర్ ఆస్కార్ క్రిచ్, అసోసియేట్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ ఎడ్వర్డ్ టి. కిర్మెంట్ తొలుదొల్త కనిపెట్టారు.

ఆ మందులో ఉన్న అసలు ఇబ్బంది వాటిని పుట్టకురువులోనికి తగినంత మోతాదులో సూటిగా పంపించలేక పోవడమేనని వారు అంగీకరించారు. శరీరంలోని తదితర జీవకణాలకు వాసి కలుగకుండా పుట్టకురుపుమీద మందుతో గట్టిదెబ్బ కొట్టగల పద్ధతి ఉంటే ఈ వ్యాధి నయమవుతుంది.

పుట్టకురుపు తొలి ఘట్టాల్లో శరీరంలో ఒక చోట అంటిపెట్టుకుని ఉంటుంది. కురుపుండే స్థలానికి ఇతర స్థలాలకూ సంబంధం లేకుండా చేసి, దాని నిర్మూలించే ఔషధాలను పెద్ద మోతాదులలో సరిగ్గా దాని మీదనే వాడగలిగినట్లయితే రోగులలో కొంత మంది కైనా నయం చేయవచ్చునని ఆ ఇద్దరు డాక్టర్లు అన్నారు. శరీరం తట్టుకునే ఔషధాల కంటే 10 చివరకు 20 రెట్ల ఎక్కువ మోతాదుల్లో సాధ్యమయితే-దానికి వాడితే బాగుంటుందని వారు తెలియచేశారు.

ఈ పద్ధతి అమలుజరపటానికి శరీరంలో ఏ భాగాన్నయినా సరే ఇతర భాగాలతో సంబంధం లేకుండా చేయటం సాధ్యమవాలని వారి విశ్వాసం. ఉదాహరణకు, మెదడులో వచ్చిన గడ్డను విడదీయటానికి గళధమని (కారోటిడ్ అర్టెరీ) సీ, గళసర (జుగులర్ వీన్)మా బిగించివేసి మెదడు ప్రాంతంలో రక్త ప్రవాహం జరుగుతుండేటందుకు మెదడుతో ఒక హార్ట్-లంగ్ యంత్రాన్నికలుపుతారు- కాళ్లు, చేతులు, స్తనాలు, ఉదర ప్రాంతాలకు సంబంధించిన పుట్టకురుపుల చికిత్సలో ఇలాంటి పద్ధతి ఉపయోగపడుతుంది. అయితే ఊపిరితిత్తికి వచ్చే కాన్సర్‌ను నయం చేయటానికి పెద్ద ఆపరేషను చేయవలసి ఉంటుంది.

తమ ఉద్దేశ్యాలు ఆచరణ యోగ్యమవునో కాదో తెలుసుకోవాలని ఆ ఇద్దరు డాక్టర్లు తమ అసోసియేట్లతో కలిసి లేబరేటరీలో ప్రత్యేకంగా ఉంచిన జంతువుల మీద ప్రయోగాలు సాగించారు. వాటి అవయవాలనూ శరీరాల్లో కొన్ని ప్రాంతాలను ఇతర ప్రాంతాలతో సంబంధం లేకుండా చేసి పుట్టకురుపును చంపే రసాయనిక ఔషధాలను ఎక్కువ మోతాదులో ఎక్కించారు. ఇంచుమించు ఆ జంతువులన్నీ రెండు మూడు రోజుల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా తేరుకుని జీవించినవి.

దీని తర్వాత ఘట్టం, ఈ పద్ధతిలో మానవులకు చికిత్సచేయటం, ఆరునెలలలో ట్యూలేన్ డాక్టర్లు వేర్వేరు రకాల పుట్టకురుపు పురుగుల 73మంది రోగులకు ఆరు రకాల కాన్సర్ నిరోధక ఔషధాలను "పెర్ ఫ్యూజ్" పద్ధతిని ఎక్కించారు. ఇతరత్రా చికిత్స చేయటం సాధ్యపడని రోగులకే ఈ చికిత్స చేశారు. వీరిలో చాల మందికి శస్త్ర చికిత్సకు అలవికానంతగా పుట్టకురుపు విస్తరించింది. తదితరులకు రేడియేషన్ వల్లకూడా సుగుణం కనిపించలేదు. పెర్ ఫ్యూసన్ మూలంగా చికిత్స పొందిన వీరిలో ఎక్కువ మందికి వ్యాధి తిరుగుముఖం పట్టింది.

అయినప్పటికీ, వైద్య పరిశోధకులు సాంప్రదాయకంగా పాటిస్తుండే హెచ్చరిక ననుసరించి డాక్టర్ క్రిచ్ ఆ రోగులలో ఎవరికయినా ఆ వ్యాధి పూర్తిగా నయమయిందో లేదో బయటపెట్టలేదు- అలా బయటపెట్టటము కొందరపాటే అవుతుంది ఆ వ్యాధి పూర్తిగా నయమయిందని చెప్పేముందు ప్రస్తుతం నయమయిన రోగులకు తిరిగి అది చాలాకాలం వలకూ రాకుండా ఉండాలి-

అయితే, ఈ రోగులలో చాలా మందికి ఆ వ్యాధి విస్తరించకుండా ఆగిపోయిందని డాక్టర్ క్రిచు చెప్పారు- చికిత్సకు అసాధ్యంగా పెరిగిపోయిన పుట్టకురుపుగల రోగులకు నొప్పి తగ్గింది- పెర్ ఫ్యూషన్ విధానఫలితాలలో ఇది చెప్పదగినది-

పెర్ ఫ్యూషన్ విధానం ఆశ్చర్యకర సత్ఫలితాలను ఇచ్చినప్పటికీ మెదడుకు సంబంధించిన పుట్టకురుపు చికిత్సలో కొంతవరకే ప్రయోజనకరంగా ఉంది- అయితే శిరస్సులో, ఉదాహరణకు, నాలుక, నోరుకు వచ్చిన పుట్టకురుపుల చికిత్సలో కొంత ఉపయోగించింది-

ఇలాంటి పరిస్థితుల్లో. పెర్ ఫ్యూషన్ చికిత్స ఫలితాలేమిటో ఇప్పుడు చెప్పటం కష్టం- కొందరు రోగులకు ఆ కురుపు పెరగకుండా నిలిచిపోయింది- మరి కొందరకు తాత్కాలికంగా తిరుగుముఖం పట్టింది- చాలా కొద్ది మందికి ఆ పద్ధతి ఎలాంటి ఫలితాలనూ ఇవ్వలేదు-

[6 వ పేజీ చూడుడు]



మేఘసందేశము

★

శ్రీ బాలాంత్రపు వీర్రాజు

(4)

కడమ పయనంబునన్ లేపకడనెలేచి
వేగిరంబున సాగింపు విహిత రీతి,
మిత్రకార్యంబునకు నుద్యమించి యెవ్వ
రాలసింతురు ప్రియ మిత్రమా! వచింపు.

సతుల వంచించినిని నన్యసతులఁగూడి
ఇంటికేతెంచి ప్రియులూరడించువేళ
యుదయమున సూర్యు మార్గంబు నొత్తిగించి
ప్రక్కగా నేగు మిత్రమా! పదిలముగను

మంచు కన్నీటితో విక్కమంచుఁ బొగులు
కమలవదనమఁ నళినినిఁ గారవమున
గరములను బుజ్జగించుకోఁ గల్గకుండ
నడ్డగింపితివా! భానుడలుగుజుమ్ము!

అంతరంగము బోలునతి ప్రసన్నోదక
గంభీర యమునదిగ్రాలుచుండు
ప్రకృతి మనోజ్ఞమౌ భవదీయ ప్రతిబింబ
మైనను మానకనందు జొచ్చు.

నా నది యత్యంత మభిహితమైయుండు
నలరి నీ యాగమమఖిలపించు
గౌముదీ విశదంబు గరము చటులముగై
యెగురు బేడిసచూపు లింపుమెఱయఁ

బరపు నీపైనిఁ బర్యాయ భావముగను;
భావమెరిగి రసజ్ఞత పల్లవింప
దాని దరిజేరి తనియింప దగును సఖుడ!
తప్పుకొనబోకుమా శతత్వంబుఁ జూపి.

హరియింప నీవు నీలాంబువాసముదరీ
జఘనంబుపై నుండి జారువార
వారిపై కొరగిన ప్రబ్బలి కొమ్మకే
ల్పాపి కొంచెము దానినాపిపట్టు

కొనినదిబోలె, సిగ్గును బూనినట్టులా
యాపగయుండంగ, నందుద్రవేలు
నీకొనె బిరబిర నెరపగా బయనంబు?
సఖుడ! యయ్యదియు నసంభవంబు

రసికజను డెవ్వడూరకరమణమీరు
వివృత జఘనను విడనాడి వెడలగలుగు?
మిత్రమా! అట్టి తరుణంబు మేలుగాగ
ననుభవించి యానందంబు నందుగాక.

వానకుఁ దడిసి యులికినవసుధఁ గలుగు
గంధమున రమ్యమై, వనగజములింపు
గలుగ శబ్దించితను బిల్వ, పొలుపు మెఱయ
నడవి మేడికాయలను బండంగ జేయు

శీతవాతంబు మెల్లగాఁ జెలగివీచు
దేవగిరి దారిలో నీవు పోవునపుడు.

వాసవచమూప రక్షణ ప్రతిభు; దగ్గి
సంభృతార్థేంద ధరవీర్య సంభవుండు
స్కందు డతిసూర్య తేజుండు; సంస్థితుండు
నిత్యమా దేవగిరియందు నియతముగను.

నీవు నాదేవు భావించి నిహిత భక్తి
స్వయముగాఁ బుష్పమేఘ రూపంబుదాల్చి
దేవగంగా జలార్ద్రిమౌ పూవుజడులు
గురిసి, దివ్యాభిషేకంబు జరిపి కొలువు.

శివుని జడపువ్వు నెలకాంతి ధవళమైన
కన్ను గోనల జెలువైన కాంతి గలిగి
వన్నె వన్నెల పురిలోడ జెన్నుమీరు
నలకొమరుసామి వాహనమైన నెమలి.

దాని పురినుండి రాలు నదీనపింఛ
మలరుకొమరునిపైఁ బ్రేమ యచ్చువడగ
నంబికాదేవి శ్రవణోత్పలంబుతోడఁ
బొదివి భూషించు, నీవట భూరిగర్జ.

లద్రు లదురంగఁ జేసిన నా మయూర
మలరి నృత్యంబునల్పు రమ్యంబుగాగ
ప్రియసఖా! చేయుమారీతి నయము మెఱయ
దాననినువారు మెత్తురుదారముగను.

అవల, మీదటి మార్గంబు ననుసరింపు;
సిద్ధమిధునాలు వీడెలు చేతఁబూని
జలకణ భయంబుచే నీకు తొలగినిలువ;
జగతి ప్రవహించుగోయజ్ఞ జనితమైన.

రంతిదేవుని కీర్తి నిర్భరమనోజ్ఞ
రూపపరిణామమౌయన రూఢి మెఱయు
చారుచర్మణ్వతీ నది గౌరవించి
ఆగవలయును గొంతసేపచట సఖుడ!

వారి గ్రహియింప నీవందు రంగినపుడు
శార్ఙ్గధరు కృష్ణవర్ణంబు సాటివచ్చు
నీ తనువుతోడి యానది నివృత్తిల్లు
నేల ధరియించు నీలమాణిక్యతరళ

తారహారంబు నాఁ; బైనిదూరమందు
గగనచారులు వింతతోఁ గడగిచూడ.

ఆ నది దాటియున్ దశపురావనిపైఁ జను;
భ్రూవిలాస వి
జ్ఞానలఁ, బక్ష్మలోన్నమన సంగత సంభృతకుంద
పుష్పరుచు

పానుగ చంచరీక ధవళాసిత వర్ణవిలాసచారు శో
భానవమాధురీ లలిత వామవిలోకల వేడ్క
గాంచుచున్.

ఆ మార్గంబు నతిక్రమించి చని, బ్రహ్మావర్త
దేశంబు, భా
యామాతంబునఁజొచ్చి, దాటిచని, శ్రీ తానీక
శౌర్యార్జిత
ప్రాముఖ్యంబగు నాకురుక్షితిని జాడంబోలు;
గాండీవిమున్

సామర్థ్యంబున వేనవేల్ శితశరా సారంబు
లత్యంతమున్
భూమిశాస్యములన్, సరోజముల నీవుంబోలె,
ముంచెత్తెఁ ద

ద్భూమింగాదె; పవిత్రదేశమది, నీవుద్దానిసేవింపవే.

బంధుసంప్రీతిచే మాని భండనంబు
రేవతీ లోచనాంక ముద్రిత మహేష్ట
రస సమాహిత మే హాల నసశెవదనీ,
యే సరస్వతీ రససుధ నిచ్చంచి

యాహలాంకుడు కృతకృత్యుడయ్యె నట్టి
తన్నదీతీర్థమాని యంతస్థితిత్వ
మీవు నందుదువోసఖ! కృష్ణ రుచియు
నుపరివర్ణంబు మాత్రమై యొప్పుగాక.

తరలి యచ్చటి నుండి ముందరకు నేగ
కనఖలాద్రికి దగ్గరగా, హిమాద్రి
నవతరించినజహ్ను కన్యాలలామ,
స్వర్గసోపానపంక్తియా సాగరులకు.

నైన ఆకాశగంగ నీ వరయు మచట
ఇందులగోన్మిశ్ర హస్తయై ఈశు శిరము
నెక్కిదాఁ జార్వతీసతి వెక్కసముగ
ఫేనముల విహసించెడి వెరవుదోప.

అచ్చపటికంబువలె నిర్మలాత్మమయిన
గాంగనిర్ఝరవారిఁ ద్రావంగదలచి
యంబరంబున నడచు గజంబువోలె
నడ్డముగ నీటిమీదికి నర్థభాగ

మీవు ముందరికిని వ్రాల నింపుగాగ
నవుడు నదియందు బొడమెడు నట్టి నీదు
ఛాయచే నది మెఱయునస్థాన కలిత
మహిత యమునానదీ సంగమంబువోలె.

కస్తురి మెకాలు విహరించు కారణమున
వాని నాభుల నుండి నిర్వాంతమైన
మృగ మదముచేత సురభిత మెచటిశిలలు,
గాంగలహరికిఁ బుట్టుకగల్గెనెచట,

నమలహిమ గౌరమెయ్య; దా నుద్రిసేతఁ
జేరి మార్గశ్రమంబువోఁ జేసికొనగ
శృంగమున నిల్చుచోఁ బ్రకాశింతువీవు
శంభువాహనమగు నంది చలముమీరఁ

జెలఁగి గోరాడుచోఁ గొమ్ముసలదికొనఁ
పంకమోయను భాతిని భాసురముగ.

దేవదారు వృక్షంపు బోదె లొరయంగ
వాయుచలనంబు గలుగ నుత్పాతమొందు
దావపావకు నెరసులు దవులుకతన
నచ్చటి చమరీవాలంబు లంటుకొనఁగ

వలిమహాద్రికి ఖేదంబు గలుగు! గాన;
నా దవాగ్నిని వారి ధారావిరామ
పాతమున నీవు చల్లార్పవలయునయ్య;
ఉత్తముల భాగ్యమార్తుల కుపకరించు

ననెడి యార్యోక్తి మహనీయమగునుగాదె!

(ఇంకావుంది)

విశ్వరూపం:

కామన్ వెల్త్ కష్టసుఖాలు

శ్రీ టి. సూర్యనారాయణరావు

అంతర్జాతీయంగా కామన్ వెల్తు ఒక పెద్ద కుటుంబం లాంటిది. బ్రిటన్ నాయకత్వం క్రింద చేరిన స్వతంత్ర రాజ్యాల స్నేహసంబంధ మిది. ఏనో కొన్ని దేశాలు కలసి వుండాం అనుకొని ఒకనాడు ముహూర్తంగా నిర్మించుకున్న సంస్థ కాదిది. కాలానుగతంగా మారుతున్న జగత్తుననుసరించి సంబంధాలను పెంపొందించు కుంటూ నెమ్మదిగా, సహజంగా, సౌమ్యంగా రూపొందుతూన్న అంతర్జాతీయ బాంధవ్యమిది. ప్రప్రథమంగా రాజకీయ సభ్యంఇది; ఇక్కడినుంచి జీవితంలో అన్ని రంగాలలో ఆయాదేశాలు ప్రజలకు అన్యోన్య అనురాగాలు కూర్చుయత్నించే కూటమి. అమెరికా కేంద్రంగా కొన్ని దేశాలున్నాయి. రష్యా నేతగా మరికొన్ని రాజ్యాలున్నాయి. ఇలాగే చారిత్రిక పరిస్థితులను బట్టి ఇంగ్లాండు చుట్టు పెరుగుతున్న రాజ్యాల సమితి కామన్ వెల్తు.

ఆంగ్లసామ్రాజ్యం మూడు నాలుగు శతాబ్దాలముదుసలి. అన్నిఖండాలలో వలసరాజ్యాల నేర్పరిచి ఏలింది. కాలప్రవృత్తికనుసరించి వలస దేశాలలో ప్రజలు అభివృద్ధి చెందుతూ వచ్చారు. ఒక శతాబ్ది వెనుకనే కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లలో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడింది. దీంలో ఆశ్చర్యం లేదు. ఎంచేతనంటే అక్కడ రాజకీయ చైతన్యంపొందినవారు జాతిననుసరించి ఆంగ్లేయులకు అనుకూలమ్ములే. మొదటి ప్రపంచ యుద్ధం అయిపోతూనే మార్పులు రాజుకొచ్చినాయి. 1931లో వెస్టు మినిస్టర్ పథకం రచించారు. అందులో డొమినియన్ పద్ధతి సృష్టీకరించారు. ఆనాటితో ఆంగ్లసామ్రాజ్యం కొంత మార్పు చెందింది. మొదటిసారిగా బ్రిటన్‌కు సాటి దేశాలు సామ్రాజ్యావరణంలో మొలకలెత్తినవి. కనుక వ్యాపారాది రంగాలలో ఇచ్చి పుచ్చుకోవడాల గురించి సంప్రదింపులు జరుపవలసి వచ్చింది. 1932 ఒట్టావా ఒప్పందం అలాటి సంప్రదింపులలో ఒకటి. ఎగుమతి దిగుమతులలో బ్రిటిష్ సామ్రాజ్య దేశాలకు ఒండొరులకు లాభనష్టాల తాలూకు ఒప్పందమది. దానివల్ల నిజంగా ఎవరికెంత లాభము కలిగిందనేది చర్చించవలసిన సందర్భం కాదిది. అప్పణ్ణించి ప్రపంచంలో మార్పులపై మార్పులు రాసాగాయి. బ్రిటన్ పరిపాలనా పద్ధతులే మారినాయి. రష్యా కమ్యూనిస్టు రాజ్యమయింది. స్వాతంత్ర్యం, దానితో బాటు సామ్యవాదం ఇజ్జోడుగా వుద్యమాలై వుద్ధృతంగా ముందుకెళ్లినాయి. ఇంతలో రెండవ ప్రపంచ యుద్ధము వచ్చింది 1939లో. యుద్ధానంతరము ఇండియా, పాకిస్తాన్, సిలోన్ స్వతంత్రమయినాయి. ఆ తర్వాత బర్మా, మలయాలు క్రమంగా. ఆఫ్రికాలో ఘనా, నైగీరియా, సిర్రాలియోన్, టాంగనీకాలు మధ్యధరా ప్రాంతంలో సైప్రస్ విడివడినాయి. కామన్ వెల్తుకు నిష్కర్ష అయిన స్వరూపము ఇప్పుడేర్పడింది. దాని తాలూకు సమస్యలు గూడా, యిప్పుడే వుత్పన్నమైనాయి. మనలో చాలమందికి జ్ఞాపకం వుండవచ్చు. 1947-49లలో ఇండియా కామన్ వెల్తులో వుండాలా వద్దా అని బ్రహ్మాండమైన చర్చ చెలరేగింది. తీవ్రవాదులు ఆంగ్ల సామ్రాజ్యవాదుల తొత్తుగా ఇంకా వుండాలా? అని ప్రశ్నించసాగారు. కాని దేశం రాజకీయ పరిపక్వత అంతర్జాతీయ పరిజ్ఞానం చూపి చివరకు రెండు విషయాలపై నిర్ణయానికి వచ్చింది.

1) మన స్వతంత్ర భారత దేశము బ్రిటిష్ రాణికి గులాము కాదు. సమాన గౌరవ ప్రతిపత్తితో మెలగుతుంది.

2) కామన్ వెల్తులో భాగస్వామిగా వుంటూ. మన స్వంతరాజకీయ పంథానుననుసరిస్తుంది. అలాగే ఇతర దేశాలు గూడ భాగస్వాములయినాయి. ఇంకముందు రాబోయే కామన్ వెల్తు సభ్యులుగూడ ఈ మార్గాన్నే అనుసరిస్తాయి.

కామన్ వెల్తులో ముఖ్యవిశేష మేమంటే, దానికి, చట్టమంటూ ఒకటి లేదు. ఈ సూత్రాలను దాటితేదండిస్తామన్న రీతి గూడా లేదు. ఈయీ విషయాలలోనే చర్చలు జరపాలన్నది సైతం లేదు. సహజంగా మనకున్న అంతర్జాతీయ జాతీయ జ్ఞానాన్ని, సాంప్రదాయాన్ని అనుసరిస్తూ ఈ కామన్ వెల్తు రూపు రేఖలను దిద్దుకుంటూ పోతాం.

గత సంవత్సరాలలో వచ్చిన సమస్యలలో ఒక్కటి చాల తీవ్రమైనది. అది దక్షిణాఫ్రికా సమస్య. "కామన్ వెల్తు సభ్యులు ఎవరి కిష్టము వచ్చింది వారు చేయవచ్చు" అను న్యాయానికి ఒక విరుద్ధం కలిగింది. దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వంయొక్క జాత్యహంకారనీతి దుష్టమైనది. సహించరానిది. అందుచేత గత సంవత్సరం దక్షిణ ఆఫ్రికా రిపబ్లిక్‌గానిర్మాణమయ్యేసమయంలో అది కామన్ వెల్తు నుంచి వైదొలగింది. ఇది మినహా, కామన్ వెల్తు యొక్క గత పది సంవత్సరాల చరిత్ర సుగమంగా జరిగిపోయిందనే చెప్పాలి.

లెక్కలనుబట్టి నేడుకామన్ వెల్తులో 13 రాజ్యాలున్నాయి. వీటి జనాభా 70 కోట్లు. ఇంకా స్వతంత్రం కాకవున్న దేశాల జనాభా మూడున్నర కోట్లు. సభ్యులు ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికాఖండాలలో వున్నారు. సభ్యుల మధ్య సంబంధాలలోను సభ్యులకు నాయకదేశానికి వున్న సంబంధాలలోను మంచిమార్పులేవచ్చినవి. నేటిసభ్యులు: బ్రిటన్, ఇండియా, ఘనా, కెనడా, పాకిస్తాన్, సిలోన్, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, సైప్రస్, నైగీరియా, మలయా, టాంగనీకా, సిర్రాలియోన్.

నేటి కామన్ వెల్తు సభ్యులు

ప్రస్తుతం కామన్ వెల్తును కలవరపరుస్తున్న ముఖ్య సమస్యలు చాలా వున్నాయి. అందులో ముఖ్యమైనది: ఐరోపా వుమ్మడిమార్కెట్. ఐరోపాలోని ఫ్రాంసు ఇటలీ, పశ్చిమ జర్మనీ, బెల్జియం, హాలెండు, లక్జెంబర్గు - ఈ ఆరు దేశాలు కలసి ఎగుమతి దిగుమతులలో ఐక్యత నేర్పరచడం వుమ్మడి మార్కెట్ ముఖ్యోద్దేశ్యం. సుంకాలు తీసివేయాలి, పెట్టుబడి రాకపోకలలో యిబ్బందులనుతీసి వేయాలి. ధనధాన్య వస్తువాహనాది కార్యాలలో "విదేశీ" అనే మాటుండరాదీ మార్కెట్‌లో. అయితే ఆమార్కెట్‌కు బయట వున్న దేశాలనుంచి వచ్చే సరుకులు సుంకము భరించాలి. మార్కెట్ సభ్యులఅన్యోన్య ఐశ్వర్యం కొరకు బయటి దేశాల సరకులపై అంక్ష, లేక, అడ్డంకులు పెట్టాలి, ఈ ఐరోపా మార్కెట్‌లో ఇంగ్లండుచేరుతానంటున్నది ఇప్పుడు వచ్చిన ప్రశ్న ఏమంటే, బ్రిటన్ ఆ వుమ్మడి మార్కెట్‌లో చేరినట్లయితే మనకది "విదేశీ" అయిపోయింది. ఇప్పుడు మనసరుకులు - పత్తి, తేయాకు మొదలయినవి— సుంకాలు లేకుండా ఇంగ్లండులో అమ్ముతున్నాయి. అప్పుడు, బ్రిటన్ ఐరోపా మార్కెట్‌లో చేరినట్లయితే మన సరుకులు సుంకాలు భరించవలసి వస్తుంది. ఇది కాక మనతో ఇంక ఇంగ్లండ్ సంసంధాలు దూరమై, అటు ఐరోపాలో విలీనమై పోతుంది. కామన్ వెల్తు దేశాలు, ముఖ్యంగా ఇండియా - ఇట్టి పరిస్థితిని అనిష్టంగానే చూస్తాయి. కనుక అసలు ఇంగ్లండ్ ఐరోపా మార్కెట్‌లో చేరాలా? అన్నది ఒక ప్రశ్న. రెండవది, అధవా చేరేటట్లయితే, కామన్ వెల్తురాజ్యాలకే యే రీతులలో సౌకర్యాలు కలిగించాలి? ఈ సౌకర్యాలు ఐరోపా మార్కెట్ సంఘంతో నేరుగా చర్చలు జరిపి నెరవేర్చుకోడంఎలాగ? మనదేశంయొక్క అభిప్రాయం ఇది: మన సరుకుల ఎగుమతి దిగుమతుల విషయములో నేడు మనం ఇంగ్లండ్‌తో పొందుతున్న సదుపాయాలు యేవిధంగాను మనకునష్టం వచ్చేరీతిగా మారరాదు. పోగా, వుమ్మడి మార్కెట్ దేశాలు మనఎగుమతులకు అవరోధాన్ని కలిగించరాదు పైపెచ్చు యెక్కువగా మనసరకులను తీసుకోవాలి. మన పారిశ్రామిక దృష్ట్యా పెట్టుబడి, అప్పుల విషయములో ఐరోపాదేశాలు విశాల దృక్పథము చూపాలి. ఈ మన అభిప్రాయాలను ఇంగ్లండుకు, తదితర ఐరోపాదేశాలకు నిష్కర్షగా తెలియజేశాం. వాటిని వారు ఆమోదిస్తారని ఆశించవచ్చు.

నేడో రేపో బ్రిటన్ కామన్ వెల్తు సంబంధాల కార్యదర్శి మిస్టర్ డంకన్ శాండిస్ మనదేశం రానున్నారు. ఆయన చర్చించే సమస్యలలో యిది ప్రథమస్థానం అలంకరిస్తుంది. డంకన్ శాండిస్ రాజనీతి చతురుడు. కామన్ వెల్తుతో మనకున్న అవినాభావసంబంధాల అభివృద్ధికై శక్తి వంచన లేక పాటుపడే వ్యక్తి అతను. ఈ ఐరోపా వుమ్మడి మార్కెట్ విషయములో మనకు ఇబ్బందులు కలగని విధంగా అతను ప్రవర్తిస్తాడని మనం విశ్వసించవచ్చు).

కామన్ వెల్తు చర్చించే ఇతర సమస్యలు, కాంగో, లావోస్, బెర్లిన్ మొదలయిన అంతర్జాతీయవిషయాలు. వీటిపై సభ్యులకు భిన్నాభిప్రాయాలు వుండవచ్చు. అయితే, యుద్ధానికిదారి తీసే ఏ చర్యలకుగూడ ఏ కామన్ వెల్తు సభ్యరాజ్యమూ ప్రవర్తించరాదు. పోతే మనకాశ్మీర్ సమస్య వున్నది. వుండివుండి పాకిస్తాన్ ఐక్యరాజ్య సమితిలో దీన్ని కెలుకుతూ వుంటుంది. ఈ కెలుకుడుకు బ్రిటన్, తదితర కామన్ వెల్తురాజ్యాలు మద్దతునివ్వరనేఆశించగలం.

రాజకీయ సమస్యలటుంచి, ఆర్థిక రంగ పురోభివృద్ధికై ఎక్కువ పాటుపడాలి కామన్ వెల్తు. ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికాలలోవ్యవసాయము, ఖనిజములు, అటవీ సంపదను పెంపొందించుకోవాలి. చదువు, ఆరోగ్యము రవాణా సౌకర్యాలు, ఇంజనీరింగ్ మొదలయినపరిశ్రమలు-వీట్నిగూడా త్వరత్వరగా వృద్ధిచేయాలి. ఈపని అభివృద్ధిచెందిన బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా దేశాలు పూనుకుంటేగాని కాదు. కనుక వీలున్నంతలో కామన్ వెల్తులోని నాయకసభ్యులు, వెనుకనున్న దేశాల బాగోగులను చూచుకుంటూ వుండాలి. ఈ పలు విధాల చేయికి చేయి కల్పి ముందుకు పోతున్నపుడే కామన్ వెల్తు సభ్యరాజ్య ప్రజలు మనసా దగ్గరికి వచ్చి అన్నదమ్ములవలె మెలుగుతారు.

(ఈ వ్యాసము వ్రాయుటకు డంకన్ శాండిస్ వ్రాసిన "ది మోడరన్ కామన్వెల్తు" అనే చిన్నపుస్తకము తోడ్పడినది — రచయిత.)

చిన్నతరహా పరిశ్రమల సహాయక సంస్థలకు సలహా సంఘాలు

న్యూఢిల్లీ, జూన్ 16

చిన్నతరహా పరిశ్రమలకు సంబంధించిన కేంద్ర రాష్ట్ర ఏజన్సీల కృషిని సమన్వయపరచడానికి చిన్నతరహా పరిశ్రమల సహాయక సంస్థలకు అనుబంధముగా సలహా సంఘాలను నెలకొల్పాలని భారత ప్రభుత్వం నిర్ణయించారు. చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి సంబంధించిన వివిధ కార్యకలాపాల సమీక్షకు 1961 సెప్టెంబరులో ప్రభుత్వం నియమించిన ప్రత్యేక సంఘం సిఫార్సు మేరకు పై నిర్ణయం జరిగింది.

ఒక్కొక్క సలహా సంఘంలో ఈ క్రిందివారుంటారు:-

రాష్ట్ర పరిశ్రమల డైరెక్టరు, చిన్నతరహా పరిశ్రమల సహాయక సంస్థ డైరెక్టరు, చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషన్ ప్రాంతీయ కార్యాలయ మేనేజరు, ఆపరిశ్రమలకుచెందినవర్గాల ఆనధికార సభ్యులు. వివిధ రాష్ట్రాలలోని చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషన్లు విదేశాలనుంచి దిగుమతి చేసుకొన్న యంత్ర పరికరాలను అద్దె కొనుగోలు పద్ధతిపై పంపిణీ చేయడం సమంజసం కాదని ఆ పనిని జాతీయ చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషను నిర్వహిస్తున్నందుకు అభ్యంతరం ఉండకూడదని రాష్ట్ర కార్పొరేషన్లు దేశీయ యంత్ర పరికరాలను సరఫరా చేయవచ్చు అని ఆ సంఘం చేసిన సిఫార్సును ప్రభుత్వం ఆమోదించింది.

శిక్షణ ఆర్థిక విషయాల సర్వేలకు సంబంధించినంతవరకూ రాష్ట్రప్రభుత్వం స్థానిక పరిస్థితులను అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలనీ చిన్నతరహా పారిశ్రామికులకు శిక్షణ కార్యక్రమాలు కేంద్ర రాష్ట్ర ఏజన్సీలు నిర్వహించవచ్చుననీ ఆ సంఘం వెలిబుచ్చిన అభిప్రాయాన్ని ప్రభుత్వం ఆమోదించింది. ప్రస్తుతం కేంద్ర చిన్నతరహా పరిశ్రమల సంస్థ యాజమాన్యం క్రింద గల సమాచార ప్రదర్శక-శిక్షణ శకటాలనూ రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువ లాభసాటిగా వినియోగించవచ్చును. నాణ్యా నిర్ణయ గుర్తులు ప్రమాణాలు ఒకే విధంగా వుండటానికి చర్యలను సిఫార్సు చేసే నిమిత్తం భారత ప్రమాణాల సంస్థ ఒకసంఘాన్ని నియమించాలన్న సిఫార్సునుకూడా ఆమోదించారు. చిన్నతరహా పరిశ్రమలు మార్కెటింగు సహాయ కోసం జాతీయ రాష్ట్ర కార్పొరేషన్ల మధ్య సన్నిహిత సంబంధాలుండాలన్నారు. చిన్నతరహా పారిశ్రామికులకు సాంకేతిక సలహా సహాయం కల్పించే కార్యక్రమ యొక్క బాధ్యత పూర్తిగా కేంద్ర చిన్నతరహా పరిశ్రమల సంస్థదేనని ఆ పరిశ్రమల సహాయక సంస్థలను గూడా పటిష్టం చేయాలని ఆ సంఘం చేసిన సిఫారసును ప్రభుత్వం ఆంగీకరించింది.

అంటార్కిటికు పరిశోధనలలో బ్రిటిష్ శాస్త్రవేత్తలకృషి

లండన్, జూన్ 16

దక్షిణ ధ్రువాన్ని దక్షిణ అమెరికాతో కలుపుతూ సముద్రంలో కొండలున్న నిదర్శనలను ఇద్దరు బ్రిటిషు శాస్త్రవేత్తలు నేరరించారు. "సాకిల్టన్" అనే రాయల్ పరిశోధనాకలో వారిద్దరూ సముద్రయానంచేసి ఆ నిదర్శనలను సంకలనం చేశారు.

క్రిందటి అక్టోబరులో సౌతాంప్టన్ నుంచి "సాకిల్టన్" అనే నౌక బయలుదేరినది- సముద్రంలో 30,000 మైళ్లు పర్యటించినది- భూమి ఆకర్షణ శక్తిలో తరతమ తేడాలకు సంబంధించిన వివరాలను సమాచారాలను శాస్త్రవేత్తలు ఆ నౌకలోని పరికరాల సహాయంతో.

భయంకరమైన అణుధార్మిక శక్తి

ఒక మూల ఆయుధ విసర్జనకీ, నిరాయుధీకరణకీ సంప్రదింపులు జరుగుతున్నా, యావత్ప్రపంచం అణుధార్మికశక్తి దుష్ఫలితాల గురించి, దానివల్ల మానవజాతికి కలిగే భయంకరమైన, భీభత్సమైన నష్టాల గురించి, తహతహ లాడిపోతోంది- అందులోనూ జపానులో నగసాకి, హిరోషిమా నగరాలలో అణుబు బాంబుల వల్ల కలిగిన మహాప్రమాదంవల్ల, అణుధార్మికశక్తి, అణుధార్మిక ధూళి ఫలితంగా ప్రజలు నేటివరకూ తరతరాలుగా పడుతున్న బాధలు చూసిన వారికి ఎవరి మరీ హృదయ విదారకంగా వుంటోంది.

1945 లో హిరోషిమా నగరంలో అణుబు బాంబులు పడినప్పుడు, బతికి బయట పడిన జపానుపౌరుడు మోరీమునె ఇచికవాన్, ఆ దుర్ఘటన తరువాత ప్రజలు పడిన కష్టాలు, జబ్బులు కళ్ళారా చూశాడు- తాను అనేక కష్టాలకి గురి అయాడు. అతడులోగడ సోవియట్ యూనియను ఏథయిమెగాటన్నుల బాంబు పేల్చినప్పుడు అది మానవజాతికి విధ్వంసకరమైనదని, తన నిరసన తెలియచేయడానికి ఆత్మత్యాగం చేశాడు.

యూరపులో కూడా అతిశక్తిమంతమైన అణు ప్రయోగ చర్యలకి ప్రజలందరూ చాల ఆలజడిపొంది తమ నిరసన తెలియచేస్తున్నారు. అణుధార్మికశక్తి దుష్ఫలితాలగురించి శాస్త్రజ్ఞులు పరిశోధనలు సాగిస్తున్నారు. ఈ సందర్భంలో మానవజాతిపై అణుధార్మికశక్తికిగల ప్రభావము గురించీ వాటి దుష్ఫలితాల గురించీ, పశ్చిమ జర్మనీలోని ప్రీబర్గు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ లాంజెక్ డార్ఫ్ సాధించిన ఫలితాలు తెల్సుకోతగినవి.

అతని పరిశోధనల ననుసరించి స్త్రీలకన్న పురుషులకు ఎక్కువగా అణుధార్మికశక్తికి గురిఅవుతారని తెలుస్తోంది. స్త్రీలు పురుషులకన్న నూటికి 20 వంతులవరకూ అణుబు బాంబుల దుష్ఫలితాలకి ఎక్కువగా కష్టపడుతున్నారు. అంతేకాక పరిపూర్ణంగా రోగ్యవంతులైనవారు అణుధార్మికశక్తి దుష్ఫలితాల నుంచి తేలికగా తేరుకోగల్గుతారు.

ప్రపంచంలో నాగరికత ఫలితంగానూ, ప్రకృతి సిద్ధంగానూ మానవజాతి కొంత అణుధార్మికశక్తికి సహజంగా గురిఅవుతోంది. వైద్య సౌకర్యాలకోసం, ఇతర అవసరాలకోసం ఉపయోగించే ఎక్స్‌రే యంత్రాలవల్ల చేతి గడియారాలు ఇతరవస్తువులకి ఉపయోగించే రేడియంవల్ల ఇవి కాక, విశ్వాంతరం నుంచి భూమికిచేరే అణుధార్మిక కిరణాలవల్ల, అణుధార్మికశక్తిగల లోహాల ప్రభావంవల్ల పరిసరంలో సహజంగా కొంత అణుధార్మికశక్తికి మానవుడు గురిఅవక తప్పదు- కాగా నేడు యుద్ధ ప్రయోజనాల కోసం, జరిగే అణుప్రయోగ చర్యల ఫలితంగానూ, అణుధూళివల్లనూ, నూటికి ఒకటిన్నర వంతులవరకూ అణుధార్మికశక్తి పెరిగివుంటుంది.

ప్రొఫెసర్ లాంజెక్ డార్ఫ్ తన పరిశోధనల ఫలితంగా చేసిన నూతనసూచనలనుసరించి పిండోత్పత్తి మీద, మాతృగర్భంలోవున్న శిశువు మీద అణుధార్మికశక్తి దుష్ఫలితాలు ఉన్నమాట నిజమే కాని, జాటిని గురించి ఇదమిత్థమైన నిరూపణ జరగలేదని సూచించాడు. ఇంతవరకూ గాలి "నీరు" ఎంతవరకూ కలుషిత మయాయనడానికి పరిశోధనలు జరిగాయి కాని, ఆహార పదార్థాలపై వాటి ప్రభావం గురించి నిర్దిష్టమైన పరిశోధనలు జరగలేదని సూచించాడు.

కొద్దినేపు అత్యధికమైన అణుధార్మికశక్తికి గురిఅయితే, దుష్ఫలితాలు చాలా ఎక్కువగా వుంటాయనీ కొద్దికొద్ది మొత్తాలలో చాలా కాలం గురి అయితే దుష్ఫలితాలు అంత ఉండవనీ అతడు సూచించాడు. దీని వల్ల కడుపులో ఉన్న శిశువులకి ఎముకల కేన్సర్ కల్గుతుందన్న భయం అంత ఉండకూడదని అతని అభిప్రాయము.

గ్లోబల్

కారుప్రమాదంలో బెంగాల్ నటుని మృతి

కలకత్తా, జూన్ 11

కలకత్తా ఉత్తర శివారులో బెస్సోర్ రోడ్డుపై ప్రఖ్యాత బెంగాలీ నటుడు ఛబి బిశ్వాస్ కారు ఒక మోటారు శకటంతో ఢీకొని శ్రీ బిశ్వాస్ చనిపోయాడు- ఈకారు బిశ్వాస్‌తో పాటు అతని భార్య మనుమడు మరో 8 గురు కుటుంబ సభ్యులు ఉన్నారు-

డిహావిల్లెండ్ ట్రిడెంట్ రెండవ విమానం

మొదటిసారి ఆకాశయానం

లండన్, జూన్ 16

వెనుక భాగంలో మూడు జెట్ ఇంజన్లుండే డిహావిల్లెండ్ ట్రిడెంట్ రెండవ విమానం నిర్మాణం ఇంగ్లండ్- హాట్‌ఫీల్డులో పూర్తి అయినది. మొదటిసారి గంటా యాభై అయిదు నిముషాలసేపు ఎగిరి వచ్చినది.

బ్రిటిషు యూరోపియను ఎయిర్వేస్ కోసం ఇటువంటి 24 విమానాలను తయారు చేస్తున్నారు 1958 నుంచీ సప్లయ్ ప్రారంభమవుతుంది.

మొదటి ట్రిడెంట్ విమానం జనవరిలో మొదటి ఆకాశయానం చేసినది. 105 ప్రయాణాలలో ఇంతవరకూ 115 గంటలు ప్రయాణం చేసినది.

ఇటువంటి విమానాల ఉపయోగాలను గురించి ఈ రెండవ విమానంతో విరివిగా పరీక్షలు జరుపుతారు. మూడవ విమానం నిర్మాణం యీ వేసవిలో పూర్తి అవుతుంది- అటు తరువాత పరీక్షలు జరుగుతవి.

.....

బిటన్‌లో క్షతగాత్రుని ప్రాణాలు నిలబెట్టిన తెలుగు డాక్టరు

లండన్, జూన్ 16

దొంగలు కొట్టగా బాగా దెబ్బలు తగిలిన శ్రీ టెరెన్స్ డిస్కాల్‌కు డాక్టరు ఎస్. రామచంద్రారెడ్డి నున్నితంగా రెండు గంటలసేపు శస్త్రచికిత్సచేసి బ్రతికించారు.

డాక్టరు రామచంద్రారెడ్డి స్వస్థలం ఆంధ్రప్రదేశ్. మద్రాసులో వైద్యవృత్తి పూర్తిచేసి మూడు సంవత్సరాల క్రిందట బ్రిటనుకు వెళ్ళారు. లండను ప్రాంతంలోని చాలా ఆస్పత్రులలో పనిచేశారు- ఇంకా రెండు సంవత్సరాలుండాలి బ్రిటన్‌లో.

లండను చేరువలోని క్రాయిడన్ జనరల్ ఆస్పత్రిలో జరిగినది పైన పేర్కొనిన శస్త్రచికిత్స ఆ ఆస్పత్రి ఉద్యోగులలో జమైకా జాతీయులూ, నైజీరియన్లూ, ఆస్ట్రేలియన్లూ కూడా ఉన్నారు.

శ్రీ టెరెన్స్ డిస్కాల్ వయస్సు 52 సంవత్సరాలు- క్రోయిడన్ పొంతంలో నివసించే విదేశీ విద్యార్థులకు చాలా సంవత్సరాలుగా సహాయపడుతూండేవాడు. శ్రీ డిస్కాల్ ఇంటర్నేషనల్ లాంగ్వేజ్ క్లబ్‌ను నెలకొల్పారు. ఈ 24 సంవత్సరాలలో ఆ క్లబ్‌లో దాదాపు 100 దేశాలకు చెందిన 15,000 ల మంది అక్కడ మకాం చేశారు. ఇప్పుడు 300 మంది ఉన్నారు. ఆ క్లబ్‌లో దొంగలు ప్రవేశించి శ్రీ డిస్కాల్‌ను తల మీద బాగా కొట్టాడు. అందువల్ల శస్త్రచికిత్స అవసరమైనది.

గేర్ బాక్సులేని మోటారుకారు

లండన్, జూన్ 16

గేర్ బాక్స్ కానీ, నడిపించేందుకు వాడే కడ్డీగానీ లేని కొత్తరకం మోటారు కారును స్కాట్లాండులోని బ్రిటిషు సేవల్ ఇంజనీరింగ్ లాబొరేటరీలో మొదటిసారి ఇటీవల మాపించారు. ట్రయంగ్ హెల్డ్రా మోటారుకారు ఇది. మామూలు ట్రాన్స్ మిషను పద్ధతికి బదులు ద్రవప్రసార విధానాన్ని అమర్చారు- ఆ పరిశోధనాలయం ఇంజనీర్లు

మోటారు కార్ల యందు భాగములో మామూలుగా ఉండే కడ్డీకి బదులు: పాదంతో నొక్కడానికి వీలైన పలక ఉంటుంది. మొదట పలితో ఆ పలకను ముందుకుతోస్తే వేగం ఎక్కువవుతుంది. మడిమతో వెనుకకుతోస్తే వేగం తగ్గుతుంది.

ఒక్క పలక సహాయంతోనే కారును వెనుకకూ ముందుకూ కూడా నడపవచ్చు. అంటే చేతులతో స్టీరింగ్ పని చూచుకోవచ్చు హాయిగా ప్రయాణపు పథాలకు నడిపించే మోటార్లకూ, ఇంజనుకూ మధ్య లోహం గొట్టము ఉంటుంది. అందులోనే ఇంధన తైలం ఉంటుంది.

కర్నూలుజిల్లాపంచాయత్ సమితుల సంఘం

అధ్యక్షుడుగా కె.వి. రాఘవరెడ్డి ఎన్నిక

కర్నూలు, జూన్ 12

కర్నూలు జిల్లా పంచాయతీ సమితుల సంఘ అధ్యక్షుడుగా శ్రీ వై.వి. రాఘవరెడ్డి ఏకగ్రీవంగా యెన్నిక అయ్యారు.

కర్నూలు జిల్లా పంచాయతీ ఆఫీసరు శ్రీ రాజారావుగారి అధ్యక్షతన స్థానిక పంచాయతీ సమితి కార్యాలయములో సమావేశమైనారు. శ్రీ వై. వి. రాఘవరెడ్డి పేరును శ్రీ కె. వేణుగోపాలరెడ్డి ప్రతిపాదించగా శ్రీ కె. వెంకటసెట్టి బలపరిచినారు.

తర్వాత శ్రీ వై. వి. రాఘవరెడ్డి క్రింది వారిని నూతన కార్యవర్గ సభ్యులుగా ప్రకటించారు. ఉపాధ్యక్షుడు శ్రీ జి. సి. ఓబులరెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీ పురుషోత్తం (రుద్రవరము) సహాయ కార్యదర్శి శ్రీ పారుమంచాల రామలింగారెడ్డి; కోశాధికారి శ్రీ ఎస్. రఘురామిరెడ్డి ఎన్నికయినారు. శ్రీ వై. వి. రఘురామిరెడ్డి జిల్లా లోని పంచాయతీ సంఘాలన్నీ చెల్లించవలసిన బకాయాలతో తమతమవిరాళాలు త్వరగా పంపాలని విజ్ఞప్తి చేశారు.

స్వ.వి.

మహిళా లోకం

వంటింటి మరమ్మత్తు

శ్రీమతి శశికళా త్రివేది

మనదేశంలో వంటకోసం స్త్రీలు యించు మించు రోజంతా శ్రమపడుతారు, మనదేశంలో మహిళల అభ్యుదయానికి, వారు రోజంతా వంటలో నిమగ్నం కావడం ఒక ముఖ్యమైన నిరోధమని నా అభిప్రాయము వంటింటి పని తేలికగా అయేలా చేసుకుని వంట పద్ధతులు, అభిరుచులు మార్చుకుని, కొత్తకొత్త విధానాలుఅనుసరిస్తే స్త్రీలకి చదువు కోడానికి, ఉద్యోగాలు చేసుకోడానికి విదేశాలలోవలెతేలికగా వీలవుతుందని నా అభిప్రాయం ఉదాహరణకి పశ్చిమ జర్మనీలో గృహిణి గృహ కార్యక్రమాలు పరిశీలిస్తేయీ విషయం స్పష్టమవుతుంది.

జర్మనీ యుద్ధానంతరం, వంట విషయాలలో జరిగినంత మార్పు ఏ ఇతర రంగంలోనూ జరగలేదని చెప్పవచ్చు దీనికి రెండు ముఖ్యమైన కారణాలు ఉన్నాయి, ఒకటి పని వారి కొరత; రెండవది క్రమపడకుండా తయారయిన పదార్థాలు రుచికరమైనవి లభించడం, కడచిన తరంలో, గృహిణులు తమరోజంతా వంట కోసమే గడిపేవారు దానిలో నూటికి 40 వంతుల కాలం పొయ్యి దగ్గరే గడిపేవారు- నేడు జర్మన్ మహిళలు భుక్తి కోసం పాటుపడవలసి రావడం చేత, పని వారు లభించక పోవడంచేత యిదంతా ఒక క్రమ పద్ధతికి తీసుకువచ్చి స్వల్ప కాలంలో వంట అయేలా చూసుకోవల్సి వస్తోంది- పశ్చిమ జర్మనీలో తొంభయిలక్షలమంది స్త్రీలు ఉద్యోగం చేస్తున్నారు- ఉద్యోగాలు చేయని వారికి కూడా వంట వాట్లుగాని, పని వారుగాని లభించడం కష్టం,

నిరుడు నూటికి అయిదు వంతుల మందికి కూడా పనివారు లభించలేదు. అందుచేత జర్మనులు తమ భోజన పద్ధతులు మార్చుకున్నారు. జర్మనీలో తయారయిన భోజనపదార్థాలు రకరకాలని అమ్మడానికి అనేక కంపెనీలు పాటుపడుతున్నాయి. ఎప్పటికప్పుడు వారు ఏవేవో కొత్తరకం రుచికరమైన పదార్థాలని తయారుచేసి మార్కెట్లలో విక్రయిస్తారు. వీటివల్ల గృహిణి శ్రమ చాలావరకుతగ్గడంమాత్రమేకాకపంట త్వరితగతిలో తేలికగా జరగడానికి వీలవుతోంది. ఉడకడానికి అవసరం అక్కర లేకుండా, వేడినీళ్ళలో వేసినంత మాత్రాన తయారయే పదార్థాలు, వండి సిద్ధంగావున్న రకరకాల కూరలు, ఊరగాయలు, ఐస్ క్రీము, ఐస్ ఫ్రూట్ వంటి పదార్థాలు డబ్బాలలో లభించే "జామ్‌లు" చేపలు పళ్లు మొదలయినవెన్నో మార్కెట్టులో లభిస్తాయి. వీటితో ఆధునిక జర్మన్ వనిత తన పనిని ఎంతో తేలికగా నిర్వహింపగల్గుతోంది. నేడు మన దేశంలోలాగే అక్కడ కూడా కొద్ది సంవత్సరాలక్రితం వరకూ. ముసలివాడు భోజన పద్ధతులని మార్చుకుంటున్నందుకు, అపహాసించేవారు కాని నేడది పరిపాటయింది. నేడు జర్మనీలో ముఖ్యంగా అతిశీతలమైన రిఫ్రిజిరేటర్లలో ఉంచి నిలవచేసిన అనేక రకాల ఆహార పదార్థాలు లభిస్తాయి.

ఇటువంటి రిఫ్రిజిరేటర్లు తయారు చేసే కంపెనీ ఒకటి అతిశీతలమైన పరిస్థితులలో పదార్థాలని తడిలేకుండా నిలవ ఉండేలా చేసే పద్ధతి ఒకటి కనిపెట్టింది. దీనివల్ల పదార్థాల ఆకారం, రంగు రుచిపోకుండా సహజమైన వాటివలెనే ఉంటాయి.

వయసుమళ్ళినవారికి ఉద్యోగావకాశాలు

భారతదేశంలో చాలాతక్కువని శ్రీమతి సుచేతా కృపలానీ

జెనీవా, జూన్ 12

భారతదేశంలో జనాభా పెరుగుదలవల్ల నిరుద్యోగసమస్య పుష్కలమైన ఉద్యోగ విరమణ తర్వాత ముదుసలి వారికి ఉద్యోగావకాశాలు చాలా స్వల్పమని అంతర్జాతీయ కార్మిక సమ్మేళనంలో భారత ప్రభుత్వ ప్రతినిధి నిన్న తెలియ జేశారు.

ముదుసలివారికిఉద్యోగావకాశాలు అను నంశంపై భారత ప్రతినిధి శ్రీమతి సుచేతా కృపలానీ ప్రసంగించింది. ఉద్యోగావకాశాలను యెంతోవిస్తృతపరచినప్పటికీ జనాభా పెరుగుదల కనుగుణంగా ఉద్యోగాల కల్పించలేకున్నామని, పరిశ్రమలు తదితర రంగాలలో పెక్కుమంది యువకులు ఉద్యోగాల

త్రిపురనేని గోపీచంద్‌గారి ఇటీవలి రచనలు:-

గడియపడని తలుపులు-కూపస్థ మాండూక్యం

'సు ద ర్శ న'

(గత ఆదివారము సంచిక తరువాయి)

కూపస్థ మాండూక్యం

వి-వి- సు బ్బా రా వు గా రేనను కొంటాను-"సైహింద్" కథల సంపుటంలో చిన్నకథను గురించి రాస్తూ హాస్తార్థ తంగా చదువుకోదగిన మంచికథలు వ్రాసిన బహు కొద్దిమంది కథకులలో త్రిపురనేని గోపీచంద్ గారొకరని వ్రాశారు. ఈ వాక్యాలు వ్రాసి దాదాపు పదిహేను సంవత్సరాలయింది. అప్పటికీ ఇప్పటికీ గోపీచంద్ గారాస్థాయిని నిలబెట్టుకొంటూనేఉన్నారు. కూపస్థ మాండూక్యములో అయిదు కథలున్నాయి. అయిదూ అయిదు రకాల సాంఘిక జీవితాలను మనకు పరిచయంచేస్తాయి.

అపహ్నోంధవ్యం కథలో, ఉన్నత తరగతులకు చెందిన మనుషుల ప్రవర్తనము చాలా సున్నితముగా చిత్రించాడు రచయిత. నాలుగు వాక్యాలతో పాఠకుల్ని కథ మధ్యలోకి తీసుకు వెళ్ళి విడిచి పెడతాడు రచయిత. ఆ నాలుగు వాక్యాలలోనూ, మనకు బోలెడన్ని సంగతులను చెప్పేస్తాడు చూడండి.

"చలపతిరావు మామూలు గా ప్లేన్లో ప్రయాణము చేసే స్థోమతు ఉన్నవాడుకాడు. పదిమంది పిల్లలున్న కుటుంబానికి చెందినవాడు. పైగా కొద్దిగొప్ప సంపాదిస్తున్న అతని తండ్రి ఇటీవలే మరణించాడు. పిల్లల్లోకి పెద్దవాడు అతనే అవటమువల్ల కుటుంబాన్ని ఈదవలసిన భారము అతనిమీదే పడింది."

ఇలా ప్రారంభమవుతుంది కథ.

అతనెన్నడూ విమానం ఎక్కిన పాపాన పోలేదు. ఇదే మొదటి అనుభవం. ఈ అనుభవాన్ని శ్రీ గోపీచంద్ గారు చాలా చక్కగా చిత్రించారు. కథ చదువుతున్నంతసేపూ, మనం కథ మధ్యలో ఉన్నట్లూ మన చుట్టూ ఈ సంఘటనలన్నీ జరుగుతున్నట్లూ మనకు అనుభూతి కలుగుతుంది. చలపతిరావు పాత్ర ద్వారా చిత్రమైన దృశ్యాలు మనముందు మెరిపిస్తాడు రచయిత.

"పొట్టప్పుడు ఎంత అహంకారం ఉన్నా, ఆ పద ఎదుర్కొన్నప్పుడు. అందరి భయమూ నొకటే?" అనుకొంటాడు చలపతిరావు.

విమానం బయలుదేరిన తరువాత. లాంఛనంగా హోస్టెస్ అడిగే ప్రశ్నలు వాటికి చలపతిరావు సమాధానాలు- కొత్తగా విమానం ఎక్కిన యువతి ప్రవర్తనా సరేననుకోండి - నాగపూరులో ఆగినప్పుడు, అసలు కథ ప్రారంభమవుతుంది. ఆయువతి, చలపతిరావు, విమానాన ప్రమాదాలను గురించి మాట్లాడు కొంటున్నారు. ఆ సంభాషణ కొనసాగించడం, నిజంగా ఎవరికీ ఇష్టంలేదు. కానీ, ఎవ్వరూ. దాని నుండి దూరం కాలేక పోతున్నారు. విమానానికి ప్రమాదం సంభవించడం తప్పక పోవచ్చునని వారి అనుమానం. ఆ అనుమానము వారిలో కల్గినా నే, వారి వారి మనస్సులు చాలా చిత్రముగా పనిచేయ నారంభిస్తాయి.

ఆ యువతి కు న చలపతిరావుకు సహాయ పడతానంటుంది. తనొక స్నేహితుని ఇంట్లో దిగబోతున్నానన్నది. అభ్యంతరం లేకపోతే, అతను కూడా వచ్చి ఉండవచ్చునన్నది.

విమానం పోతున్నదన్న మాటే గానీ, ఎవరికీ సుఖంగాలేదు. అందరూ ప్రాణాలు అరచేతులలో పెట్టుకున్నారు. విమానం, ప్రమాదానికి లోనయి, అటూ ఇటూ ఊగినలాడటం ప్రారంభమయినప్పుడు.

"మా ఆయన సంగతి మీకు చెప్పలేదు" అంటూ ప్రారంభించిందావిడ" నమ్మ చాలా హింసించాడు. నా మనస్సును ముక్కలుకింద తరిగాడు. ఆయన నల్లగా ఉంటాడు. అందుకని ఆయనంటే నాకు ఇష్టంలేదని ఆయన అనుమానం. చివరికి విసిగి ఆత్మహత్య చేసుకొందామనుకొన్నాను. ఆ సమయంలో (కృష్ణానందం) తటస్థ పడ్డాడు .... ఇప్పుడు నేను వెళ్ళేది ఆయనదగ్గరకే!" అని ఏడవసాగిందావిడ.

చలపతిరావు ఆ మెను చూచాడు....

—ప్లేన్ ఆగింది. అందరూ గబగబా దిగారు. అందరికన్నా ముందు ఆమె దిగింది. దిగుతూ దిగుతూ, కవల మరచి పోయింది. చలపతిరావు దాన్నందుకొన్నాడు.

ఆమెకు ఎదురుగా ఓ యువకుడు మందహాసం చేస్తూ నిలబడ్డాడు. అతన్ని చూసి, ఆవిడ ఉప్పొంగిపోయింది. మిగతా పరిసరాలను కూడా మరిచి పోయింది. దాంతో పాటు చలపతిరావుకు ఆవిడ చేస్తానన్న సహాయం, తన స్నేహితుని ఇంట్లో ఉండమని కోరడం, కూడా ఆవిడ మరిచి పోయింది. వారిద్దరూ చెట్టాపట్టాలు పట్టుకొని బయటకు విడిచి వెళ్ళారు .... కాళ్ళీచ్చికొంటూ బయటకు బయలు దేరాడు చలపతిరావు.

ఈకథను గురించి ఏం వ్యాఖ్యానించాలన్నా మొత్తం రచనను ఇక్కడ పొందు పరచవలసి ఉంటుంది. సామూహికమైన ఆపదకు గురికాబడినప్పుడు, వ్యక్తుల మధ్య సహజంగా ఉండే ఉద్రేకాలు, అడ్డుగోడలు ప్రక్కకు తొలగుతాయి. ఆపద తొలగిపోగానే, యథాప్రకార, ఈగోడలు మళ్ళా మామూలు స్థలంలోకి వచ్చి చేరుకొంటాయి. ఇంట్లో ఉన్న పదిమందీ, కుక్కలకన్నా హీనంగా కొట్లాడుకొంటున్నప్పటికీ, పొరుగువారి విషయం దగ్గరకొచ్చేసరికి అందరూ ఏకమయి పోతారు. ఇది మానవుని మనస్సులోనే దిరది.

కూపస్థ మాండూక్యం అన్న రెండు కథలూ, రెండు ఆదిముత్యాలు. ఈ రెండు కథలలోనూ, సంఘంలోని అట్టడుగు వ్యక్తులే ప్రధాన పాత్రధారులు. కూపస్థ మాండూక్యంలోని కాంతమ్మ, ఏనాటికీ మరువురాని పాత్ర. ఆవిడ ఎవరో ఎవరికీ తెలీదు. నిండా పాతిక సంవత్సరాలన్నా లేని ఆడది. నలుగురు మనుషులు కలిసి ఆవిడతో వండించుకుంటూ ఉంటారు.

కాంతమ్మ జీవితం చాలా విచిత్రముగా ఉంటుంది. ఆవిడ మొగుడ్ని వదిలేసింది. మొగుడే అవిడ్ని వదిలేశాడనుకొన్నా ఇబ్బంది లేదు. ఏది ఏమయినప్పటికీ భార్యాభర్తలకు సంబంధము లేకుండా పోయింది. అయినా ఆ విచారం ఆవిడకులేదు. చీకు, చింతా కాంతమ్మకు గిట్టవు. ఏలాంటి విచారాన్నయినా, నవ్వుతూ స్వీకరించే గుణం, ఆవిడ- స్వభావములోనే ఉంది. పదిమంది మనుషులు చుట్టూ లేకపోతే. ఆవిడకు తోచదేమోననిపిస్తుంది. వారంలేక, ఆవిడకు పల్లమాలిన అభిమానం. తనకోసము ఎదటివారు కీచుకులాడుకు ఛస్తుంటే, కాంతమ్మ మనస్సు సంతోషముతో సొమ్మ సిల్లిపోతుంది. ఆ విడకు "బూతు" మాటలు మాట్లాడడం చాలా సరదా! ఎదటి వారిని గిలిగింతలు పెట్టి నవ్వించి రెచ్చగొడుతుంది. వారు గిల గిలలాడి పోతుంటే, పగలబడి నవ్వుతుంది.

భర్తను గురించి కాంతమ్మ చెప్పే వివరాలు ఇవి:-

"అతను పొట్టిమొద్దు. పొద్దున్నే చద్ది బువ్వతిని పొలం పనికి పోయేవాడు. మళ్ళీ పొద్దుగూకినాక, తిరిగొచ్చేవాడు. ఇన్ని వేన్నీళ్ళు పోసుకొని అన్నంతిని పడుకొని నిద్రపోయేవాడు. ఏపటికో కోటికో నేను మొద్దు నిద్దట్లో ఉన్నప్పుడు వచ్చి, నాకాలు గిరేవాడు" అంటుంది కాంతమ్మ.

వీడితో వేగలేకనే శోభనాద్రి అనే దర్జీతో లేచి వచ్చేసింది కాంతమ్మ. ఇతనితో కూడా ఉండలేక పోయింది. ఆ దర్జీవాడు ఇంకెవత్తెతో ఉంటుకొన్నాడు. "వాడిని నేనే విడిచి పెట్టాను" అంటుంది కాంతమ్మ. ఆ తరువాత సైకిల్ పాపు ఈరయ్యతో కొంతకాలం ఉన్నాక, వాణ్ని వొదిలేస్తుంది.

ఈ మొగాళ్ళంతా వొక్కటే! పదిరోజులు వాళ్ళతో కాపురంచేస్తే వాళ్ళముఖం చూడబుద్ధికాదు" అని వ్యాఖ్యానిస్తుంది కాంతమ్మ.

కాంతమ్మతో జడత్వంలేదు. ఆవిడ నిత్య నూతనత్వాన్ని అభిలషించేవ్యక్తి మొండిగా, బండ బ్రతకడం ఆవిడవల్ల కాదు. ఏ ఆకలియినప్పుడు, ఆ ఆకలిని తీర్చుకోవడం ఆవిడ లక్ష్యం. అవిడ కోసం చాలా మంది పాకులాడతారు గానీ, ఆవిడ అందరికీ చిక్కలేదు. చిక్కినవారు, ఆమెమ మరిచి పోవడం అసంభవం!

కాంతమ్మ బిడ్డను కనిచనిపోయింది! ఆ బిడ్డకు తండ్రెవరో పాపారావుకు తెలియదు. కానీ కాంతమ్మ గౌరవాన్ని కాపాడటం కోసం. తనే తండ్రి నంటాడు పాపారావు. అతనామెను ప్రేమించాడు. కానీ ఆశించలేదు. ఆవిడసుఖంగా ఉంటేచాలు ననుకొన్నాడు. అందుకోసం మించిన శ్రమపడ్డాడు. రిక్షాలాగి ఎక్కువ డబ్బు తేవాలనీ, కాంతమ్మను ఎక్కువగా సుఖ పెట్టాలనీ అనుకొన్నాడు. ఆ ప్రయత్నములోనే తైలువాసం కూడా చేయవలసివచ్చింది.

ఇన్ని పనులూ అతనెందుకు చేసిపెట్టాడో తరువాత చెబుతాను.

ఆత్మవిశ్వాసం కథలో, నన్ను మరింత ముగ్ధుణ్ని చేసిన పాత్ర ముసలమ్మది. కొడుకు క్షేమమే తన క్షేమమను కొంటూ ఆమె రోజులు గడుపుకొస్తోంది. కొడుకు, కోడలు ఒకటయి తల్లిని వేరుగా ఉంచారు. ఆకోడలు వాణ్ని వొదిలి వెళ్ళిపోయింది. నాలుగో నాటికి మరో అడదాన్ని తీసుకొచ్చాడు కొడుకుదాంతో కొంతకాలం కాపరం చేశాడు. ఈ లోగా మొదటి భార్య మళ్ళీ వచ్చింది. మొదటి దానికీ, రెండో దానికీ పడలేదు. ఆఖరికి ఇద్దరూ వాణ్ని వొదిలి వెళ్ళారు. వాడుకుంటి వాడు కావడమే కారణం.

అట్టడుగున పడివుండే వారితోని సంబంధాలు ఎలా ఉంటాయో ఈ కథ వివరంగా మనకు తెలియ జేస్తుంది- జీవితంలో ఎన్నో వొడుదుడుకులమ, ఇందులోని కూరగాయ లబ్బి ఎదుర్కొంటాడు. చావుదెబ్బలు తింటాడు. అయినా అతను నిరాశ పడిపోడు. భవిష్యత్తుమీద అచంచలమయినవిశ్వాసముతో జీవితాన్ని కొనసాగిస్తాడు. రాకీథానీ నగరంలో ఇటువంటి సంఘటనలు చాలా మామూలు. వీటిని హృద్యంగా చిత్రించడంలో గోపీచంద్ గారు కృతకృత్యులయ్యారు.

కథకోసం వాతావరణాన్ని కృత్రిమంగా సృష్టించడంకన్నా, ఉన్న వాతావరణాన్ని కథకు అనువుగా మలుచుకోవడమంటే ఏమిటో ఈ కథల ద్వారా మనం గ్రహిస్తాం.



శ్రీనగర్ లోయలలో ప్రవహించే జీలం నదిలో యాత్రికులు విహారయాత్ర జరుపుతున్న దృశ్యం.

1961 ఉత్తరార్ధంలో పౌర విమానయానం ప్రగతి

న్యూఢిల్లీ, జూన్ 16

భారతదేశంలో పౌర విమానయానం 1961 ద్వితీయార్ధ భాగంలో క్రమాభివృద్ధి చెందినది. ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్, ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్లకు చెందిన విమానాలు సమీప్తాలాలలో హెచ్చు కిలోమీటర్లు ప్రయాణం చేయడమేగాక హెచ్చు మంది ప్రయాణీకులను కూడ చేరవేశాయి.

ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ ఢిల్లీ పూర్ బాగ్-లక్నో మార్గంలో కొత్త సర్వీసు ప్రారంభించింది. బొంబాయి-అహమ్మదాబాదు సర్వీసులో బరోడాలో విమానం ఆగే ఏర్పాటు చేసింది.

ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్

ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ విమానాలు తమ షెడ్యూల్డు సర్వీసులలో మొత్తం 6,595 64 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేశాయి. 79,279 మంది ప్రయాణీకులనూ, 2,587,482 కిలోగ్రాముల సరుకులను, 543074 కిలోగ్రాముల తపాలును చేరవేశాయి. 1960 ద్వితీయార్ధ భాగంలో ఆ సంస్థ కూలు విమానాలు మొత్తం 65231105 కిలోమీటర్లు ప్రయాణం చేసి 65101 మంది ప్రయాణీకులను, 1766558 కిలోగ్రాముల సరుకును, 442275 కిలోగ్రాముల తపాలును చేరవేశాయి. ఈ సంస్థ భారతదేశం-బిటన్‌లమధ్య నడిపే ఫ్రైటర్ సర్వీసులో 1961 జూలై 1 నుంచీ బ్రావెస్ వద్ద ఆగే ఏర్పాటు చేశారు- బొంబాయి-దైరోచీ మార్గంలో 1961 మే 1 వ తేదీనుంచీ బోయింగ్ విమానాలు ప్రవేశపెట్టినపుడు సర్వీసు వారానికొకసారికి తగ్గించారు- ఇపుడది తిరిగి వారానికి రెండుసార్లు చేశారు-

ఇండియన్ ఎయిర్ లైను కార్పొరేషన్

ఇండియన్ ఎయిర్ లైన్సు కార్పొరేషను విమానాలు తమ షెడ్యూల్డు సర్వీసులలో సమీప్తకాలంలో మొత్తం 5809784 కిలోమీటర్ల దూరము ప్రయాణము చేసి, 418907 మంది ప్రయాణీకులను, 17,382,823 కిలోగ్రాముల సరుకును, 3,399,159 కిలోగ్రాముల తపాలును చేరవేశాయి- 1960 ద్వితీయార్ధభాగంలో ఆ సంస్థ విమానాలు 14,9770373 కిలోమీటర్ల దూరం ప్రయాణంచేసి 18,308,474 కిలోగ్రాముల తపాలును చేరవేశాయి 1961 ప్రథమార్ధ భాగంలో 15,408,088 కిలోమీటర్ల దూరం ప్రయాణం సి 416009 మంది ప్రయాణీకులను 16,065984 కిలోగ్రాముల సరుకును, 3,161 258 కిలోగ్రాముల తపాలును చేరవేశాయి- బొంబాయి- డొరంగాబాదు మార్గంలో యీ సంస్థ నడిపే సర్వీసు 1961 అక్టోబరు 1నుంచీ వారానికి 4 సార్లకు బదులు ప్రతిరోజూ నడుపబడుతున్నది- ఈ సంస్థ నడిపే షెడ్యూల్డు సర్వీసులలో 1961 అక్టోబరు ఒకటినుంచీ కొన్ని మార్పులు చేయడం జరిగింది- మద్రాసు- బెంగుళూరు- కోయంబత్తూర్- కొచ్చిన్- తిరువండ్రం- మధురై- తిరుచిరాపల్లి- మద్రాసు మార్గములో మద్రాసు- బెంగుళూరు- కోయంబత్తూర్- తిరువండ్రం- మధురై- మద్రాసు మార్గములోనూ, వారానికి మూడుసార్లు నడిచే సర్వీసు, మద్రాసు తిరుచిరాపల్లి- మధురైల మధ్య రోజువారీ సర్వీసుగా పునర్నిర్మించడము, బొంబాయి- హైదరాబాదు- బెంగుళూరు మార్గంలో రోజువారీ సర్వీసును కోయంబత్తూరువరకూ విస్తరించేయడం జరిగింది. అంగాక మరికొన్ని మార్పులుకూడా జరిగాయి.

1961 మే 7 వ తేదీన రద్దుచేసిన కలకత్తా- పోర్టబ్లెయిర్ సర్వీసు 1961 అక్టోబరు 27 నుంచీ వారానికొకసారి నడుపుతున్నారు. ఢిల్లీ- బొంబాయిల మధ్య 1962 డిసెంబరు 9 నుంచీ సైక్లామాస్టరు విమానాలలో ఆదనపు సర్వీసు వారానికి మూడుసార్లు ప్రవేశపెట్టబడింది.

రాత్రి విమానాల టపా సర్వీసు

1961 ద్వితీయ భాగంలో రాత్రి విమాన సర్వీసు శాలూకు విమానాలు 25,510 మంది ప్రయాణీకులను, 844,810 కిలోగ్రాముల సరుకులను 1,025983 కిలోగ్రాముల తపాలును చేరవేశాయి. 1960 ద్వితీయ భాగములో 24,344 మంది ప్రయాణీకులను, 934 326 కిలోగ్రాముల సరుకును, 903,378 కిలోగ్రాముల తపాలును చేరవేశాయి- 1961 మొదటి సగములో 26. 79 మంది ప్రయాణీకులను, 743,137 కిలోగ్రాముల సరుకును 95,878 కిలోగ్రాముల తపాలును చేరవేశాయి-

రాత్రి విమాన సర్వీసు విమానాలలో రోజుకు సగటున 130 మంది ప్రయాణీకులను, 4591 కిలోగ్రాముల సరుకు 5576 కిలోగ్రాముల తపాలు చేరవేశాయి- 1961 మొదటి సగంలో రోజుకు సగటున 146 మంది ప్రయాణీకులను, 4132 కిలోగ్రాముల సరుకును 5265 కిలోగ్రాముల తపాలును చేరవేశాయి-

ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్, ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషను, ఏడు విమాన రవాణా కంపెనీలూ, 17 ప్లెయింగు క్లబ్బులూ అనర్హిత సర్వీసులూ నడిపేందుకు అనుమతి పొందారు. సరదా ప్రయాణాలకు అనర్హిత సర్వీసు నడిపేందుకు న్యూఢిల్లీలోని కంబాటా ఏవియేషన్ ప్రయివేటు లిమిటెడు సంస్థకు అనుమతి యిచ్చారు-

అనర్హిత సర్వీసుల క్రింద భారత విమానాలు 4.890 385 కిలోమీటర్ల దూరం ప్రయాణముచేసి 46.197 మంది ప్రయాణీకులనూ, 21 683,570 కిలోగ్రాముల సరుకునూ చేరవేశాయి- 1961 ప్రథమార్ధంలో భారత విమానాలు 4,686,848 కిలోమీటర్ల దూరం ప్రయాణము చేసి 63 611 మంది ప్రయాణీకులనూ, 17,442,429 కిలోగ్రాముల సరుకునూ చేరవేశాయి-

పౌరవిమానయానశాఖ 1961 డిసెంబరు 3 వ తేదీ నాటికి 63 విమానాశ్రయాలను నిర్వహిస్తోంది- వాతావరణ పరిస్థితులలో పనిచేసే రాడార్ సౌకర్యాన్ని బొంబాయిలో కల్పించారు. కలకత్తా విమానాశ్రయంలో యివ్వవలసే రెండు రాడార్లు వున్నాయి.

అలహాబాదులోని పౌరవిమానయాన శిక్షణకేంద్రం సమర్థవంతముగా పని చేస్తోంది. అందులో ప్లయింగ్ ఏరోడ్రోమ్, ఇంజినీరింగు, కమ్యూనికేషను శిక్షణాలయాలున్నాయి.

1961 డిసెంబరు నెలాఖరుకు ఈ కేంద్రంలో 71 మంది శిక్షణార్థులు శిక్షణ పొందుతున్నారు- వారిలో నేపాలు దేశస్థులు ఆరుగురు.

1961 డిసెంబరునెలాఖరుకు భారతదేశములో సబ్సిడీపొందే ప్లయింగు క్లబ్బులు పదిహేడువున్నాయి. బెంగుళూరు. బరోడా, బీగంపేట, భువనేశ్వర్, బొంబాయి, కలకత్తా, కోయంబత్తూరు, ఢిల్లీ, గౌహతీ, ఇండోర్ జయపూర్, జలంధర్ కంటోన్మెంటు, లక్నో అలహాబాద్, కాన్పూర్, వారణాసిలలో బ్రాంచీలు మద్రాసు, నాగపూర్, పాట్నా, తిరువనంతపురంలలో ఏటి ప్రధాన కార్యాలయాలు ఉన్నాయి- సమీప్త కాలములో యీ క్లబ్బులు 74మంది "ఎ" పైలట్లనూ, అయిదుగురు "బి" పైలట్లనూ శిక్షీకరించాయి-

1961 డిసెంబరు నెలాఖరున అలహాబాదు, బెంగుళూరు, పూనాలలో మూడు ప్రభుత్వ గ్లైడింగు కేంద్రాలూ న్యూఢిల్లీ, పిలానీ(రాజస్థాన్) లలో సబ్సిడీపొందే రెండు గ్లైడింగు క్లబ్బులూ వున్నాయి- అవి సమీప్త కాలములో 32 మంది గ్లైడర్ పైలట్లను శిక్షీకరించాయి.

1991 డిసెంబరు నెలాఖరున రిజిస్ట్రేషన్ కరెంటు సర్టిఫికెట్లుగల విమానాలు 540, ప్రయాణం చేయడానికి అర్హతపొంది కరెంటు సర్టిఫికెట్లుగల విమానాలు 243 వున్నాయి- 11విమానాలు ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థవీరిట. 82 విమానాలు ఇండియన్ ఎయిర్ లైన్సు కార్పొరేషను వీరిట, సమావయ్యాయి-

"బి" లైసెన్సులుగల విమాన చోదకుల సంఖ్య 1961 జూన్ నెలాఖరున 587నుంచి 1961 డిసెంబరు నెలాఖరున 532కు పెరిగింది- కాని "ఎ" లైసెన్సులుగల విమానచోదకుల సంఖ్య 1961 జూన్ నెలాఖరున 1,148 నుంచి 1961 డిసెంబరు నెలాఖరున 1,114కు తగ్గింది-

కరెంటు ఇండియన్ లైసెన్సుగల వైమానిక రక్షణ ఇంజినీర్ల సంఖ్య 1961 జూన్ నెలాఖరున 1,162 కాగా, 1961 డిసెంబరు నెలాఖరున 1,182కి పెరిగింది. 1061 డిసెంబరు 31తో ఆఖరయిన ఆర్థ సంవత్సరంలో ఏరోనాటికల్ టెలికమ్యూనికేషను సర్వీసును అభివృద్ధిచేయడం, పునర్వ్యవస్థీకరించే కృషిచేపట్ల శ్రద్ధవహించబడింది- 1961 డిసెంబరు 31 నాటికి 79 ఏరోనాటికల్ కమ్యూనికేషను కేంద్రాలు పనిచేస్తున్నాయి.

సమీప్త కాలం ఆఖరు నాటికి రోహిణీ గ్లైడర్ విమానాలు తయారుచేసేదారికి అందజేసే నిమిత్తం రోహిణీగ్లైడర్ తయారీకి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన పటాలు రూపొందిస్తున్నారు- రెండు సీట్లు ఉండే భరణీ గ్లైడర్ విమానానికి సంబంధించిన ప్రథమ ప్రాతిపదిక నమూనా తయారీ దాదాపు పూర్తి కావస్తున్నది. పరీక్షార్థం దానిని త్వరలోనే రంగములోకి దింపుతారు- అర్జున్ గ్లైడర్ విమానం శాలూకు నుంచి మూడు ప్రాతిపదిక నమూనాల విషయంలో పని ప్రారంభమైంది- వీటికి దాజ్జి ఇంజన్లు సమకూరుస్తారు- పౌరవిమానయాన క్లబ్బుల ఉపయోగానికి అనువుగా ఉండే తేలికరకం విమానాలను దేశములో తయారు చేయడానికి కూడా తలపెట్టారు- వ్యవసాయ రంగంలో పంటతెగుళ్లు నిర్గించడానికై మందులు చల్లడానికి విత్తనాల నాట్లను మొదలయిన పనులకు ఉపయోగించే విమానాలను కూడా తయారుచేయడానికి ఉద్దేశిస్తున్నారు.

ప్రమాదాలు

ఈ ఆర్థ సంవత్సర సమీప్త కాలంలో రిజిస్టరయిన భారతీయ విమానదళాలకు ఏడు పెద్ద ప్రమాదాలున్నూ గ్లైడర్లకు విమానానికి ఒక పెద్ద ప్రమాదమున్నూ జరిగాయి- వీటిల్లో ఒకటి మరీ ఘోరమైంది- ఆందులో విమానదళాల శాఖకు చెందిన ఒక వ్యక్తికి మరణించారు. వీటిలో మూడు ప్రమాదాలను గురించి దర్యాప్తు జరిగింది- మిగతా వాటినిగురించి దర్యాప్తు కొనసాగుతోంది.

పెద్ద పరీక్షణాలకు గురి అయిన ఏడు విమానాలతో ఒకటి ప్రయాణీకుల షెడ్యూల్డు సర్వీసుకున్నూ, మరొకటి సరుకుల రవాణా సర్వీసుకున్నూ చెందినవి. మిగతా వాటిలో రెండు విమానాలు షెడ్యూల్డు కాని సరుకుల రవాణా సర్వీసుకు చెందినవి- గ్లైడర్లకు విమానయానం శిక్షణ గడుపుతూ ప్రమాదానికి గురిఅయింది.

అంతర్జాతీయ సంబంధాలు

భారత, జర్మనీ ప్రభుత్వాల వైమానిక శాఖల ప్రతినిధివర్గాల మధ్య న్యూఢిల్లీలో 1961 అక్టోబరు 9 వ తేదీ నుంచి అక్టోబర్ 17 వరకు సంప్రదింపులు జరిగాయి. ఈ ఉభయదేశాల మధ్య వైమానిక సర్వీసులకు సంబంధించిన ఒక ఒప్పందంపై వీరు సంతకాలు చేసి, ప్రభుత్వరణమసంతకాలకు తమకు సమ్మతి ప్రభుత్వాలకు అందజేశారు. ఈ ఒప్పందం మూలముగా ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ తమ విమానాలను జర్మనీ నుండాను, జర్మనీకి చెందిన లుఫ్ థాన్సా సంస్థ తమ విమానాలను భారతదేశం నుండాను నడుపుకోవడానికి హక్కు ఏర్పడింది.

భారత ఫ్రాన్సు దేశాల వైమానిక సర్వీసుల ఒప్పందానికి ప్రతిపాదింపబడిన సవరణలకు సంబంధించి 1961 అక్టోబరు 30 తేదీన ఉభయదేశాల దౌత్య ప్రతినిధులు న్యూఢిల్లీలో వివరణలు పరస్పరం అందజేసుకున్నారు. ఈ సవరణలను 1960 మే లో న్యూఢిల్లీలో ఉభయదేశాల ప్రతినిధి వర్గాల మధ్య జరిగిన చర్చల సందర్భంలో అంగీకరించడం జరిగింది. ఇంగుమూలముగా ఉభయదేశాల విమాన సర్వీసులు ఎన్ని తపాలు నిర్వహించవచ్చునో నిర్ణయించడానికి మంచి ప్రాతిపదిక ఏర్పడింది.

అంతర్జాతీయ పౌరవిమానయానసంస్థ శాలూకు సంఘంయొక్క భారత ప్రతినిధి నియమితులైన భారత ప్రభుత్వ కమ్యూనికేషన్ శాఖ డైరెక్టరు శ్రీ ఎస్. పి. బోస్ 1961 సెప్టెంబరు 27 వ తేదీన తమ కార్యక్రమం చేశారు. ఈ స్థానంలో అంతకుముందు పని చేస్తున్న శ్రీ జి. సి. ఆర్యా తిరిగి కమ్యూనికేషన్ శాఖకు వెళ్ళారు.

ప్రయాణీకుల వైమానిక వ్యాపారశాస్త్రానికి సంబంధించి డాకారులో మెక్సికోలో జరిగిన అంతర్జాతీయ మహాసభకు భారతదేశం తరఫున పౌర విమానయాన శాఖ, నిబంధనలు, సమాచార విభాగం డైరెక్టరు శ్రీ బి ఎస్. గిద్వానీ, ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ శాలూకు ప్లానింగ్ సూపరింటెండెంటు శ్రీ ఎల్ జె. పి. ఆండ్రేడ్ ప్రతినిధులుగా హాజరయ్యారు.

డెప్యుటేషన్లు

1961 డిసెంబరు 31 వ తేదీలో అంతమైన ఆర్థ సంవత్సరంలో పౌర విమానయాన శాఖకు చెందిన పదిమంది ఆఫీసర్లు డెప్యుటేషన్ మీద వివిధ విషయాలలో శిక్షణపొందే నిమిత్తం విదేశాలకు వెళ్ళారు. మళ్ళీ ఆఫీసర్ డెప్యుటేషన్ మీద పోదీ ఆస్ట్రేలియా వెళ్ళారు. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ పాంశికి సహాయ కార్యక్రమం క్రింద ఆయన పోదీ ఆస్ట్రేలియాలో కమ్యూనికేషన్ నిర్వహణ శిక్షకులుగా నియమితులయ్యారు.

నియామకాలు

పౌర విమానయాన శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ కె ఎమ్. జాహ్రా 1961 నవంబరు 6 వ తేదీన ప్రభుత్వ సర్వీసునుంచి రిటైరయ్యారు. ఈ శాఖలో డెప్యూటీ డైరెక్టరు జనరలుగా పని చేస్తున్న శ్రీ ఎమ్ జి. ప్రధాన్ 1961 నవంబరు 7 వ తేదీనుంచి పౌర విమానయాన శాఖ డైరెక్టరు జనరలుగా నియమితులయ్యారు.

మావద్ద దొరకుగ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మిసైజు 187 పేజీలు) } రూ. 8 మాత్రమే

(2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరకాండ)
(డెమ్మిసైజు 129 పేజీలు) } రూ. 8 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హంగర్సు- నవల
(తెలుగు అనువాదము)
డెమ్మిసైజు 311 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

చైతన్యవంతమైన మహాయుద్ధంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

(శ్రీ) పోరంకి దక్షిణామూర్తి: (నవల)
నివేదన } రూ. 2-00

మేనేజరు,
గోలకొండ పత్రిక
అమీర్‌బాగ్‌రోడ్, హైదరాబాద్.

సీరియల్ ★ నవల

"బ్రతుకుబాట"

★ రచన: "భరణి" ★

11

డి ఇ ఓ ధర్మరావు అని ఆ రోజు శ్రద్ధగా ప్రకటించబడింది. రోజంతా కాలక్షేపంగా గడిపేశాడు అవధాని. సాయంత్రం ఆరు గంటలైంది. అగుణాస్తమయం అవుతూవుంది. మల్లుఖాదీ, సిల్కు లాల్చీ; పెద్దాపురం ఉత్తరీయం ధరించి వీధిలోకి వచ్చాడు.....ఎం దుకో అమితానందంగా ఉన్నాడు. "నాన్న గారు ఎక్కడికి?" అంది వనజ. "పెళ్ళికి డేంటుగారి యింటిదాకా ఈ రోజు కాస్త ఆలస్యం కావచ్చు" "నాన్న నాకు బూట్లుకొని పెట్టవూ" అంటూ సుధాకరుడు ముందుకొచ్చాడు. "ఊ" అని కరిసికొట్టాడు అవధాని. "ఏమిండ్రోయి వచ్చేప్పుడు శేరు వంకాయలు పట్టండి" అంటూ అవధాని భార్య సంచీ పుచ్చుకొని గుమ్మంలోకి వచ్చింది. "ఛీ శకుని పక్షి...వేళాపాళాలేదు...ఇంటిలోకి పోయి రావు" అని చినుక్కొంటూ వీధిలోకి అడుగు పెట్టాడు. రహదారిని పోయే అలజాటు తప్పించి యింటి ప్రక్కనున్న నందుగుండా వడివడిగా నడిచి వెళ్లాడు. ఆనందు పెద్దరోడ్డులో కనిపించి. అక్కడ నుండి రిక్షాయెక్కి స్టేషనుదాకా వెళ్ళి రైలుకట్ట దాటి పాత రామాపురంలోకి ప్రవేశించాడు అప్పటికి బాగా చీకటిపడింది. అక్కడక్కడా మునిసిపల్ దీపాలు. గ్రుడ్డిగా వెలుగుతున్నాయి. రోడ్డుకు అటూ యిటూ పాలాలు పొడలు, డొంకలున్నాయి. కొత్త మనిషికైతే ఆ ప్రదేశం కాస్త భీకరంగా ఉండేది. కాని అలజాటుపడ్డ అవధానికి తేలిగానే వుంది

నన్నని కించాదానికి తగిలించాడు.

"కళ్ళుతెరు."

"ఆ ... రెవ్వల సెక్ లెస్ ..... సెక్ లెస్."

"అవును"

"ఏక్కడిది.....ఏంత"

"మంజూనువ్వా అవిషయం నన్ను అడక్కుడదూ"

"అ బ్బా...మీరెంత...మం చి "అవధానిని చేయి పుచ్చుకొని లోపలి గదిలోకి తీసుకెళ్ళింది. కుక్క యజమానిని అనుసరించినట్టుగా అవధాని మంజుళ యనామందిరంలోకి వెళ్ళాడు.

అది విశాలమైన గది. గది మధ్యన వంపిరి మంచం వుంది. దానిమీద యెర్రని పట్టుపరుపు వుంది. పార్శ్వపు దిక్కునుండి కమ్మని అగరవత్తుల వాసన వస్తున్నది. రత మస్మధుల శృంగారకేళీ నృత్య దృశ్యాలు, రాధా కృష్ణుల ప్రేమ ఘట్టాలు; గాంధర్వ కన్యల వినోద విరహలు...మొదలైన తైలవర్ణ చిత్రాలు గోడలకి నలువైపులా అలంకరించి ఉన్నాయి. కుడి ఎడమ పక్కనుండి ఉద్యానవనంలో సుగంధ పుష్పాల సువాసనలను ప్రోగు చేసుకొన్న చిరుగాలి చిన్నగా వీస్తున్నది. "అన్నిటలోకి మన్మథుడి బాహుబంధంలో రతీదేవి వలిగివున్న చిత్రం అవధానికి బాగా నచ్చింది. ఎవరో చిత్రకారుడు యెంత స్వాభావికంగా చిత్రించాడు? అన్నాడు అవధాని. "నేనిక్కడ వుంటే అక్కడ మాన్తున్నారేం?" అంది మంజు "అదికాదు మంజు రతీదేవికన్నా నువ్వెంత అందంగా ఉన్నావో అని ఆలోచిస్తున్నాను? అన్నాడు అవ

గోల్డు ఫ్లేక్ తీయమండా" అన్నాడు వెంకట్రావు.

"వీడు వటి పిసినిగొట్టురా డబ్బు కోసం ఛస్తున్నాడు" అన్నాడు చలపతి లేగిపోతూవున్న జుట్టును దువ్వినతో నర్దుతూ.

"ఓరేయ్ నేనింత డబ్బు తగ లేస్తూంటే యింకా నన్ను తిడుతు నారా? జాస్ సెన్స్" అన్నాడు సుధాకర్ తను సిగిరెట్టు వెలిగించుకొని, వెంకట్రావుకి మరోటి అందిస్తూ వెంకట్రావు సిగిరెట్టు ముట్టించుకొని చలపతి ముఖంమీదకి గుప్ మని వదిలాడు- "ఇదేమంత బాగులేదురా" అని అంటూ- "ఓరే వెంకటరావు నువ్వు పావుశారుగారి మద్దుల కొడుకివి- యిక నువ్వు గోల్డుఫ్లేక్ కొనక మరెవరుకొంటారు" అన్నాడు సుధాకర్- అవునట్టుగా తలవూపాడు చలపతి. "నేను గోల్డుఫ్లేక్, నువ్వు బెర్కిలీ కొంటే మరి చలపతి ఏం కొంటాడురా" అన్నాడు వెంకటరావు సుధాకరుడిని చూచి కన్నుగీటుతూ- "వాళ్ళ నాన్న గుమాస్తా కదురా వాడు కరీం బీడీలు కాలుస్తాడురా" అన్నాడు సుధాకర్ ఇద్దరూ విరగబడి నవ్వారు- చలపతి తలదించుకొన్నాడు- ముగ్గురూ కొంత దూరం నడిచి, ఎత్తుగావున్న కొండరాయి మీద కూర్చున్నారు- వెంకట్రావుకి ఇరవైఏళ్ళు వుటాయి- మనిషి వడ్డూ పొడుగు వుంటాడు- విశాలమైన ఛాతీ; యిప్పుడీప్పుడే కండలు తిరిగి రూపం దాలుస్తున్న శరీరం నిగ నిగ లాడుతూ వుంటుంది- వెంకటరావు స్కూలులో విద్యార్థి జాయకుడు- వెంకటరావు పేరు చెపితే విద్యా

లేదు అన్నట్టుగా చలపతి తల తిప్పాడు.

నీకేం తెలుసు వటి వెర్రి వెంగళప్పవి"

"అయితే నీకు తెలుసు ట్రా" అన్నాడు సుధాకర్.

అవును అన్నట్టుగా చిరునవ్వు నవ్వాడు వెంకటరావు.

"చెప్పరా" అన్నాడు చలపతి.

"ఊహూ"

"ప్లీజ్" అన్నాడు చలపతి.

"నే నెవరికీ చెప్పదలుచుకో లేదురా"

ఇంత స్నేహంగా ఉన్నా ఇంకా నమ్మకంలేదుట్రా"అన్నారు యిద్దరూ.

కొంతసేపు ముగ్గురూ మౌనముగా కూర్చున్నారు.

"నేను చెప్తుతారా కాని నేను చెప్పినట్టుగా ఎవరికైనా తెలుస్తే మిమ్మల్ని చంపేస్తాను"

అన్నాడు వెంకటరావు సీరియస్‌గా,

"అలాగే" అన్నట్టుగా యిద్దరూ తలలూపారు.

"ఎమకలు ఏరేస్తాను"

"సరే"

"ప్రకాశరావు భార్యని నువ్వు చూచావురా" అన్నాడు వెంకటరావు యిద్దరు కళ్ళలోకి సూటిగా చూస్తూ.

"లేదు"అన్నాడు సుధాకర్.

"నువ్వూ"

"లేదు అన్నాడు చలపతి.

మీరిద్దరూ దండుగరాయన్లు"

"ఏం"

"ప్రకాశరావు భార్య చాలా బాగుంటుందిరా?"

ముగా అమలు జరిగినచో యిక

నగరపాలక సమావేశం

ధాని మంజు గడ్డాన్ని పట్టుకొంటూ "భేష్ ఎంత చమత్కారం?" అని వయ్యారంగా పరుపుమీద వాలింది. తెల్లని మబ్బుల దొంతరలను చీల్చుకొని చంద్రుడొచ్చి వెన్నెల వర్షం కురిపించాడు. సుగంధ ద్రవ్యాల ఖుమాయిస్తున్నది. అవధానికి మత్తెక్కిపట్టని పించింది. మంజు కళ్ళల్లోకి తదేక దృష్టితో చూస్తున్నాడు. "మంజూ" "ఊ" అదిగో చందమామ మబ్బుల వెనక్కిపోయాడు. అవును అవధాని అభయక్షంగా దిండు మీదికి జాలాడు.

12

రామాపురంచుట్టూ పచ్చని పొలాలు, మామిడి తోటలు, కాటి తోపులు కొబ్బరి తోటలున్నాయి. ఊరికి మైలు దూరంగా పెద్దకాలవుంది. ఆ కాలువ అయిదారు మైళ్ళు ఊరికి ఉత్తరంగా ప్రవహించి గోదావరి పాయలో కలుస్తుంది. కాలువ. గట్టున పక్కని యినుక నేలవుంది ఆ కాలువ పడవ ప్రయాణాలకి సులువుగా వుండటంచే ఇరుగు పొరుగు పట్టణాలనుండి సరుకులు తెస్తూ వుంటారు. రామాపురంలో పళ్లు ఫలాలు ముఖ్యంగా కొబ్బరి, చనస మామిడి విరివిగా కాస్తూంటాయి కనుక వాటిని యితర వూళ్ళకి ఎగుమతి చేయటం కూడాకద్దూ. ఊళ్ళో వున్న ముతక మునలి గ్రహణం రోజులలోవచ్చి కాలువలో మునిగిపోతూంటారు. సాయింత్రంవూట చల్లగా వుంటుందని, ఉద్యోగస్థులు, వయసు మళ్ళిన పెద్దలు, విద్యార్థులు; దంపతులు యితర పౌరంబోకు సరకుకూడా అక్కడ చేరుతూ వుంటుంది. అరు శాస్తమయం అవటానికి యింకా గంటకాలం వుంది. భాస్కరుడు సువర్ణ మేలి మునుసులోంచి, రుధిర కాంతితో భాసిస్తూన్నాడు. సున్నితమైన కిరణాలు నీటి తెరలపైపడి ప్రకాసిస్తున్నాయి. తెరచాప ఎత్తిన పడవలు నీలాకాశంలో మబ్బుల్లాగా నీటిమీద తేలిపోతున్నాయి. చేతన్ పర్వంగా వున్న ప్రకృతి శోభనీ చల్లటి జాయువులు యింకా పులకింప జేస్తూన్నది.

హెడ్‌మాష్టారు అబ్బాయి సుధాకరుడు జేబులోంచి బెర్కిలీ సిగిరెట్టు పోటికి తగిలించాడు.

ఛీ ఏమిట్రా యిది కుభ్రంగా

గోల్డుఫ్లేక్ కొనక మరెవరుకొంటారు" అన్నాడు సుధాకర్ తనకు సిగిరెట్టు వెలిగించుకొని, వెంకట్రావుకి మరోటి అందిస్తూ వెంకట్రావు సిగిరెట్టు ముట్టించుకొని చలపతి ముఖంమీదకి గుప్ మని వదిలాడు- "ఇదేమంత బాగులేదురా" అని అంటూ- "ఓరే వెంకటరావు నువ్వు పావుశారుగారి మద్దుల కొడుకివి- యిక నువ్వు గోల్డుఫ్లేక్ కొనక మరెవరుకొంటారు" అన్నాడు సుధాకర్- అవునట్టుగా తలవూపాడు చలపతి. "నేను గోల్డుఫ్లేక్, నువ్వు బెర్కిలీ కొంటే మరి చలపతి ఏం కొంటాడురా" అన్నాడు వెంకటరావు సుధాకరుడిని చూచి కన్నుగీటుతూ- "వాళ్ళ నాన్న గుమాస్తా కదురా వాడు కరీం బీడీలు కాలుస్తాడురా" అన్నాడు సుధాకర్ ఇద్దరూ విరగబడి నవ్వారు- చలపతి తలదించుకొన్నాడు- ముగ్గురూ కొంత దూరం నడిచి, ఎత్తుగావున్న కొండరాయి మీద కూర్చున్నారు- వెంకట్రావుకి ఇరవైఏళ్ళు వుటాయి- మనిషి వడ్డూ పొడుగు వుంటాడు- విశాలమైన ఛాతీ; యిప్పుడీప్పుడే కండలు తిరిగి రూపం దాలుస్తున్న శరీరం నిగ నిగ లాడుతూ వుంటుంది- వెంకటరావు స్కూలులో విద్యార్థి జాయకుడు- వెంకటరావు పేరు చెపితే విద్యా

"అయితే" అన్నాడు చలపతి ఆమాయకంగా.

"పిచ్చి వెధవా యింకా అర్థం చేసుకోలేదు"

"ఊరు" అన్నారు యిద్దరూ.

"రామారావు బ్రహ్మచారి. ఆస్తి పాస్తులున్నవాడు. చీకూ చింతాలేని జీవితం. ప్రకాశరావు భార్య అందంగా వుంటుంది. వొదినగారూ అంటూ స్నేహం చేశాడు. గ్రంథం సాగిస్తున్నాడు"

"చలపతి, వెంకటరావు ముక్కున వేలేసుకొన్నారు.

"ఏమొరా నమ్మటం కష్టంరా" అన్నాడు చలపతి.

"రామారావు అంత నీచుడా" అన్నాడు సుధాకర్.

"తెల్లనివన్నీ పాలుకాదు బ్రదర్" అన్నాడు వెంకట్రావు సుధాకర్ వీపు తట్టుతూ.

సుధాకర్, చలపతి యిద్దరూ ఒకరి మొహాలు ఒకరు చూచుకొన్నారు.

"అయితే ఈ విషయాలన్నీ నీకెలా తెలుసు" అన్నాడు సుధాకర్.

"బ్రదర్ ఆ విషయాలన్నీ నువ్వు నన్నడగకూడదు; నేను చెప్పనూ కూడదు. నెచెప్పాను నమ్మితే నమ్మండి లేదా ఊరుకోండి"

"అవునురా... ఏ పుట్టలో ఏపాముందో, అన్నాడు చలపతి సమాధాన పడుతూ.

"ఒరే ... ఈ విషయాలు అన్నీ మరో మేస్టారు కూడా చూచానని నాకు చెప్పారు"-

"మేస్టారు చెప్పారా ... అక్రుతతో అడిగాడు సుధాకర్.

"అవును, ఎవరైవుంటారు... ? ??

"ఒరే నుందరం మేపారా... "అన్నాడు చలపతి.

"వెధవా పెద్దగా అరుస్తే నోరు నొక్కేస్తా"అని బెదిరించాడు వెంకట్రావు.

"ఇక పోదాం పదరా,అంటూసుధాకర్ లేచాడా. అరు శాస్తమయం అయి చాలాసేపు అయింది. చంద్రోదయంకూడా అయింది. పడుచెన్నెల వర్షంలో నీటి ప్రవాహం స్వేచ్ఛవర్షంగా వుంది.... ముగ్గురూ ఇంటి ముఖం పట్టారు.

(ఇంకావుంది)

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

17-6-1962 ఆదివారమునుంచి 23-6-1962 శనివారము వరకు

గ్రహగతి: మేషములో కుజుడు- వృషభములో బుధుడు- మిథునములోరవి- కర్కాటకములో శుక్ర, రాహువులు- మకరములో శని, కేతువులు- కుంభములో గురుడు- వృశ్చిక, ధను, మకర, కుంభములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము. సంపద అవిచ్ఛిన్నముగా ఉంటుంది- లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది- కాని వైరము, కలహము, భేదము సంప్రాప్తమవుతవి. 20, 21 తేదీలు మంచివి- అశ్విని- స్వాధికారాభివృద్ధి- 19 ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము, 23 బంధుదర్శనము, మానసోల్లాసము ఇష్టమిత్రగోష్ఠి, విశోద క్రీడాసక్తి. భరణి- స్వప్రజ్ఞా కార్యాలోచనము. 19 బంధుదర్శనము, అప్రియవార్తా శ్రవణము- 23 బంధుదర్శనము, సంగీత సరసనల్లాపములు. కృత్తిక- అకారణ శత్రుత్వము. 20 ఇష్టమిత్రగోష్ఠి నీచకార్య ప్రీతి.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు,

రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సౌఖ్యము ఇనుమడించి యుంటుంది- కాని నిర్బంధ పరిస్థితి, సంతాపము, కలహము, ధననష్టము, కుటుంబపీడ. భీతి సంప్రాప్తమవుతవి. 17, 22, 23 తేదీలు మంచివి. రోహిణి- కించిద్ధన లాభము- 20 బంధుదర్శనము చంచల మనస్సు. మృగశిర- రాజకీయ వ్యవహార భీతి- 21 ఇష్టమిత్రగోష్ఠి, చపలత్వము.

మిథునం:

మృగశిర 3, 4 పాదములు,

ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది- జయప్రదమైన కాలము- అదృ

కర్కాటకం:

పునర్వసు 4 వ పాదము,

పుష్యమి, ఆశ్లేష.

ఈవారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది- ఆరోగ్యప్రదమైన కాలము- సంక్షేమము అవిచ్ఛిన్నముగా ఉంటుంది- కాని హాని, విడువనివ్యయము, ద్విగుణీకృత భీతి, దండుగలు, ధననాశము సంప్రాప్తమవుతవి. 17, 23 తేదీలు తప్ప తక్కిన అన్నిరోజులూమంచివే. పుష్యమి- యత్నకార్యదీక్ష- 18 ఇష్టమిత్రగోష్ఠి అన్యహాయాపేక్ష- 22 బంధుదర్శనము, నాటకములు. నీవి మాలు చూచుట. ఆశ్లేష- వ్యాపారి ఉద్యోగమూలక ధనలాభము- 18బంధుదర్శనము, ధనలాభము- 23 ఇష్టమిత్రగోష్ఠి, స్వేచ్ఛావిహారము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము

ఈవారంఆనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. వ్యర్థప్రదమైన కాలము. ఆరోగ్యము ద్విగుణీకృతముగా ఉంటుంది. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంతోషము ఎడతెగకుండా ఉంటుంది. శత్రువులు నశించిపోతారు. కాని హాని, విడువనివ్యయము సంప్రాప్తమవుతవి. 20, 21, 22, 23 తేదీలు మంచివి-మఘ- సంగీత సాహిత్య సరసనల్లాపముల యందు ఆసక్తి- 19 ఇష్టమిత్రగోష్ఠి, శుభకరమైన వస్త్రధారణ. 23 బంధుదర్శనము, ధనలాభము, ఇష్టమిత్రగోష్ఠి, కేళీవిలాసము. పుబ్బ- మిత్రజన సల్లాపము 19 బంధుదర్శనము, ఆధిక వ్యయము 23 బంధుదర్శనము ధనలాభము. ఉత్తర-ఆకస్మికధనవ్యయము 20 ఇష్టమిత్రగోష్ఠి, కృషి విషయమై ఆలోచన.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు,

హస్త, చిత్త, 1, 2 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. జయప్రదమైనకాలము- లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది- సంతోషము ఎడతెగకుండా ఉంటుంది- కాని కార్యవిఘ్నములు, పీడ, క్లేశము, దుఃఖము. భీతి సంప్రాప్తమవుతవి. 17, 22, 23 తేదీలు మంచివి. హస్త- ఆత్మబంధు వైషమ్యము- 20 బంధుదర్శనము, పుణ్యకర్మాచరణ- చిత్త- ప్రాణమిత్రవైషమ్యము- 21 ఇష్టమిత్రగోష్ఠి, ఇతరులవలన శ్రమ.

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి,

విశాఖ 1, 2, 3 పాదములు.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము- సంపద అవిచ్ఛిన్నముగా ఉంటుంది- కాని దరిద్రదశ, అనారోగ్యము, హాని, కలహము, విరోధము, అపమానము సంప్రాప్తమవుతవి. 18, 19 తేదీలు మంచివి. స్వాతి- ధనవిషయమై ప్రయత్నము-17ఇష్టమిత్రగోష్ఠి-ధనవ్యయము 21 బంధుదర్శనము, నీటికిసంబంధించిన వస్తులాభము.విశాఖ-రాజకీయవ్యవహార జయము. 17 బంధుదర్శనము, ధనవిక్రచ్చి- 22 ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము,

అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది- సుఖప్రదమైనకాలము. స్త్రీలాభము ఒనగూడుతుంది- లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంపద ఎడతెగకుండా ఉంటుంది. కాని అనారోగ్యము, [illegible] వ్యసనము, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 0, 21 తేదీలు మంచివి. అనూరాధ- రాజకీయ వ్యవహారజయము. 18 ఇష్టమిత్రగోష్ఠి, కార్యాటంకము. 22బంధుదర్శనము, జ్యోతిష విద్యాభ్యసంగము. జ్యేష్ఠ- యత్నీకృత కార్యసాధనము- 18 బంధుదర్శనము, పుణ్యకర్మాచరణ- 23 ఇష్టమిత్రగోష్ఠి, కేళీలోలత్వము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ,

1 పాదము.

ఈవారము వ్యవయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది అభరణప్రాప్తి యుండగలదు. కాని పొరబాటు, భీతి, అనారోగ్యము. వైకల్యము, హాని, ఆపద సంప్రాప్తమవుతవి- 23 వ తేదీ మంచిది. మూల- నూతనకార్యనిర్మాణము. 19 ఇష్టమిత్రగోష్ఠి, ఉల్లాసము- 23 బంధుదర్శనము, ధనలాభము, ఇష్టమిత్రగోష్ఠి, స్త్రీ సౌఖ్యము. పూర్వాషాఢ- ప్రయత్నముతో కార్యసాధనము. 19 బంధుదర్శనము, అమితాహార భక్షణము- 23 బంధుదర్శనము, ధనలాభము. ఉత్తరాషాఢ- వంచకులైన మిత్రులవల్ల మోసము. 20 ఇష్టమిత్రగోష్ఠి, కలని వచ్చినపని చెడుట.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3. 4 పాదములు,

శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈ వారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. లాభప్రదమైనకాలము- శత్రువులు నశించిపోతారు- కాని శత్రుభీతి,ఆపద, దరిద్రదశ, క్లేశము, ద్విగుణీకృతభీతి సంప్రాప్తమవుతవి. శ్రవణం- ఈప్సితకార్యవిఘ్నము- 20 బంధుదర్శనము, భోజనమువల్ల నీరసము, ధనిష్ఠ- యత్నీకృత కార్యాలస్యము- 21 ఇష్టమిత్రగోష్ఠి, విశిత్రవస్తు సందర్శనము.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం-

పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. లాభప్రదమైనకాలము- సౌఖ్యము ఎడతెగకుండా ఉంటుంది- శుభప్రాప్తి యుండగలదు- కాని శోకము, చిత్తచాంచల్యము, త్రిపుట. ద్విగుణీకృత క్లేశము సంప్రాప్తమవుతవి- 17 వ తేదీ మంచిది- శతభిషం-కృత్రిమ విశ్వ

బల్గేరియా కథానిక:

ఉత్తరాలు

బ్రేకులుకీచుమన్నాయి- పయాణీకులంతా ముందుకు వంగారు- పక్కపెట్టెలోని వారు కిటికీలు తెరిచారు- నేను కూడా బయటికి తొంగిచూచాను-

చిన్నస్టేషను, ఎత్తు తక్కువగా ఉన్న పొడుగాటి కట్టడం; లెక్కిచెప్పో, అన్న బోర్డు ఉన్నది-ప్లాటుఫారం దాదాపు నిర్మానుష్యముగా ఉన్నది- కొద్దిమంది పెట్టెల తలుపుల దగ్గర గుమికూడి ఉన్నారు-

ఒక లావాంటిమనిషి "వేడి వేడి మురుకులు...వేడి వేడి మురుకులు...." అని కేకలు వేసుకుంటూ తిరుగుతున్నాడు-

"ఏమబ్బాయ్ మురుకులెలాయిస్తున్నావ్"?

పక్కకిటికీలోంచి యెవరో డబ్బు లిచ్చి మురుకులు తీసుకున్నారు.

గంటమ్రోగింది- ఏర్రటోపీ పెట్టుకొన్న ఒక మనిషి ప్లాట్‌ఫారమ్ మీదికి వచ్చాడు- తన గడియారము చూచుకొన్నాడు- సరిగ్గాఅప్పుడే ఒక యువతి పెట్టెలవైపు ఉరికింది-సన్నగా' పొడుగ్గా ఉన్నది- శాంతిమంత మయిన ముఖం- నల్లని కురులు, ఆమె కళ్ళు యెవరి కోసమో కిటికీలలోనికి వెతుకుతున్నాయి తెల్లని జ్లాజు, నీలిరంగు స్కర్టు వేసుకొని ఉన్నది-

మళ్లీ గంటమ్రోగింది- ఆ యువతి కంఠం యీ విధంగా వినబడింది-

"జులైవోకుగాని, ఇంకాపైకిగాని, వెళ్లే వాళ్ళెవరయినా ఉన్నారా?"

ప్రయాణీకులు ఆమెవైపు రెప్పవాల్చకుండా చూస్తున్నారు- అందమయిన పిల్ల, పసిపాపలలో ఉండే అమాయకత్వం ఆమె ముఖంలో అగుపడుతున్నది-

"జులైవోకు గానీ, ఇంకా పైకిగాని వెళ్ళేవాళ్ళెవరయినా ఉన్నారా?" మళ్లీ ఆమె ఆదుర్దాగా అడిగింది- కిటికీల్లోంచి తనవైపు చూస్తున్న వారి ముఖాలలోకి చూడసాగింది.

"నేను అక్కడికి వెళుతున్నాను- ఎందుకడుగుతున్నావు?" అని ఒక ముసలిరైతు కిటికీలోంచి ఆమె వైపుకు వంగి అడిగాడు-

యువతి అతని దగ్గరికివరుగెత్తింది.

"జులైవోలో ఒకమనిషి యెదురుచూస్తూ ఉంటాడు- ఆగమని చెప్పండి"

దగ్గరకు పరుగెత్తి చెయ్యి చూచాడూ కానిరైతు ఉత్తరాన్ని యింకా పైకి యెత్తిపట్టుకొన్నాడు-

"ఎవ్వరునువ్వు?" అని అడిగాడు-

"నేను లాజరుని" అంటూ యువకుడు మళ్లీ చెయ్యిచాచాడు.

"ఇంకెవ్వరో కాదు గదా?"

"లాజర్‌ను నేనే, తనే లాజర్ అని రుజువు చెప్పటానికెవరయినా ఉన్నారేమోనని యువకుడు చుట్టూ చూడ సాగాడు-

"సరే యీ ఉత్తరము తీసుకో, నిన్ను మరీ మరీ అడిగానని చెప్పుతున్నది", అన్నాడు రైతు-

"ధన్యవాదాలు, అన్నాడు యువకుడు. మరుక్షణంలోనే ఉత్తరంచించి చదవ సాగాడు- అతను అవతలి వైపు తిరిగి ఉండటంచేత అతని ముఖము చూడలేక పోయాను-గంటమ్రోగింది-

బండికదిలి వెళ్ళిపోతూ ఉంటే యువకుడు చెయ్యి ఊపుసాగాడు-

కొద్ది రోజుల తర్వాత తిరుగు ప్రయాణంలో నేను వస్తున్నాను-

అటేలెమ్మిచెవో స్టేషన్- తెల్ల జ్లాజు, నీలిరంగు స్కర్టువేసుకొన్న యువతి కూడా కనబడ్డది- రైలు బండి కిటికీలవైపు చూస్తున్నది-

"ఓ అమ్మాయ్, ఇదుగోనీకు ఉత్తరం" అని యెవరో గట్టిగా కేకవేసారు- ఒక కిటికీవద్ద కూర్చొన్న నడివయస్సు మనిషి చేతిలో ఉత్తరము పట్టుకొని ఊపుతున్నాడు-

"లిడియానీ పేరేకాదూ? జులైవో నుంది యెవరోనీకు ఉత్తరం పంపించారు.

యువతి కిటికీ దగ్గరికి వచ్చింది- ఉత్తరం పుచ్చుకొని ఉన్నమనిషి ఆశ్చర్యముతో చూడసాగాడు. యెంతో ఆత్రంతో ఆమె ఉత్తరము అందుకొన్నది-

"ధన్యవాదాలు- తమకు కృతజ్ఞురాలినయి ఉంటాను".

అతడు ఆమెవైపు చూస్తున్నాడేదో విషయం గురించి ఆలోచిస్తూ యిలా అన్నాడు.

"అబ్బే యేమీలేదు. "ఎప్పుడూ ప్రయాణం చేస్తుండే మాకుయిలాంటివి అలవాటయి పోయాయి. ఆ అబ్బాయి ఉత్తరం తీసుకోమని అడిగాడు- సరేనన్నాను ఇందులో కష్టమేమిటి

పనియేమన్నది? నేను అడిగానని చెప్పుమన్నాడు-

బండికదిలింది- యువతి ఉత్తరాన్ని గట్టిగా చేతిలో పట్టుకొనినిలబడ్డది- కుడివ చెయ్యి గాలిలో ఊపుతున్నది- ఆమె రూపం అంతకంతకూ చిన్నదయి పోతున్నది- ఉత్తరము అందించిన మనిషి కూడా చెయ్యిఊపుతున్నాడు-

ప్రక్కకిటికీవద్ద యిద్దరు మాట్లాడుకొంటున్నారు-

"వంతులమ్మకు ఉత్తరం వచ్చింది- ప్రతిరోజు ఉత్తరాలు ఇలా వస్తూనే ఉంటాయి- ఒకరి కొకరు దూరమై పోవటంవల్ల బండిలో రోజూ ఉత్తరాలు పంపించుకొంటుంటారు-

"ఇంతకూ మూడు గంటల ప్రయాణం, అయినా ప్రేమంటే అలాంటిది-

యువతి యిక కనబడటములేదు- కాని ఉత్తరం అందించిన నడివయస్సు మనిషి యేదో ఆలోచిస్తూ అలానే కూర్చొని ఉన్నాడు.

నేనుకూడా వెనక్కిచూస్తున్నాను- యువతి కనబడటంలేదు. బండి శరవేగంతో వెళ్లిపోతున్నది.

నాకు కూడా అలాంటి ఉత్తరాలు రావాలని, "నువ్వే నా లాజరువు" అని యెవరయినా అడిగాలని అనిపించింది-

బహుశ ఉత్తరం తెచ్చిన మనిషి కూడా అలానే ఆలోచిస్తున్నాడేమో.

ఎదురు గాలిని చీల్చుకొంటూ మా బండి ముందుకు ఉరుకు తున్నది.

—సిమియోన్ ప్రవ్వరోవ్

[శివ పేజీ తరువాయి]

ఒకేవిధమైన పుట్టకురుపుతో బాధపడే రోగులకు ఈ చికిత్స చేసినప్పుడు ఒకరికి పనిచేసి, మరొకరికి పనిచేయక పోవటానికి గల కారణం ఏమిటి? ఈ ప్రశ్న డాక్టర్లను తికమక పెడుతున్నది-

ఏదో ఒకవద్దతి చికిత్సమూలముగా మాత్రమే ఆ వ్యాధి పూర్తిగా తగ్గిపోదని పుట్టకురుపును గురించి పరిశోధించేవారిలో చాలామంది ఈ నాడు భావిస్తున్నారు- రెండు మూడు రకాల చికిత్సలతో అది తగ్గిపోవచ్చునని వారి విశ్వాసం- వీటిలో పెర్ ప్యూషన్ ఒకటిగా ఇప్పుడు కనిపిస్తున్నది-



నేటి నుండి:

వరలక్ష్మీ పిక్చర్స్‌వారి
దక్షయజ్ఞం
(తెలుగు)

తా: ఎన్.టి. రామారావు, దేవిక, ఎస్. వి. రంగారావు, కన్నాంబ, వాగయ్య, బాలకృష్ణ, పద్మనాభం, రాజశ్రీ, మీనాకుమారి.

రీగల్ - బైరతాబాద్
శ్రీకాయ్- బోల్వారమ్
ఆటలు: 2-30, 6-00, 9-30.

26 వ వారం
సుబోధ్ ముఖర్జీ వారి
జంగ్లీ (ఈస్ట్‌మ్యాన్ కలర్)

తా: షమ్మీకపూర్, సైరాబాను.
నిర్మాత, దర్శకుడు: సుబోధ్ ముఖర్జీ.
సంగీతం: శంకర్ - జైకిషన్
అఖరు వారం
సుల్‌షాద్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30
7 వ వారము.
అమర్ ధాయా చిత్రమందిర్ బాల్కా.
6 వ వారం!
చంద్రకాంత్ - రాయ్‌మూర్
మరియు సైదియా- బైరంగాబాద్
—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

ఆయుర్వేద ఇంజక్షన్లు
ఆధునిక పరికరములతో శాస్త్రీయముగా మా లేబొరేటరీలలో తయారైన ఆయుర్వేద ఇంజక్షనుల స్యాటలాగు వైద్యులకు ఉచితం.
ఇండియన్ మెడిసిన్ హౌస్,
విజయవాడ-2.

8 వ సంయుక్త వారం
కుటుంబమును సంతోషసాగరములో ముంచిన భారత శ్రీ పవిత్ర గాథ
రాజశ్రీ ప్రొడక్షన్స్
ఆరతి

తా: అశోక్‌కుమార్, మీనాకుమారి, ప్రదీప్‌కుమార్, శశికళ.
రాయల్ - హైదరాబాద్
మినర్వా- సికింద్రాబాద్
ఆటలు: 3-00, 6-15 మరియు 9-30.
మరియు
స్టేట్ - బైరంగాబాద్
తీరందాజ్ - గుల్బర్గా
దీపక్ - లామార్

18 వ సంయుక్త వారం!
బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్:
భీష్మ

రాహత్ మహల్
ముషీరాబాద్
విజయలక్ష్మి- అమీర్‌పేట్
ఆటలు: 2-30, 6-00, 9-30.
9 వ వారం:
మార్కండేయ- వరంగల్
శ్రీ వెంకటలక్ష్మి తీరందాజ్
ఖమ్మం కరీంనగర్
—పూర్ణా రిలీజ్.

3 వ మహత్తర వారం
నిటి పిక్చర్స్:
వహ్వా క్యాబాత్ హై

తా: షమ్మీకపూర్, మీనాయ్, నిషి, కె.ఎన్. సింగ్, అభిభట్టాచార్య, మోహన్ శోటి, మారుతి.
నిర్మాత & దర్శకుడు: హరివాలియా
సంగీతం: రోషన్
ప్యాలెస్
హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
మరియు లక్ష్మీ- గుల్బర్గా
—రూపం పిక్చర్స్ విడుదల.

4 వ మహత్తర వారం
శ్రావ్యమైన సంగీతమునిచ్చే నిపుణులు: శంకర్ జైకిషన్.
ప్రకాష్ పిక్చర్స్:
హరియాలి-ఔర్-రాస్తా

దర్శకత్వం: విజయ భట్.
నిర్మాణం: శంకర్ భాయ్‌భట్
తా: మాలాసిన్హా, మనోజ్‌కుమార్, శశికళ, హెలెన్, ఓంప్రకాష్.
బసంత్ హైదరాబాద్ ఫోన్: 84472
ప్యారడైజ్ సికింద్రాబాద్ ఫోన్: 72864
ఆటలు: 3-15, 6-15, 9-30.
ఫేమస్ పిక్చర్స్ రిలీజ్.

సాగరసంపద పరిశోధన

పరిశోధకులు సదా పర్యటిస్తూనే ఉంటారట

కీల్ (డాడ్) జూన్ 16

పశ్చిమజర్మనీలో కీల్ విశ్వవిద్యాలయానికి అనుబంధించి ఒక సముద్ర విజ్ఞానసంస్థ వుంది. పశ్చిమ జర్మనీలో కీల్ మహానగరంలో యీ సంస్థకు చెందినభవనాలున్నాయి. కీల్ సముద్ర విజ్ఞానసంస్థ ప్రపంచ ఖ్యాతి చెందినది. ఇందు "ప్లాంక్టన్" అను సముద్రపు పాచిని గూర్చి ప్రత్యేక పరిశోధనలు జరుగుతున్నాయి. 14 గురు పరిశోధకుల బృందానికి నాయకుడు డాక్టరు జాహనీస్ క్రే.

"పరిశోధక బృందంలో ఎవరో ఒకరు ఎప్పుడూ బయట అంటే ఏవేవో జాలాలలో నో లేదా ఆస్ట్రేలియా తీరాంతర ప్రదేశంలో నో అన్వేషణలు జరుపుతూవుంటారు. పైగా తిరగడం మానృత్తిలక్షణం" అని డాక్టర్ క్రే అన్నారు. అయినా యీ పరిశోధనా పర్యటనలు చాలాఖర్చుతో కూడినవని అని కూడా ఆయన పేర్కొన్నారు. పైగా తిరిగేటప్పుడు పరిశోధకులకు సుఖంవుండదు పరికరాలు, పనికూడ కష్టసాధ్యమైనది. ప్రత్యేకమైన పరికరాలతో అగాధ సముద్రాలనుండి చాలా మచ్చులు సేకరించవలసి వుంటుంది ఒక్కొక్కప్పుడు 88,000 అడుగుల సముద్రగర్భంనుండి మచ్చును సేకరించాలి. సముద్ర విజ్ఞాన పరిశోధనలలో సేకరించిన మచ్చులు ఉపయోగిస్తారు. పరిశోధనా వౌకలందున్నూ ప్రయోగశాలల్లోనూ, ఇతర ప్రయోగశాలల్లోనూ వీటినిగూర్చి కూలంకషమైన పరిశీలనలు చేస్తారు. ఒక్కొక్కసారి పరిశోధనా ఫలితాలు తేలడానికి పదేళ్ళుకూడా పట్టవచ్చును. ఒక లిటరు సముద్రపు నీటిలో వేలకొలది కణాలుంటాయి వీటినివడగట్టి పెడతారు. ఇక మిగిలింది ద్రవ్యరూపం కాదు కణప్రమాణంగల పరికర సహాయంతోను, ఎలక్ట్రికల్ మీటరుసహాయంతోను సముద్రపు నీటిలోగల ఉప్పు, ఆక్సిజన్, భాస్వరం, నూనెపదార్థములు, క్లోరోఫిల్ ఇత్యాది ద్రవ్యాలు ఎంతెంతున్నాయో కనిపెడతారు యీ పరిశీలనలు కీల్ ప్లాంక్టన్ ప్రయోగశాలలో డాక్టరు క్రే అధ్వర్యాన్న జరుగుతున్నాయి. పరిశోధనాఫలితాలు అనేక రేఖాపటముల రూపంలోకూడావుంటాయి. లోతునీరు పైనీరు మార్చివల్ల ప్లాంక్టన్ పాచి పొందకవుండునని యీ రేఖాపటాల వల్ల తేలింది. ఈమార్పు ఋతువులపై కూడా ఆధారపడియుండును. ప్లాంక్టన్ పుష్కలముగా వున్నచోట చేపల పంట సమృద్ధిగా వుంటుందని శాస్త్రజ్ఞుల అభిప్రాయం అయితే మహాసముద్రాలలో అక్కడక్కడమత్స్యరహితమైన ఎడారివంటి ప్రదేశాలు వుండడం కూడాకద్దు అట్టి అగాధపు లోతాంబట సాగాసో సముద్రం- పశ్చిమ ఇండియాదీవులకు మధ్యఉన్నది. యీ ఎడారిలో ప్రతిరోజు సాయంకాల సమయంలో ప్లాంక్టన్ పాచి నీటి పైభాగానికి వచ్చి పగటిపూట లోతునీటిలోనికి వెళ్ళిపోవడం కద్దు యీవిషయం ప్రతిధ్వని శబ్ద సహాయముతో కీల్ పరిశోధకబృందం కనుగొన్నారు. దీనిబట్టి ప్లాంక్టన్ దొరికే చోట్లలోనే ఇక చేపలు పుష్కలముగా దొరుకుతాయన్న నిష్కర్షకు డాక్టరు క్రే వచ్చేశారు. ఇట్టి ప్రాంతాల్లో చేపలవేట కూడా తేలిక.

సాగరసంపదను గూర్చి జర్మను విజ్ఞానులు చేస్తున్నకృషి చేపల పరిశ్రమకేగాక మానవాళి ఆహార పోషణ సమస్యను పరిష్కారం చేస్తుందని అభిజ్ఞుల అభి. సముద్రంలో పోయేదేమీ లేదని డాక్టరుక్రే ఊహ. దీనికి కారణము మహాసముద్రములో అపకృష్టం లభ్యతక్కువ. సముద్ర గర్భ మట్టం పడాదికి మేటవేసేది మిల్లిమీటరులో సహస్రభాగంకంటే కూడా తక్కువయే. మహాసముద్రం నుండి మనం తీసుకునేదికూడా బహు తక్కువ. అది మొత్తం చేపలపంటలో 0.1 శాతంకంటే తక్కువ. సముద్రగర్భస్థ జీవకోటి గూర్చియు. సాగర సంపద ముందు ముందు మనమెలా వినియోగించుకోవడం అన్నవిషయంపై డాక్టరు క్రే ఆధ్వర్యంపరిశోధనలు జరుపుతున్నారు.

(యు.పి-యస్-)



హైదరాబాదు-ఎ

19 జూన్ సోమవారం

405.4 మీ (740 కిలోసైకి)

ఉ: 6-30 సుప్రభాత్. 6-35 భక్తి రంజని- ముకుందమాల, 6-55 వార్తలు సమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ. 7-30 ప్రభుదేవ్-సర్దార్ ఖయాల్ దేశ్, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ- రాగ్ బహార్, 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే). 1-00 టి-వి- సుబ్రహ్మణ్య శాస్త్రి 1.30 విశ్వ విద్యాలయాలకు, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వార్తకులను, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఆంగ్లములో, 6 25 కరంజ కార్యక్రమము (హిందీ), 7-00 తె-వా, 7-15 సోత్-ఓ సాత్: మీర్ కృతులు కె ఎం బేగ్, 7-30 ఎస్-వి-పార్థసారథి, టి.గురు రాజస్వ: వయొలిన్, వి-ఎస్- లక్ష్మీ నారాయణస్: మృదంగం (అనంతపురములో ఆహూతుల సమక్షమున జరిగిన కచేరీ), 8-55 ఢిల్లీ నుండి రిలే 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 కన్నెరపాని సంగీత రూపకము (మదరాసు నుండి రిలే). 10 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసైకి)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వలె. 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసైకి)

8-00 హైదరాబాద్ ఎవలె, 8-45 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకి)

మ: 12-30 హైద్రాబాద్ ఎ వలె. 2-00 టి.వి- సుబ్రహ్మణ్య శాస్త్రి. 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకి)

సా: 6-00 హైద్రాబాద్ ఎవలె 7-15. గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-15 యుగంధర పరిషత్ శాఖినయం (విజయవాడ నుండి రిలే). 9-30 హైద్రాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసైకి)

ఉ: 6-30 సుప్రభాతం. 6-35 భక్తి రంజని, 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము- నేలం విజయరాఘవాచారియన్ వీణగము ఫిల్మ్ సంగీతము, చారిత్రిక దృష్టిలో ఐక్య భారతము, మహాత్మ్యదీయ యుగం- ప్రసంగము 1-00 ఎన్-సి-వి జగన్నాథాచార్యులు 1-30 విశ్వ విద్యాలయాలకు, 1-00 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వార్తకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము. ఫిల్మ్ గీతము, గ్రామ కచేరీ: రోడ్లు- వాటి అభివృద్ధి సంభాషణ, విజ్ఞాన తరంగాలు, వచ్చే మాసానికి రైతులకు సూచనలు, దొంగలున్నారు జాగ్రత్త, మిరప తెగుళ్ళ నివారణ, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. ఫిల్మ్ గీతము, విశేషాలేమిటి? చేయంగల విన్నపాలు, 7-30 సంగీత కచేరీ, 8-55 పార్లమెంటులో నేడు. 9-00 ఆం-వా. 9 15 యుగంధర పరిషత్ శాఖినయం (కీ.శే వేదము వెంకటరాయశాస్త్రి ప్రభావతీ ప్రద్యుమ్న నాటకము నుండి), అభినేత నిరామమోహన రావు. 9-30 కన్నెరపాని సంగీత రూపకము, 10.30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

వరంగల్ నుండి శాసన మండలికి శ్రీ లక్ష్మారెడ్డి యెన్నిక

వరంగల్, జూన్ 16

వరంగల్ స్థానిక సంస్థల నియోజకవర్గంనుండి ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి ప్రస్తుత కాంగ్రెసు ఎం ఎల్. సి. శ్రీ ఇ. లక్ష్మారెడ్డి ఎన్నికయ్యారు శ్రీ లక్ష్మారెడ్డికి 75 ఓట్లు రాగా ప్రత్యర్థి శ్రీ రామోదర రెడ్డికి 68 ఓట్లు లభించాయి.

రేడియో, ఎలక్ట్రానిక్సు పరిశ్రమలు

పరిశీలనకై తొమ్మిది మంది భారతీయ సాంకేతికుల అమెరికా పర్యటన

న్యూఢిల్లీ జూన్ 16

రేడియో, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు పరిశీలించేటందుకు నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ తరపున అమెరికాలో పర్యటనకు శనివారమునాడు న్యూఢిల్లీనుంచి బయలుదేరి వెళ్ళిన తొమ్మిదిమంది 11 న న్యూయార్కు చేరారు. అధునిక ఉత్పత్తి విధానాలు, పరిశోధనల ఫలితాల ఆచరణను, పరిశ్రమ విధానాలను పరిశీలిస్తూ వారు అమెరికాలో 6 వారాలు, జపాన్‌లో 2 వారాలూ పర్యటిస్తారు. వారి పర్యటనను ఇండియాలో అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సహాయసంస్థ ఏర్పాటు చేసింది.

రేడియో ఎలక్ట్రానిక్స్ పరికరాలు తయారుచేసే ప్రముఖ సంస్థల అధికార్లతో ఈ పరిశీలకబృందం సమ్యులు చర్చలు జరుపుతారు వీరి పరిశీలనలు, అనుభవాలు, అభిప్రాయాలను నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిలు తర్వాత ప్రచురిస్తుంది.

ఈ బృందంలో శ్రీయుతులు ఎన్-జాలనుంచనమ్. (డైరక్టర్ అండ్ చీఫ్ ఇంజనీర్ ఈస్టన్ ఎలక్ట్రానిక్స్, ఫరీదాబాద్ వాయికుడు), బి- ఎస్-ప్రకాశ్, రేడియోవర్క్సు మేనేజర్ (మెసర్స్ రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ. లిమిటెడ్ బెంగుళూరు). ఎస్- డి-మణి. (సీనియర్ ఇంజనీర్, రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఇండియన్ టెలిఫోను ఇండస్ట్రీస్ లిమిటెడ్, బెంగుళూరు) హెచ్- ఎమ్- భట్నాగర్, (టెక్నికల్ మేనేజర్, నేషనల్ ఎలక్ట్రో రేడియో అండ్ ఇంజనీరింగ్ కంపెనీ, బొంబాయి-) జి- ఎస్- బొలీనా (ఇంజనీర్ ఇన్‌చార్జి అండ్ పార్టనర్, జి- డబ్ల్యు- జాకర్ అండ్ కంపెనీ, జలంధర్-) జి పి- కాటిస్థా (ఇంజనీరింగ్ వర్కర్ల అసోసియేషన్. బొంబాయి-) వాగ్వేశ్వరన్, (చీఫ్ ఇంజనీరు అండ్ పార్టనర్, రీసా కంపెనీ మద్రాసు- ఆర్- ఎస్- మిటల్, (అసిస్టెంట్ ఫ్యాక్టరీ మేనేజర్ ఫిలిప్స్ రేడియో ఫ్యాక్టరీ, కలకత్తా) ఎ ప్రభాకరరావ్, (మేనేజింగ్ డైరెక్టర్ అండ్ టెక్నికల్ ఎడ్వయిజర్, మాడరన్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, కటక్.) వున్నారు.

—....

సైనికదళాల వైద్య కళాశాల

ఎం. బి. బి. ఎస్. పరీక్షకు ఇతర విద్యార్థులకు శిక్షణ

న్యూఢిల్లీ, జూన్ 16

ఇప్పటివరకు పోస్టుగ్రాడ్యుయేటు శిక్షణ, పరిశోధన సన్నిహితంగా ఉన్న పూనాలోని సైనిక దళాల వైద్యకళాశాలలో ఈ సంవత్సరంనుంచి ఎమ్.బి. బి. ఎస్. పరీక్షకు శిక్షణఇచ్చే నిమిత్తం కూడా విద్యార్థులను తీర్చుకొంటారని, ఈ యిందుకు సంబంధించిన మొదటి కోర్సు 1962 జూలై మాసంలో ప్రారంభం జాగలదని రక్షణమంత్రిత్వశాఖ ఒక పత్రికాప్రకటనలో వెల్లడి చేసింది. ఆ ప్రకటనలో ఇంకా ఇలా ఉన్నది.

ఈ కళాశాలలో ప్రతిసంవత్సరము 120 మంది విద్యార్థులను చేరుకొంటారు. ఇందుకుమిత్తం ఈ కళాశాలను పూనా విశ్వవిద్యాలయం ఆ జమాయిషీకిందకు తీసుకొని రావడానికి ఉద్దేశిస్తున్నారు: భారత పౌరులందరికీ ఇందులో ప్రవేశార్హత ఉన్నది ఇందులో చేరగోరే అభ్యర్థులకు లిఖిత, మౌఖిక పరీక్షలు జరుగుతాయి. ఈ కళాశాల విద్యార్థులందరికీ హాస్టల్ సౌకర్యం కలుగజేస్తారు. ఈ కాలేజిలో చేర్చుకొన్న విద్యార్థులలో సగం మంది వైద్య విద్యార్థి సైనిక దళాల వారుంటారు. వీరికి నెలకు రూ 75 ల నుంచి రూ 100 లు వరకు విద్యార్థి వేతనంకూడా ఇస్తారు. వీరు కాలేజి జీతం కూడా కట్టనక్కరలేదు. చదువు పూర్తి అయినతర్వాత వీరు సైనిక దళాల వైద్య సర్వీసులో పనిచేయవలసి ఉంటుంది.

తెలంగాణ తూర్పు ఉపాధ్యాయ నియోజక వర్గం

పోటీ నుండి నల్గురిలో యిద్దరి ఉపసంహరణ

వరంగల్, జూన్ 16

శాసన మండలికి తెలంగాణతూర్పు ఉపాధ్యాయ నియోజకవర్గము నుండి జరుగనున్న ఉపయెన్నికకు రంగంలో ఇక్కడ ఇద్దరే మిగిలారు. నలుగురు అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలుచేయగా శ్రీ కె. నాగేందర్ రావు మరొక అభ్యర్థి ఉపసంహరించుకున్నందున యిపుడు పోటీ శ్రీ వి. నరసింగ్ రావు-కె. సుందర రామారావుమధ్య యుంటుంది. శ్రీ నరసింగరావును ఉపాధ్యాయ సంఘ కౌన్సిల్ బలపరచినా చాలామంది సంఘసభ్యులు వ్యతిరేకిస్తున్నారు.

రేడియో, ఎలక్ట్రానిక్సు అపరిష్కృత కౌలుదారీ కేసులు

ప్రత్యేకాధికారిని నియమించి పరిష్కరించుటే యుచితమని

పలువురి భావన

(మా. వి-)

నల్గొండ, జూన్ 16

ప్రభుత్వం కొంతకాలానికి పూర్వమే రక్షిత కౌలుదారీ శాసనాన్ని రూపొందించి అమలులోకి తెచ్చింది ఈ శాసనాన్ని అనుసరించి రక్షిత కౌలుదార్లకు కొంత అనుకూలత యేర్పడినది. అప్పటి ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రులు 28-12 62న వాడ్రాట్ పల్లిలో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రభుత్వానుమతి పొందక రక్షిత కౌలుదార్లను భూములనుండి బేదఖలు చేయగూడదని, అలాచేసిన వారు జరిమానాలకు, శిక్షలకు పాత్రులవుతారని హెచ్చరించి యున్నారు. కాని నల్లగొండ జిల్లాలో అక్కడక్కడ భూస్వాములచే ప్రభుత్వానుమతిని పొందకుండా అక్రమంగా భూములనుండి బేదఖలు జరిగిన రక్షిత కౌలుదార్లు కొందరు ప్రభుత్వం రూపొందించిన శాసనాన్ననుసరించి తమకుగల హక్కులకు రక్షణ ఏర్పడవచ్చునని శాసనముతో తహశీలు కార్యాలయంలో అర్జీలను దాఖలు చేయడం జరిగినది ఈ అర్జీలను విచారణ చేయడములో అంతులేని జాప్యం జరుగుచున్నట్లుగా తెలియుచున్నది. ఫలానారోజున తహశీలు కార్యాలయములో విచారణకు పేషీ ఏర్పాటైనదని తెలుసుకొని బేదఖలుకు గురికాబడిన కౌలుదార్లు ఏ విధంగానో తహశీలు కార్యాలయానికి చేరుకొనగా మరుసటిదినంలోనే పేషీ వాయిదాపడినట్లు తెల్పబడటం, ఇదేవిధంగా కొన్ని సంవత్సరాల తరబడి వాయిదా పడటంలో కొందరు కౌలుదార్లు తాము, ఎదుర్కొంటున్న పరిస్థితులను అప్పటి ఉపముఖ్యమంత్రులకు తెల్పుకోవడం జరిగినది. సంవత్సరాల తరబడి కేసులను పరిష్కరించక వాయిదా వేయటములో నిరుపేదలయిన కౌలుదార్లు కడుపేద లగుచున్నారే కాని వేరు ఏమియూ లేదు.

ఈవిధంగా వాయిదాలువేయుటకు కారణమేమిటాయని పరిశీలించిన రివెన్యూ అధికారులు ఎల్లప్పుడు అత్యవసరమయిన పరిస్థితులలో అనగా భూమిశిస్తులవసూళ్ళు, ఇవిపోగా పంచాయతీల యెన్నికలు అనికాగా తశాలికాయల వసూళ్లు అనంతరము జమాబందీ మొదలగు పనులలో నిమగ్నులుయుండటమే ఇందుకు ప్రధానకారణమని ఊహించబడుచున్నది.

ప్రభుత్వం కౌలుదారీ సమస్యను పరిష్కరించేటందుకు జిల్లా స్థాయిలో ఒక ప్రత్యేకాధికారిని నియమించిన పండ్లతరబడి అపరిష్కృతంగా యున్న కౌలుదారీ కేసులు పరిష్కారంకాగలవని భావించబడుచున్నది.

—...

అమెరికాచే 19వ అణ్వస్త్రపేల్పు

వాషింగ్టన్, జూన్ 16

అమెరికా 19 వ అణ్వస్త్రమును నిన్న పేల్చిందని అణుశక్తి కమిషన్ ప్రకటించింది.

....—

గోవాలో వర్షాలవల్ల రాకపోకల కంతరాయం

పాంజిమ్, జూన్ 16

ఈ వారాంతమున గోవాలో: పరిశీత వర్షాలవల్ల పెక్కు ప్రాంతాలలో రాకపోకలకు అంతరాయమేర్పడిందని యిచటికి సమాచార మందింది.

పోర్చుగీసులు వంతెనలను ధ్వంసమొనర్చిన చోట్లలో శాలినకక వారు వాహనాలు దాటిపోవుటకు వీలుండేదట. కానివర్షాలవల్లఅట్టిచోట్ల భూమి విపరీతంగా కోయబడి రాకపోకలకు యిబ్బంది యేర్పడిందట.

4 వ మహత్తర వారం
మొదటి వారం వసూలు మొత్తం
హైద్రాబాద్, సికింద్రాబాద్‌లలో రు: 46 1 /42 న. పై.
వరంగల్ రు: 15585/92 న. పై.
నిజామాబాద్ రు: 9383/67 న. పై.
ఇప్పటికి 91,000 ప్రేక్షకులు చూచియున్నారు.
విజయా వారి:
గుండమ్మ కథ (తెలుగు)



దర్శకత్వం: కె. కామేశ్వరరావు బి. ఏ.
నిర్మాతలు: నాగిరెడ్డి మరియు చక్రపాణి.
తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.
ప్రభాత్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-15, 9-30 గం:
ప్రభాత్ టాకీస్‌లో ఉ: 10-00 గం: మండి మ: 12-00 గం: వరకు మరియు ఆటలసమయములందు అడ్వాన్సు బుకింగ్ అలనించకండి.
2 వ వారం:
రామా- వరంగల్ మోహన్- నిజామాబాద్
—విజయ విడుదల.

త్వరలో విడుదల
జీవితంలో మరువరాని మహత్తర గాథాచిత్రం
గురుదత్ ఫిలిమ్స్ (ప్రయివేట్) లిమిటెడ్ సమర్పించు...
సాహెబ్ బీబీ-గులాం

దర్శకత్వం: అబ్‌రార్ అల్వీ
సంగీతం: హేమంత్‌కుమార్
లిరిక్స్: షకీల్
తా: మీనాకుమారి, గురుదత్, రెహమాన్, షహీదారెహమాన్, నజీర్ హుసేన్, మినోముంతాజ్, ధుమల్.
తేది, థియేటర్లకై నిరీక్షించండి.
డిస్ట్రిబ్యూటర్స్: సంగీత్ ఫిలిమ్స్.

నేటి రాత్రి నేటి రాత్రి
బెర్లిన్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవమునకు ఎన్నికైన చిత్రం
దేవీ ఫిలిమ్స్ వారి:
మురిపించే మువ్వలు
పూర్తి టెక్నికలర్ తెలుగు చిత్రం (లండన్)
నిర్మాత, దర్శకుడు: ఎమ్. వి. రామన్.
తారాగణం: పద్మిని, జెమినీగణేశన్, కుచలకుమారి, కుమారి కమల, సారంగపాణి.
దీపక్ మహల్ హైద్రాబాద్ చిత్రా సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30 గం:
—నవయుగ విడుదల.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖ

ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వపాలిటెక్నిక్‌లు, మైనింగ్ సంస్థలు ప్రభుత్వ సిరమిక్ ఇన్‌స్టిట్యూట్ (గూడూరు) లలో 1962 - 63 సంవత్సరానికి డిప్లొమా కోర్సులకు ప్రవేశం.

I (ఎ) నివాసపు సర్టిఫికెటు, విద్యా తదితర అర్హతలుగల అభ్యర్థుల నుండి ఆంధ్ర ప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖ పరిపాలనాధికారత్వం క్రింద ఉన్న వ్యవస్థలలో ఆటోమొబైల్ ఇంజనీరింగ్ పోస్టు - డిప్లొమా కోర్సుకు మొదటి యేడాది డిప్లొమా కోర్సులకు ప్రవేశానికై దరఖాస్తులు కోరబడుతున్నాయి. ఆంధ్ర ప్రాంతంలో నివసిస్తున్న అభ్యర్థులు ఆంధ్రా ప్రాంతంలో ఉన్న వ్యవస్థలో ప్రవేశానికి మాత్రమే దరఖాస్తులు పెట్టుకోడానికి అర్హులు. అలాగే తెలంగాణ ప్రాంతంలో నివసిస్తున్న అభ్యర్థులు తెలంగాణ ప్రాంతంలో ఉన్న వ్యవస్థలలో ప్రవేశానికై దరఖాస్తులు పెట్టుకోవాలి. ఆయా కేసులలోను కోర్సులలోను యీ నిబంధన వర్తించని ప్రత్యేకతలుంటే మాత్రం యీ నిబంధన వర్తించదు.

(బి) ఆంధ్రప్రదేశ్ యేర్పాటుతో ఆంధ్ర - తెలంగాణ ప్రాంతాలకు బదిలీ అయివచ్చిన రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కుమారులు, కుమార్తెలుమున్నగు వారు కూడా ఆయా ప్రాంతాలలోని వ్యవస్థలలోని సీట్లకై దరఖాస్తులు పెట్టుకోవచ్చు.

(సి) రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు కాకపోయినా ఆంధ్రప్రాంతానికి బదిలీ అయి ఆ ప్రాంతంలో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వోద్యోగులుకూడా ఈ వ్యవస్థల్లో ప్రవేశానికి దరఖాస్తులు పెట్టే సందర్భంగా ఆంధ్ర ప్రాంతంలో నివసించే వారుగానే పరిగణింపబడుతారు అయితే ఆ ప్రాంతంలోని యితర పెద్దూళ్లు పుట్టినూళ్లు, పెద్దూళ్లు తెగలు, వెనుకబడిన తరగతులు. మున్నగు ఇతర అభ్యర్థులతోపాటు మెరిట్ ప్రాతిపదికపై ప్రవేశానికై పోటీ నిలవాల్సి ఉంటుంది.

పైన పేర్కొనబడిన I (బి) (సి) వర్గాలకు చెందిన అభ్యర్థులు వేటికి సర్టిఫికెట్లు అవసరవవుతాయో గమనించాలి. అభ్యర్థుల తల్లిదండ్రులు పనిచేసే శాఖల్యాలయాల అధిపతుల నుండి ఆయాజిల్లాల్లోని తమ శాఖల్యాలయాల్లోనే యీప్రవేశాన్ని కోరే సమయానికి వారు పనిచేస్తున్నారని I (బి); (సి) వర్గాలకే వారు చెందినవారనీ సర్టిఫికెట్లు అవసరవాలి. తెలంగాణ ప్రాంతంలోని వ్యవస్థల్లో సీట్లకై దరఖాస్తులు పెట్టే అభ్యర్థుల తలిదండ్రులు కేంద్ర ఉద్యోగులైనప్పటికీ వారి పిల్లలకు ఇవ్వబడే రియాయితీలు వర్తించవు.

II రాష్ట్రములోని ఒక ప్రాంతములో నివసిస్తూ మరో ప్రాంతములోని వ్యవస్థల్లో గల సీట్లకై దరఖాస్తులుచేసే అభ్యర్థుల విషయంలో యీ దిగువ విధంగా రిజర్వేషన్ ఉంది:

వరుస సంఖ్య	ఇన్‌స్టిట్యూషన్‌లోని కోర్సు	రిజర్వు అయిన సీట్లసంఖ్య
1.	కాకినాడలోని ఆంధ్రా పాలిటెక్నిక్‌లో రేడియో ఇంజనీరింగులో లైసెన్సియేట్.	తెలంగాణా ప్రాంత అభ్యర్థులకై 5 సీట్లు.
2.	కాకినాడ ఆంధ్రా పాలిటెక్నిక్‌లోని ఫిషరీస్ టెక్నాలజీ-నావిగేషన్ లైసెన్సియేట్.	తెలంగాణ ప్రాంత అభ్యర్థులకై 4 సీట్లు.
3.	గూడూరులోని ప్రభుత్వ సిరమిక్ సంస్థ	తెలంగాణ ప్రాంత అభ్యర్థులకై పాటరీస్ - రిఫ్రాక్టరీస్‌లో 4 సీట్లు, గ్లాస్ - ఎనామిల్ కోర్సుల్లో 3 సీట్లు
4.	హైదరాబాద్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో టెలికమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ లైసెన్సియేట్.	ఆంధ్ర ప్రాంత అభ్యర్థులకై 10 సీట్లు.
5.	గూడూరు, కొత్తగూడెములోని ప్రభుత్వ మైనింగ్ సంస్థలలో మైనింగ్ ఇంజనీరింగ్ లైసెన్సియేట్.	తెలంగాణ ప్రాంత అభ్యర్థులకై గూడూరు మైనింగ్ సంస్థలో 10 సీట్లు. ఆంధ్ర ప్రాంతం వారికి కొత్తగూడెం మైనింగ్ సంస్థలో 10 సీట్లు.

III (i) రాష్ట్రములోని ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలకు ఆంధ్ర ప్రాంతములోని మూడు మండలాలు, తెలంగాణ ప్రాంతములోని మూడు మండలాలకు చెందిన సంస్థలకు ప్రవేశానికై వేర్వేరు రంగాల్లో ముద్రింపబడిన దరఖాస్తు ఫారాలు ఉన్నాయి. కాబట్టి సరైన దరఖాస్తు ఫారాల్ని పంపడానికి అనువుగా అభ్యర్థులు దరఖాస్తు ఫారాలు కోరుతూ వ్రాసేప్పుడు తామే ప్రాంతానికి ఏ మండలానికి చెందినవారో స్పష్టముగా తెలుపుతూ యీ ప్రకటనలో VIవ పేరాలో తెలుపబడిన రీతిని ఆయా ప్రిన్సిపాల్స్‌కు మాత్రమే వ్రాయాలి. దరఖాస్తుఫారం వెల 60 న. పైసలు. ప్రిన్సిపాల్స్ కార్యాలయము కౌంటర్ వద్ద నగదు రూపములో చెల్లించిగాని దరఖాస్తు ఫారము పొందడానికి వ్రాయవలసి ఉన్న ప్రిన్సిపాల్ పేట క్రాస్ చేయబడిన పోస్టల్ ఆర్డర్ పంపిగాని దరఖాస్తు ఫారం పొందవచ్చును. మనియార్డర్లుగాని. పోస్టుబిళ్ళలుగాని అంగీకరింపబడవు. దరఖాస్తు ఫారానికై పంపే ప్రతి ఉత్తరముతోను 60 న. పైసల విలువ గల క్రాసు చేయబడిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు 16వ పైన తహాల బిళ్ళ అతికించి సొంత చిరునామా వ్రాయడి ఉన్న 9"×4" సైజు కవరు పంపాలి. క్రాసు చేయబడిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు 14-6-1962 కన్న ముందు తేదీ దిగాకూడదు. ఈ పేరాలో తెలుపబడిన పద్ధతిని అనుసరించని వారి ఉత్తరాలు VIవ పేరాలో పేర్కొనబడినట్లుగా ఆయా ప్రిన్సిపాల్స్‌కే వ్రాయబడని ఉత్తరాలు గుర్తింపబడవు. ఒకసారి చెల్లించిన మొత్తము తిరిగి ఏ పరిస్థితిలోను వాపసు ఇవ్వబడదు.

(ii) ప్రతి కోర్సుకు విడి విడిగా దరఖాస్తు ఫారాలు నింపుకోవాలి.

(iii) అభ్యర్థికి రెండు ప్రాంతములో లేదా మండలములో ఉన్న వ్యవస్థలో ఒకదానికన్న ఎక్కువ సంస్థల్లో అదేకోర్సు ఉన్నప్పటికీ ఒకే దరఖాస్తు మాత్రమే ఆకోర్సు నిమిత్తము పంపుకోవాలి.

IV వ్యవస్థలు - కోర్సులు

అన్ని కోర్సులూ మూడేళ్ళ వ్యవధికలవి ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లోని పోస్టు డిప్లొమాకోర్సు మాత్రము 1 వేడాదిది.

(ఎ) ఆంధ్ర ప్రాంతం

1. ఆంధ్రా పాలిటెక్నిక్, కాకినాడ
   (ఎ) లైసెన్సియేట్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్.
   (బి) లైసెన్సియేట్ ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్
   (సి) లైసెన్సియేట్ ఇన్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్
   (డి) లైసెన్సియేట్ ఇన్ రేడియో ఇంజనీరింగ్
   (ఇ) లైసెన్సియేట్ ఇన్ ఫిషరీస్ టెక్నాలజీ నావిగేషన్
   (ఎఫ్) పోస్టు డిప్లొమా కోర్స్ ఇన్ ఆటోమొబైల్ ఇంజనీరింగ్.
2. ప్రభుత్వ పాలిటెక్నిక్, శ్రీకాకుళం
3. ప్రభుత్వ పాలిటెక్నిక్, విశాఖపట్నం
4. " విజయవాడ
5. " గుంటూరు
6. " నెల్లూరు
7. శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్, తిరుపతి
   (ఎ) లైసెన్సియేట్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్
   (బి) లైసెన్సియేట్ ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్
   (సి) లైసెన్సియేట్ ఇన్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్
8. ప్రభుత్వ పాలిటెక్నిక్, ప్రొద్దుటూరు
9. " అనంతపూర్
10. " నంద్యాల
11. ప్రభుత్వ మైనింగ్ సంస్థ, గూడూరు — లైసెన్సియేట్ ఇన్ మైనింగ్ ఇంజనీరింగ్
12. ప్రభుత్వ సిరమిక్ సంస్థ, గూడూరు
   (ఎ) పాటరీస్-రిఫ్రాక్టరీస్
   (బి) గ్లాస్-ఎనామిక్

(బి) తెలంగాణా ప్రాంతం

1. ప్రభుత్వ పాలిటెక్నిక్, హైదరాబాద్
   (ఎ) లైసెన్సియేట్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్
   (బి) లైసెన్సియేట్ ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్
   (సి) లైసెన్సియేట్ ఇన్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్
   (డి) లైసెన్సియేట్ ఇన్ టెలికమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్
   (ఇ) పోస్టు డిప్లొమాకోర్స్ ఇన్ ఆటోమొబైల్ ఇంజనీరింగ్.
2. ప్రభుత్వ పాలిటెక్నిక్, మహబూబ్‌నగర్
3. " వరంగల్
4. " నిజామాబాద్
   (ఎ) లైసెన్సియేట్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్
   (బి) లైసెన్సియేట్ ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్
   (సి) లైసెన్సియేట్ ఇన్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్
5. ప్రభుత్వ మైనింగ్ సంస్థ కొత్తగూడెం — లైసెన్సియేట్ ఇన్ మైనింగ్ ఇంజనీరింగ్.

V (i) ఆంధ్రప్రాంతంలో ఈవ్యవస్థల్లోకి అభ్యర్థుల సెలక్షన్లు అడ్మిషనుకై ఆప్రాంతం యీదిగువ మూడు మండలాలుగా విభజింపబడింది

1. ఉత్తర మండలం...శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు.
2. మధ్య మండలం...తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు
3. దక్షిణ మండలం...అనంతపూర్, చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరు జిల్లాలు.

(ii) తెలంగాణా ప్రాంతం యీ దిగువ రెండు మండలాలుగా విభజింపబడింది.

(1) నగరమండలం....ఇంటనగరాలతోకలిపి హైదరాబాద్ జిల్లా.
(2) జిల్లా మండలం ... తెలంగాణ ప్రాంతంలోని మిగిలిన 8 జిల్లాలు.

నగర మండలంలో నివసించే అభ్యర్థులు ప్రవేశానికై దరఖాస్తుల్ని హైదరాబాదులోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌కు మాత్రమే పెట్టుకోవాలి. అలాగే జిల్లా మండలంలోని వారు తెలంగాణ ప్రాంతంలోని ఇతర జిల్లాల్లో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నికులకు దరఖాస్తులు పెట్టుకోవాలి కొత్తగూడెం, గూడూరుల్లోని ప్రభుత్వ మైనింగ్ సంస్థల్లో ప్రవేశాలకు, గూడూరులోని సిరమిక్ సంస్థలో ప్రవేశాలకు - సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ పోస్టు డిప్లొమా కోర్సులకు మినహా — తెలంగాణ ప్రాంతములోని ఉభయ మండలాల అభ్యర్థులు దరఖాస్తులు పెట్టుకోడానికి అర్హులు.

VI దిగువ సుదాహరించిన ప్రకారం నిర్ణీత దరఖాస్తు ఫారములను ప్రిన్సిపాల్ నుండి పొంది అట్టి వాటిని పూర్తిచేసి రిజిస్టర్ పోస్టుద్వారా లేక వ్యక్తిగతముగా పైనపేర్కొనబడిన ప్రిన్సిపాల్ గారికి 5-7-1962 సాయం 5-0 గంటలోపు అందుబాటులో పంపవలెను.

(1) రాష్ట్రముయొక్క ఆంధ్ర ప్రాంతములోని పాలిటెక్నిక్‌లలోని సీట్లకు దరఖాస్తులు.

(ఎ) ప్రిన్సిపాల్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ విశాఖపట్నం

నార్త్ కోస్టు జిల్లా నివాసులైన అభ్యర్థులనుండి మైనింగ్ ఇంజనీరింగ్‌లో లైసెన్సియేట్ మరియు గూడూరులోని గవర్నమెంట్ సిరమిక్ ఇన్‌స్టిట్యూట్ కోర్సులలో తప్ప మిగతా అన్ని కోర్సులకు.

(బి) ప్రిన్సిపాల్, ఆంధ్రా పాలిటెక్నిక్, కాకినాడ.

సెంట్రల్ జోన్ నివాసులైన అభ్యర్థులనుండి మైనింగ్ ఇంజనీరింగ్‌లో లైసెన్సియేట్ మరియు గూడూరు గవర్నమెంట్ సిరమిక్ ఇన్‌స్టిట్యూట్‌లలో కోర్సులు మినహా మిగతా అన్ని కోర్సులకు.

(సి) ప్రిన్సిపాల్, శ్రీవేంకటేశ్వర గవర్నమెంట్ పాలిటెక్నిక్ తిరుపతి.

సదరన్ జోన్ నివాసులైన అభ్యర్థులనుండి మైనింగ్ ఇంజనీరింగ్‌లో లైసెన్సియేట్ మరియు గూడూరు గవర్నమెంట్ సిరమిక్ ఇన్‌స్టిట్యూట్‌లలోని కోర్సులు మినహా మిగతా అన్ని కోర్సులకు.

(2) రాష్ట్రముయొక్క తెలంగాణ ప్రాంతములోని పాలిటెక్నిక్‌లలో సీట్లకు దరఖాస్తులు

ప్రిన్సిపాల్, గవర్నమెంట్ పాలిటెక్నిక్, హైదరాబాద్.

రాష్ట్రముయొక్క తెలంగాణ ప్రాంతములోని జిల్లాల జోన్లతోనవా నగరముల జోన్ల నివాసులైన అభ్యర్థులనుండి మైనింగ్ ఇంజనీరింగ్‌లో లైసెన్సియేట్ మరియు గూడూరు గవర్నమెంట్ సిరమిక్ ఇన్‌స్టిట్యూట్ కోర్సులు మినహాయించి మిగతా అన్ని కోర్సులకు.

(3) గూడూరు మరియు కొత్తగూడెం, గవర్నమెంట్ మైనింగ్ ఇన్‌స్టిట్యూట్లలోను మరియు గూడూరు, గవర్నమెంటు సిరమిక్ ఇన్‌స్టిట్యూట్‌లలోని కోర్సులకు దరఖాస్తులు.

ప్రిన్సిపాల్, మైనింగ్ ఇన్‌స్టిట్యూట్, గూడూరు.

అభ్యర్థులు నివసించుచున్న ప్రాంతము జోను లేక వర్గముయొక్క యోగ్యులైన వారినుండి మైనింగ్ ఇంజనీరింగ్‌లోని లైసెన్సియేట్ మరియు గవర్నమెంట్ సిరమిక్ ఇన్‌స్టిట్యూట్లలోని కోర్సులలో ప్రవేశమునకు.

VII పైన పేర్కొనబడిన ప్రకారం నిర్ణీత ఫారములలో లేని దరఖాస్తులు, పేర్కొనబడిన ప్రకారం కాక ఇతర ఆఫీసర్లకు అడ్రసు చేయబడే దరఖాస్తులు నిర్ణీతమైన తేదీ తరువాత వచ్చే దరఖాస్తులు అసంపూర్తి దరఖాస్తులు పరిశీలించ మరియు ఏవిధమైన నోటీసు లేకుండా మామూలుగా తిరస్కరింపబడును.

VIII ప్రవేశమునకు విద్యాయోగ్యతలు:

(ఎ) యూనివర్సిటీ కోర్సుల చదువుటకు ప్రవేశమునకు అర్హతతోను లేక ప్రీ టెక్నికల్ కోర్సు లేక ఎకడమిక్ కోర్సు లే. 1961 లో ప్యాసయిన్ట్టి వారి విషయములో పబ్లిక్ సర్వీసుకు ఎన్నికయిన్ట్టి ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష లేక సమానమయిన పరీక్ష ప్యాసవవలెను.

లేక

(బి) యూనివర్సిటీ కోర్సుల చదువుట ప్రవేశమునకు అర్హతతో విభజింపబడిన కోర్సులక్రింద ఇంజనీరింగ్‌తో ప్రీటెక్నికల్ కోర్సు లేక కంపోజిట్ లెక్కలతో ఎకడమిక్ కోర్సు లేక 1962 మరియు తరువాత ప్యాసయిన్ట్టివారి విషయంలో పబ్లిక్ సర్వీసుకు ఎన్నికయిన ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష లేక సమానమైన పరీక్ష ప్యాసయి వుండవలెను.

లేక

(సి) గుర్తింపబడిన యూనివర్సిటీయొక్క ఇంటర్ మీడియెట్ పరీక్ష 3వ భాగం (లెక్కలు, ఫిజిక్స్, కెమిస్ట్రీ) ప్యాసుతో కలిపి పబ్లిక్ సర్వీసుకు అర్హతనిగ్గిన్ట్టి జనరల్ లెక్కలతో ప్రీ టెక్నికల్ కోర్సుకు లేక ఎకడమిక్ కోర్సుకు లేక గుర్తింపబడిన యూనివర్సిటీయొక్క ప్రీ యూనివర్సిటీ కోర్సుయొక్క లెక్కలు, ఫిజిక్స్ సైన్సుల ప్యాసుతోను లేక ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షయొక్క కంపోజిట్ లెక్కలలో ప్రత్యేకముగా ప్యాసయి ఎన్నికయిన్ట్టి ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష ప్యాసవవలెను.

లేక

(డి) అప్లయిడ్ సబ్జెక్టుగా లెక్కలతో మెట్రిక్యులేషన్ లేక హెచ్. ఎస్. సి. లేక (హెచ్. ఎస్. సి. టెక్నికల్) లేక సమాన పరీక్ష.

లేక

(ఇ) యూనివర్సిటీ కోర్సు చదువుటకు ప్రవేశమునకు అర్హతతో ఇంజనీరింగ్ సబ్జెక్టులు లేక లెక్కలు, సైన్సు గ్రూపులో ఎకడమిక్ కోర్సుకు లేక పబ్లిక్ సర్వీస్‌కు ఎన్నికయిన మల్టీపర్పస్ స్కూల్ యొక్క (12వ తరగతి పరీక్ష) హైయ్యర్ సెకండరీ సర్టిఫికెట్ పరీక్ష లేక సమాన పరీక్ష.

(ii) ఎల్. ఎఫ్. టి. మరియు ఎన్. కోర్సుకు ప్రవేశము పొందదలచుచున్న రాష్ట్రముయొక్క ఆంధ్ర ప్రాంతము లేక తెలంగాణ ప్రాంతములకు చెందిన అభ్యర్థులు దిగువ సుదాహరించబడిన విద్యా యోగ్యతలయొక్క ఏ ఒకటి లేక ఇతర పరీక్షలు ప్యాసయి వుండవలెను.

(ఎ) యూనివర్సిటీ కోర్సు చదువుటకు ప్రవేశమునకు అర్హతతో ఎకడమిక్ కోర్సు లేక ప్రీ టెక్నికల్ కోర్సు లేక 1961లో ప్యాసయి వారి విషయంలో పబ్లిక్ సర్వీసుకు ఎన్నికయిన్ట్టి ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష లేక సమానమైన పరీక్ష ప్యాసవవలెను.

లేక

(బి) యూనివర్సిటీకోర్సు చదువుటకు ప్రవేశమునకు అర్హతతో జనరల్ లెక్కలు లేక కంపోజిట్ లెక్కలతో ఎకడమిక్‌కోర్సు లేక ప్రీ టెక్నికల్‌కోర్సు లేక 1962 అటు తరువాత ప్యాసయిన వారి విషయంలో పబ్లిక్ సర్వీసుకు ఎన్నికయిన్ట్టి ఎస్.ఎస్.ఎల్ సి. లేక సమానమైన పరీక్ష ప్యాసవవలెను.

లేక

(సి) అప్లయిడ్ సబ్జెక్టులుగా లెక్కలు లేక సైన్సులతో మెట్రిక్యులేషన్ లేక హెచ్. ఎస్. సి లేక హెచ్. ఎస్ సి. (టెక్నికల్) లేక సమాన పరీక్ష ప్యాసవవలెను.

లేక

(డి) యూనివర్సిటీకోర్సుల ప్రవేశమునకు లేక పబ్లిక్ సర్వీసుకు అర్హతతో ఇంజనీరింగ్ సబ్జెక్టులు లేక లెక్కలు లేక సైన్సులతో మల్టీపర్పస్ స్కూల్ (12వ తరగతి) హైయ్యర్ సెకండరీ సర్టిఫికెట్ పరీక్ష లేక సమానమైన పరీక్షలు ప్యాసవవలెను.

(iii) గూడూరు గవర్నమెంట్ సిరమిక్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రవేశము పొందదలచుచున్న రాష్ట్రముయొక్క ఆంధ్ర ప్రాంతము లేక తెలంగాణ ప్రాంతములకు చెందిన అభ్యర్థులు దిగువ విద్యా యోగ్యతలు కలిగి యుండవలెను.

యూనివర్సిటీ కోర్సుల చదువుట లేక పబ్లిక్ సర్వీసుకు అర్హత గలిగి నట్టి ఎస్ ఎస్. ఎల్. సి/ మెట్రిక్యులేషన్/ హెచ్. ఎస్. సి/ మల్టీ పర్పస్ స్కూల్ 12వ తరగతి పరీక్ష లేక సమానమైన పరీక్షలు ప్యాసయి వుండవలెను.

iv. ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో పోస్టు-డిప్లొమా కోర్సుకు ప్రవేశము పొందదలచుచున్న రాష్ట్రముయొక్క ఆంధ్ర ప్రాంతము లేక తెలంగాణ ప్రాంతములకు చెందిన అభ్యర్థులు దిగువ విద్యా యోగ్యతలు కలిగియుండవలెను

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు టెక్నికల్ ఎడ్యుకేషన్ మరియు ట్రేడింగ్ యొక్క రాష్ట్ర బోర్డుయొక్క ఎల్. ఎమ్. ఇ డిప్లొమా పరీక్ష లేక దీనికి సమానమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తించబడిన ఏ యితర పరీక్ష ప్యాసవవలెను.

(v) ప్యాసయిన పరీక్షలో లెక్కలు (అప్లయిడ్ మరియు ఎలిమెంటరీ) జనరల్ సైన్సు మరియు సోషల్ స్టడీస్ సబ్జెక్టులలో మొత్తము 45% మార్కులకంటె తక్కువ పొందియున్న రాష్ట్రపు తెలంగాణ ప్రాంతమునకు సంబంధించిన అభ్యర్థులు ఏ కోర్సులకు దరఖాస్తులు పెట్టుటకు అర్హులుకారు. అయితే వెనుకబడ్డ తరగతుల అభ్యర్థులకు యీ పరిమితి 40% మార్కులు. నిమ్నతరగతులు, కొండతరగతుల అభ్యర్థులకు 35% మార్కుల వరకు తగ్గించబడిన ఆంధ్ర ప్రాంతమునకు చెందిన అభ్యర్థులకు యీ పరిమితి దిగువ సుదాహరించిన ప్రకారం వుండును.

నిమ్నజాతులు / కొండజాతులకు	40%
ఇతరులకు	45%

(vi) ఉన్నత విద్యాయోగ్యతలుగల వారికి ప్రాధాన్యత.

విభజింపబడిన కోర్సుల ప్రకారం ఇంజనీరింగ్ సబ్జెక్టులలోను లేక హెచ్. ఎస్. సి. (టెక్నికల్) పరీక్ష లేక ఇంజనీరింగ్ సబ్జెక్టులలో (మల్టీ పర్పస్ స్కూల్ 12వ తరగతి పరీక్ష) హైయ్యర్ సెకండరీ సర్టిఫికెట్ పరీక్షతో ఎస్ ఎస్. ఎల్. సి. ప్యాసయిన వారికి ఏ కోర్సులకైన ప్రవేశమునకు ఎన్నిక చేసుకొనేటప్పుడు కొంత ప్రాధాన్యత యివ్వబడును.

(vii) గూడూరు, గవర్నమెంటు సిరమిక్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రవేశమునకు ఎన్నిక చేసుకొనే సమయములో ఇతర యోగ్యతలు మామూలే. సిరమిక్ ఫ్యాక్టరీలచే సిఫారసుచేసే అభ్యర్థులకు ప్రాముఖ్యమివ్వబడును.

(IX) వయఃపరిమితులు:

గవర్నమెంట్ పాలిటెక్నిక్స్ సిరమిక్ ఇన్‌స్టిట్యూట్లలో ప్రవేశములుపొందదలచే అభ్యర్థులు ప్రవేశపు సంవత్సరం జులై 1వ తేదీకి 15 సంవత్సరములు పూర్తిచేసియు 21 సంవత్సరములు పూర్తిచేయకుండావుండవలెను. మైనింగ్ ఇన్‌స్టిట్యూట్లలో ప్రవేశం పొందదలచేవారు ప్రవేశపు సంవత్సరం జులై 1వ తేదీకి 17 సం. వయస్సు నిండియు 21 సంవత్సరములు పూర్తిచేయకుండా వుండవలెను. వెనుకబడ్డ తరగతులకు, ఆంగ్లో-ఇండియన్ వర్గములవారి విషయంలో 1 సంవత్సరం నిమ్నజాతులు, కొండతరగతుల వారికి 3 సంవత్సరముల ఎక్కువ వయఃపరిమితి సడలింపబడును. ఏ పరిస్థితులలోను కనీస వయఃపరిమితి సడలింపబడదు.

ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో ప్రవేశము పొందదలచే వారికి వయఃపరిమితిలేదు.

(X) ఇతర యోగ్యతలు సమానమే. మహిళలుకూడా అన్ని ఇన్‌స్టిట్యూట్లు, అన్ని కోర్సులలో ప్రవేశమునకు అర్హులే.

(XI) ప్రవేశమునకు మరియు ఎన్నికకు ఏ అధికారుల ద్వారానైన సిఫారసులు చేయంచేయెడల అట్టి దరఖాస్తులు పూర్తిగా నిరాకరించబడును.

హైదరాబాద్ / హైదరాబాద్. } సాంకేతిక విద్యాశాఖాధికారి.

కర్నూలులో సంజీవయ్యకు స్వాగత సన్నాహాలు

కర్నూలు, జూన్ 16

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య జూన్ 19న యిచటికి వచ్చినప్పుడు ఘనస్వాగతమిచ్చుటకు సన్నాహాలు జరుగుచున్నవి కర్నూలు జిల్లా కాంగ్రెసు కమిటీ యితర సాంఘిక, సాంస్కృతిక సంస్థలు రైల్వే స్టేషనులో స్వాగతమిచ్చి పుష్పాధులగుండా పూరేగిస్తూ డి.సి.సి కార్యాలయానికి సంజీవయ్యను తీసుకెళ్ళుతారు.

జూన్ 19న కర్నూలులో శ్రీ సంజీవయ్య పాల్గొంటారు. 19, 20 తేదీలందు పెక్కు సన్మానసభలు ఏర్పాటు చేయబడినవి జూన్ 20న శ్రీశైలానికి బయలుదేరే ముందు డి.సి.సి కార్యకర్తల సమావేశములో ఆయన ప్రసంగిస్తారు. జూన్ 22న కొడుమూరు, ఎమ్మిగనూరులందు బహిరంగ సమావేశాలలో ప్రసంగిస్తారు

నగరంలోని ప్రీవర్క్ రచయితల గోష్ఠి 17 వ తేదీ ఆదివారం ఉదయం (17-6-62) 9-30 గంటలకు శ్రీ అరిపిరాల విశ్వం ఇంటిలో (8-4-484 వారాయణగూడ) జరుగుతుంది.

కృష్ణదేవరాయ పాలిటెక్నిక్, వనపర్తి
మహబూబ్‌నగర్ జిల్లా (ఆం. ప్ర)

సవరణ

ఎల్. సి. ఇ. ఎల్. ఎమ్. ఇ. డి ఎల్. ఇ. ఇ. కోర్సులలో ప్రవేశమునకు దరఖాస్తులు తీసుకొనే అవధి తేదీని 5-7-1962 వరకు పొడిగించబడినది.

పాలిటెక్నిక్ లోని ఖాళీగా వున్న పదవులకు దరఖాస్తులు తీసుకొనే అవధి తేదీని 0-7-1962 వరకు పొడిగించబడినది.

ప్రిన్సిపాల్

భారతదేశానికి వెన్నెముక!

గ్రామ సీమలూ, గ్రామ ప్రజలే మన దేశానికి వెన్నెముకలు!
సోషలిజమే మన ఆశయం, గమ్యస్థానం;
కాని, స్వార్థపరులు అనేక అడ్డంకులు కల్పిస్తున్నారు.
మరి — ఆ గొప్ప ఆశయాన్ని సాధించేది ఎలాగు?
ఆదర్శ మార్గం చూపే ఉత్తమ సాంఘిక చిత్రం.

నవశక్తి ఫిల్మ్స్ వారి: కలిమి లేములు

దర్శకుడు: జి. రామినీడు.
(మా యింటి మహాలక్ష్మి ఫేమ్)



మాటలు: గోపీచంద్; సంగీతం: అశ్వత్థామ. పాటలు: మల్లాది, శ్రీశ్రీ, కొసరాజు, ఆరుద్ర.

తమ నటనా జీవితంలో కొత్త కళలు ప్రదర్శించిన తారాగణం:
వాగేశ్వరరావు, కృష్ణకుమారి, గుమ్మడి, జి. వరలక్ష్మి, రమణారెడ్డి, సురభి బాలసరస్వతి, ప్రభాకరరెడ్డి, సి. యస్. ఆర్, పద్మనాభం, మిక్కిలినేని, ధూళిపాళ, లీలావతి, ఝాన్సీ, సుకుమారి మరియు హిందీ తారలు:- "మినూ ముంతాజ్" నృత్యములు.

గురువారం 21-6-62న విడుదల

సాగర్- హైదరాబాద్. & అజంతా- సికింద్రాబాద్.
2 థియేటర్లలో గురువారమునాడు 3 ఆటలు: 3-10, 6-15, 9-30 గం.
శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-10, 3-15, 6-15, 9-30 గం.

మరియు లక్ష్మి- వరంగల్ ప్రభాత్- ఖమ్మంమెట్. —వాణి రిలీజ్.

Edited Printed and Published by N Narotham Reddy M A. for the Golkonda Publication Ltd Golkonda Press Printing Hyderabad (A p).